రెడ్డికులనిర్ణయ చంద్రిక

UNIVERSAL LIBRARY
OU_204356
UNIVERSAL LIBRARY

ఓమ్

రెడ్డికుల నిర్ణయచంద్రిక

నామాంతరము

క్షత్రియ కులదర్పణము

ఇది

శ్రీ మంతు రాజా రాజేశ్వరరావు వర్మ

బహద్దురు

వారి సంస్థాన్ దోమకొండగారి

ఆజ్ఞానుసారము

శ్రీమాన్ శేషాద్రిరమణకవులు శతావధానులు

శ్రీమాన్ పెద్దమందడి వేంకటకృష్ణకవి

మొదలగు వారలచే రచియింపఁబడి

మహాముని కావ్యకంఠ బిరుదాంకితులగు

బ్రహ్మశ్రీ అయ్యల సోమయాజుల గణపతిశాస్త్రిగారిచేఁ

బరిశోధింపఁబడి

గోలకొండ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె

హైద్రాబాదు (దక్కన్)

1927

శ్రీరస్తు

రెడ్డికుల నిర్ణయచంద్రిక

గ్రంథకర్తలు:

శ్రీమాన్ శేషాద్రిరమణకవులు శతావధానులు.

శ్రీమాన్ పెద్దమంచి వేంకటకృష్ణకవి.

మహాశ్రీ వ్యాకరణం గణపతిశాస్త్రిగారిచే శోధింపబడి

శ్రీ శ్రీ శ్రీ దోమకొండ సంస్థానాధీశులగు

రాజా రాజేశ్వరరావు బహద్దరుగారి

గోలకొండముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె

హైదరాబాదు (దక్కన్)

1927

పీఠిక

బ్రహ్మశ్రీ శతావధానులు శేషాద్రిరమణ కవులును, శ్రీమాన్ పెద్దమందడి వేంకటకృష్ణ కవిగారును, బహుగ్రంథములను విమర్శించి రచించిన రెడ్డికుల నిర్ణయచంద్రిక నామూలాగ్రముగాఁ జూచితిని. దీనికొక పీఠికను వ్రాసియిమ్మని వారు నన్ను గోరిరి. నేను సంతోషముతో నందులకంగీకరించి యీ పీఠికను వ్రాయుచున్నాఁడను.

మిక్కిలి పరిశోధించి సత్యమును వెల్లడించిన యిట్టి యుత్తమ గ్రంథమునకుఁ బీఠికను వ్రాయునవకాశము లభించినందులకు నాకు సంతసమగు చున్నది.

జాతి భేదమే హిందూదేశమునందు నశించిన భాగుండున నేఁడీ యాందోళనము విస్తరిల్లు నీ యిరువదియవ శతాబ్దమునందుఁ దిరిగియుఁ గులచర్చలచే నేమిప్రయోజనమని కొందఱు ధీమంతులు ప్రశ్నింపవచ్చును. జాతివైషమ్యములు నశించుట వాంఛనీయమేయైనను జాతిభేదము నశించుట తత్తజ్జాతీయతకే భంగకరమగుట వలన నది స్పృహణీయము గాదని మాయభిప్రాయము.

వైషమ్యము వేఱు. భేదము వేఱు. ఒక మత సంప్రాదాయమునకుఁ జేరిన వారిలో మత సంబద్ధాధికార తారతమ్యముండుట యొక విధమగు వైషమ్యము. ఒక రాజ్యమునకుఁ జేరినవారిలో రాజకీయాధికార తారతమ్యముండుట యింకొక విధమగు వైషమ్యము. ఈవైషమ్యద్వయము నిరసింపఁదగినదే యగును. భేదమట్టిదిగాదు. అది ప్రకృతిసిద్ధము. అది నశింపవలెననిన తజ్జాతి ప్రకృతినే నశింపఁజేయ వలెను.

ప్రకృతము మన దక్షిణ హిందూస్థానమునందు హిందువులలోఁ బ్రకృతి సిద్ధములగు మూడుజాతులు గలవు. వీనిని మన చరిత్రకారులు ఆది ద్రావిడులు, ద్రావిడులు, (ద్రావిడ పదము ఆంధ్రకర్ణాటతుళు కేరళములను గూడ సంగ్రహించును) ఆర్యులు—అనివ్యవహరించుచున్నారు. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులార్యులలోని యంతర్భేదములు. "బ్రహ్మక్షత్ర విశస్త్వార్యాః" అని యమరసింహుఁడు చెప్పుచున్నాడు. ఆర్యపద మీమూఁడు వర్ణముల వారికి జాతి ప్రయుక్తనామమైయున్నది. కర్మ ప్రయుక్తనామము ద్విజాతి పదము.

> "బ్రాహ్మణ క్షత్రియ విశస్త్రయోవర్ణా ద్విజాతయః"
>
> మనుస్మృతి.

పుట్టుకచే నొక జన్మము. సంస్కారముచే మఱియొక జన్మము గలవారగుటచే ద్విజాతులు.

హిందూమతమునందు రెండు శాఖలు గలవు. ఒక వైదిక శాఖ. ఇంకొకటి తాంత్రిక శాఖ. ఆర్యులు సంప్రదాయమునందు వైదికులుగానుండి జపపూజాస్తోత్రాదులయం

డాంత్రికులుగాఁ గూడానున్నారు. ద్రావిడులు తాంత్రికులు. ఆది ద్రావిడులుగూడాఁ తాంత్రికులేకాని ప్రస్తుతము చాల కష్టస్థితిలోనున్న వీరియందు మతశ్రద్ధాచిహ్నములు విరళములుగా నున్నవి.

వైదిక తాంత్రికశాఖలు ప్రధానభాగములలోఁ బరస్పరోపబృంహితములై యున్నను ఆధ్యాత్మిక శక్తిని స్వతంత్రముగా నొక్కొక్కటియే యభివృద్ధి పఱచుటకుఁ జాలియున్నవి. తాంత్రికశాఖకు (శైవవైష్ణవ సంప్రదాయములకు) సంబంధించినంతవఱకు హిందూమతస్థులలోని యార్యులకు నార్యేతరులకును వైషమ్యములులేవని చెప్పవచ్చును. అనఁగా మతసంబద్ధాధికార తారతమ్యము లేదని తాత్పర్యము. దురదృష్టవశముచే వైదికశాఖకు సంబంధించినంతవఱకు ఆర్యులకును ఆర్యేతరులకును వైషమ్యము, కన్పట్టుచున్నది. ఆర్యులకు నార్యేతరులకునని చెప్పనేల? ఆర్యులలోఁగూడా బ్రాహ్మణులును, క్షత్రియులలోఁ గొందఱును, కొలఁది వైశ్యులును మాత్రమే వైదికాధికార సంపత్తిని గలిగియున్నారు. అధిక సంఖ్యాకులగు క్షత్రియ వైశ్యులు వైదికాధికార దూరులై కన్పట్టుచున్నారు. ఈ తారతమ్యము హిందూమతస్థులలోనుండి పాఱద్రోలఁబడునప్పుడే హిందూమతము కళంకరహితమై శోభిల్లఁగలదు. అందులకు హిందూజాతులన్నియు సంకీర్ణములై పోవనవసరములేదు. అధికార తారతమ్యరూపమగు వైషమ్యము మాత్రము. తొలఁగుట వాంఛనీయమైయున్నది.

ఇది యెట్లుసాధ్యమగునని ప్రకృతమునందు విచారింప వలసియున్నది. వైదికుల యొక్క ధర్మప్రమాణ గ్రంథములు రెండు విధములుగా నున్నవి. సతాన ధర్మబోధకము కు వేదములు మొదటి తరగతివి. ప్రాయికముగా సామయాచారిక ధర్మబోధకములగు స్మృతులు రెండవ తరగతివి. వీటిలో రెండవ తరగతి ప్రమాణగ్రంథములు ఆర్యేతరులకు వైదికాధికారము నిచ్చుటలోఁ బ్రతికూలించుచున్నవి. ఆస్మృతులును బ్రాహ్మణ క్షత్రియ వైశ్యుల విషయములో మాత్రము వేదవేదోక్త కర్మాధికారముల నిచ్చుటలో నేక కంఠములుగా నున్నవి. సంస్కర్తలు ముందుగా స్మృతులకుఁ గూడ విమర్శముగాని సంస్కరణమును ముగించి పిమ్మట విశాల సంస్కరణమునకు దిగుట సుకరముగా నుండునని మా తలంపు. ఉన్నచట్టము ననుసరించి సంస్కరించుటకును సంస్కారార్థము క్రొత్త చట్టమును సృజించుటకును మిక్కిలి తారతమ్యము గలదు. స్మృతులు చట్టములవంటివి. అవి కాలానుసారముగా మార్పుజెందుటకు దోషములేదు గాని యట్టిమార్పు సేయుటకు సంఘబలము గావలసియున్నది. ప్రాచీన స్మృతి సమ్మత సంస్కరణమునకే సంఘమునకు బలము చాలనపుడు క్రొత్త స్మృతిని రచించుటకు సంఘము శక్తమగునా? కనుక స్మృతిసమ్మత సంఘ సంస్కరణముచే ముందుగా సంఘమునందు బలమును గలిగించి సంస్కరణాభిమానమునంకురింపఁజేసి పిమ్మట సంస్కర్తలు తమ విశాలాదర్శమునకుఁ గృషి సల్పనర్హులు.

స్మృతి సమ్మత సంస్కరణమునకు ప్రస్తుతము వేదాధి కారములేని క్షత్రియ వైశ్యకులముల వారి నెఱుంగుట యత్యంతావశ్యకము.

రెడ్డికుల నిర్ణయ చంద్రిక దక్షిణ హిందు స్థానము లోనియొక గొప్పజాతియొక్క తత్వమును బయల్పఱచి సంస్కరణాభిమానులకుఁ జాలవరకుఁ దోడ్పడుచున్నది. గ్రంథకర్తలు రెడ్లను ఆర్యక్షత్రియులని ఋజువు చేయున్నారు.

వీరిచ్చిన కారణములలో మొదటిది పూర్వకాలమున రెడ్లు ప్రసిద్ధక్షత్రియ కుటుంబములతో సంబంధ బాంధవ్యములు సేయుట. ఎంత కనీసముగాఁ జూచినను వేయిసంవత్సరములకు ముందే హిందూసంఘములోని యంతర్జాతి వివాహములు నిలిచిపోయినవియని చెప్పవచ్చును. కనుక గ్రంథకారులు చూపించిన కారణము రెడ్లు క్షత్రియులని నిరూపించుటకుఁ జాలియున్నది. అప్పుడుకూడ జాత్యంతర వివాహములున్నవియని వాదమున కంగీకరించినను అనులోమములుండవచ్చునుగాని ప్రతిలోమములుగూడ నుండుననుటకు వలను పడదు. ప్రతిలోమ వివాహములన్ని స్మృతి గ్రంథములలో నేకకంఠముగాని షేధింపఁబడియున్నవి.

గ్రంథకర్తలు చూపిన సంబంధములలో సూర్యవంశీయ కరికాల చోడవంశ సంభవుఁడగు భక్తీశ్వర చోడుని కొమారుఁడు భీమరాజు తన కొమారితె వేమాంబికను రామహేంద్ర వరమునందలి అల్లాడరెడ్డికిచ్చి పెండ్లిచేసిన సంబంధమొకటి. చంద్రవంశక్షత్రియుఁడగు దంతులూరి గన్న భూపాలుఁడు తన కొమారితె సూరాంబికను అద్దంకి ధరణికోట

కొండవీడులను బరిపాలించిన అనవేమారెడ్డికిచ్చి పెండ్లి జేసని సంబంధ మింకొకటి. చంద్రవంశస్థుఁడును సుప్రసిద్ధుఁడునగు హరిహరదేవరాయులు తన కొమారితె హరిహరాంబను కాటయవేమారెడ్డికిచ్చి పెండ్లిజేసిన సంబంధము మఱియొకటి ప్రతి పక్షుల వాదప్రకారము రెడ్లు శూద్రులైన పక్షమున రాజ్యాధిపతులగు క్షత్రియులు తమ కొమారితెలను శూద్రుల కిచ్చిరని చెప్పవలసివచ్చును. ఇది సకల ధర్మశాస్త్రసమయాచార విరుద్ధముగాన నెంత మాత్రము విశ్వసింపఁదగియుండదు. భీమరాజు, హరిహరరాయులు, గన్నభూపాలుఁడుగూడ శూద్రులనియె వాదించిరేని శాసనగ్రంథాధారములను విశ్వజనీన ప్రసిద్ధినిగూడఁ దిరస్కరించి "సర్వంకల్ల సాగరంకల్ల" అని వాదించెడి యట్టివారితో మాకు వాదింపఁబనిలేదు. పరాశర మాధవీయములో మాధవాచార్యులు "క్షత్రియ వైశ్య యోర్వర్ణోచ్ఛిన్నత్వాత్" అని చెప్పియుండిరిగాన హరిహరరాయులు మొదలగు వారు క్షత్రియులుగారని యొకవాదము రావచ్చును. పారాశరస్మృతిలోఁ బ్రాయశ్చిత్త కాండములో నాలుగు వర్ణములవారికిఁ బ్రాయశ్చిత్తములు విధింపఁబడినవి. ఆఘట్టమునకుఁ గూడ మాధవాచార్యులు వ్యాఖ్యను వ్రాసినారు. పారాశర ప్రాయశ్చిత్త కాండము కలియుగము నిమిత్తమే లఘువుగా వ్రాయఁబడినదియని మాధవాచార్యులువారును అతనితోటి నిబంధన కారులందఱును ఏకకంఠ్యముతో సంగీకరించుచున్నారు. కలియుగమునందు క్షత్రియ వైశ్యులే లేనియెడల వారికిఁ బ్రాయశ్చిత్తములను జెప్పనేల? పరాశరస్మృతి యందంతటను క్షత్రియ వైశ్య

ల నుద్దేశించిన విధులు గలవు. దానిని గలియుగ స్మృతియం దురు. కనుక మాధవాచార్యులవారి పైవాక్యము పూర్వపక్షవ్యాఖ్యాంశములోనిది యని చెప్పకతప్పదు.

కుంభకోణ శంకరాచార్య మఠములో నొక తాళపత్ర గ్రంథములో మాధవా చార్యులవారు వ్రాసిన శాసన మొకటి గలదు. దానిలో నొక దీర్ఘదర్శనము (ప్రాఫీసీ) గలదు. రెండు సంవత్సరముల క్రిందట నాకోరికపై మఠము యొక్క సర్వాధికారిగారు నాకొక కాపీని పంపినారు. దానిలో నుండి ప్రకృతమునకుపయోగించు వఱకుఁ గొన్ని శ్లోకముల నిచ్చట నుదాహరించు చున్నాను.

శ్లో॥ సత్యసంధందయాశీలం ధీరోదాత్తగుణాన్వితం॥
దాక్షిణ్య నిరతంధర్మ కుశలం శివతత్పరం॥
ప్రతాపశాలినం వీరం తపోనిష్ఠం దృఢవ్రతం॥
ఏవంవిధం పురస్కృత్య విరూపాక్ష స్వసన్నిధౌ॥
పుణ్యాభిషేక విధినా అభిషిచ్య తతఃపరం॥
సింహాసనంచ కటకం కిరీటంత్రిగుణాత్మకం॥
కురువంశ ప్రసూతాయ ఇందుక్షేత్ర భవాయచ॥
సత్యసంధాయ శాంతాయ రాజ్ఞేహరి హరాయచ॥
దత్తంమయా దయాధీన చేతసాధర్మ హేతవే॥
సింహాసన సపర్యాంస కృత్వాభూమి మపాలయత్॥
తతస్తుబుక్క భూపాల స్తత్సామ్రాజ్యాభిషేచిత,॥
యథావత్సోపి పృథివీం అపాల యదరిందమః
తతస్తద్వంశజాఃకేచి త్సంరక్షిష్యంతి చాసనం॥

\+ \+ \+ \+ \+

తతస్సుక్షత్రియైః కైశ్చి దాక్రమ్య బలిభిస్స్వయం॥
పాల్యమానే సతిపురే మర్మసంధివి భేదనైః॥
అతిక్రుద్ధా రాజ్యలక్ష్మీః క్షత్రియాంస్తాన నంతరం॥
యుద్ధేహానిష్యతి క్షిప్రం అకాండే చండ విక్రమః
యంత్రరూపేచ నగరే యదా మర్మ విభేదనం॥
తదా సింహాసనస్యాస్య విచ్ఛేదో జాయతే ధ్రువం॥
తతస్తు బాహుజాస్సర్వే పలాయంతే దిగంబరాః॥

ఈ శ్లోకములలో మాధవాచార్యుల వారు హరిహర రాయులను కురువంశ సంభవునిగాఁ గంఠోక్తిగఁ జెప్పుచున్నారు. హరిహర వంశమునకుఁ బిమ్మట మఱియొక వంశము రాఁగలదని చెప్పి దానికిఁ బిమ్మట నొక సుక్షత్రియ వంశముఁ గలదని దీర్ఘదర్శనముతోఁ జెప్పుచున్నారు. ఆసుక్షత్రియ వంశమే కృష్ణదేవరాయులవారు ప్రాదుర్భవించిన వంశము. శ్రీచక్రాకారముగాఁ గట్టఁబడిన విజయనగరములో మర్మసంధివి భేదము అనఁగా కట్టడముల మార్పుచే చక్ర మర్మ సంధులకు విచ్ఛిత్తియై నప్పుడు విజయనగర నాశమగునని వారి దీర్ఘదర్శనము. అప్పుడు బాహుజులు పలాయితులగుదురని వారు చెప్పిరి. ఈ దూరదృష్టియుత సందర్భము తల్లికోట యుద్ధానంతరము జరిగినది. వారు పై శ్లోకములలోఁ బ్రయోగించిన సుక్షత్రియ క్షత్రియ బాహుజ శబ్దములు గూడఁ గలియుగములో క్షత్రియ సత్త్వకు వారిదృష్టి ప్రతికూలముగా లేదని తెలుపుచున్నది.

ప్రకృతము ననుసరింతము. రెడ్లు క్షత్రియులనుటకు గ్రంథకారులు చూపిన రెండవ కారణము రెడ్ల దానశాసనములోఁ

దమను క్షత్రియులనుగాఁ జెప్పుకొనుట. హంపి నృసింహోల య శాసనములో ప్రోలరెడ్డి తనను శ్రీరామువంశ సంభవ సుమిత్రపౌత్ర రాష్ట్రకూట రాజుగారివంశమున బుట్టినవాని నిగాఁ జెప్పుకొనుచున్నాఁడు ఈ శాసనము రెడ్లు రాష్ట్రకూట క్షత్రియులని నిర్ధారణ సేయుటకుఁ దోడ్పడుచున్నది. శాసనములో రెడ్డిపదమునకు బదులు రడ్డిపదము కన్పట్టుచున్నది. రాష్ట్రకూటులే రాతోడులనియు రడ్డులనియు వ్యవహరింపఁబడిరని విమర్శకులగు చరిత్రకారులు సిద్ధాంతీకరించుటచే గ్రంథకారుల భారము చులకనయ్యెను. సంస్కృత భాషలో రాష్ట్రశబ్దము రాజ్యవాచకముగా నుండుటయేగాక రాజవాచకముగాఁగూడ నున్నది.

“అహం రాష్ట్రీ సంగమనీ వసూనాం”
ఋగ్వేదము ౧౦ మం–౧౨౫ సూ 3 మంత్రం
“అహం రాష్ట్రీ ॥ ఈశ్వర నామైతత్.

సర్వస్య జగత ఈశ్వరీ” అని సాయనభాష్యము ఈశ్వర వాచకమగు రాష్ట్రశబ్దమునుండి స్త్రీప్రత్యయాంత రాష్ట్రీశబ్దము నిష్పన్నమగు చున్నది. ఈశ్వరుఁడనఁగా అధిపతి. కూట శబ్దము శిఖరవాచకము. రాష్ట్రకూట శబ్దముయొక్క సముదాయార్థము “అధిపతులకు శిఖరము వంటివాఁడు” అని తేలినది. రాతోడుపదము రాష్ట్రకూట శబ్దభవమగు రట్టశబ్దమునుండి నిష్పన్నమగుచున్నది. నామైకదేశేనామ గ్రహణం అను న్యాయముచే భీమసేనుని భీముఁడనినట్లు రాష్ట్రకూటుని రాష్ట్రుఁడనవచ్చును. అసలు రట్టిపదమే వీరి మూలపురుషునకున్నట్లు గ్రంథకారులు చూపిన యింకొక యాధారము

వలనఁ దెలియుచున్నది. అప్పుడు నామైక దేశ న్యాయావసరము లేదు. ఏవిధముగాఁ జూచినను రఢ్ఢిశబ్ద వికృతియైన రెడ్డిశబ్దము రెడ్లు క్షత్రియులని చెప్పుటకు సహాయపడుచున్న విషయము స్పష్టము. రెడ్డిశబ్దము ఈశ్వరవాచకరాష్ట్రి శబ్దభవమనుటకు దేవతలకు రెడ్డిశబ్దము నుపయోగించిన సీసపద్యము గూడ గమనింపఁ దగియున్నది'. మలలపై ద్దహోబలము సింగారెడ్డి' తిరువల్లూరు వీరరాఘవస్వామి దేవాలయమునందు శిలాశాసనములో పెదకోమటి వేమారెడ్డి తనను సూర్యవంశజునిగాఁ జెప్పుకొనుటయు, శ్రీ వైకుంఠ విష్ణుక్షేత్రమునందు శిలాశాసనములో రాజమహేంద్రవరపు నాగిరెడ్డి తనను సూర్యవంశజునిగాఁ జెప్పుకొనుటయుఁ గూడ నిచ్చట గమనింపఁదగి యున్నవి.

రాష్ట్రకూటులు సూర్య వంశజులేయైనను వారిలోఁగొందఱు చంద్రవంశజులమని చెప్పుకొనుటలోఁగారణము కొన్ని సంస్థానములలో రాష్ట్రకూటుల పురుషసంతతివిచ్ఛిన్నమై స్త్రీసంతతి వచ్చియుండుననియు, అది చంద్రవంశమునకు సంబంధించినదై యుండుననియు నూహింపవలసి యున్నది. గుండ దండనాథుని భార్యకుప్పాంబిక సూర్యవంశజ బుద్ధయ రెడ్డికొమారితెయని చెప్పుబూదపూరి శాసనము. గ్రంథకారులకు రెడ్లుక్షత్రియులని ఋజువుసేయుటకు వేఱొకసాక్ష్యమైయున్నది.

రాయచూరి శాసనములోఁ గోనగన్నారెడ్డి బుద్ధయ రెడ్డితండ్రి తననుమనుకుల మార్తాండుని గాఁ జెప్పుకొనుట బూదపూరి శాసనమునకు బలమునిచ్చుచున్నది.

రెడ్లుక్షత్రియులనుటకు గ్రంథకారులు చూపినమూఁడవ కారణము కవులు తమగ్రంథములలో రెడ్లను క్షత్రియులనుగావర్ణించుటయైయున్నది.

నిశ్శంకునికొమ్మనామాత్యుఁడుశివలీలావిలాసముననల్లాడరెడ్డికుమారుఁడగు వీరభద్రారెడ్డిని సూర్యవంశసంభవునిగాఁజెప్పుటయు, పట్టమెట్టసోమనాథసోమయాజి సూతసంహితలో ప్రస్తుత దోమకొండ సంస్థానాధీశ్వరుల పూర్వుఁడగు కామారెడ్డిని సూర్యవంశజ కామినేని చౌదరిగారి వంశమునందుఁ బుట్టినట్లు చెప్పుటయు. కాణాదము పెద్దన సోమయాజి అధ్యాత్మరామాయణమునందు బ్రస్తుత గద్వాల సంస్థానాధీశ్వరుల పూర్వుఁడగు సోమభూపాలుని సోమవంశజునిగాఁ జెప్పుటయు ద్విపదభారతమున కోరుకొండ దుర్గముఁ బాలించిన జయపురము రామి రెడ్డితనను సూర్యవంశజునిగాజెప్పుకొనుటయుముఖ్యముగానిచ్చుట గ్రంథకారులుదాహరించిన యాధారములు. వీరుచూపిన నాల్గవ కారణము చాఁముఖ్యమైనది. అది రెడ్లురాష్ట్రకూటులనియనుమానించుటకుసాధనమగుచున్నది. రాష్ట్రకూటులు సింహధ్వజ లాంఛనులు. చాలమంది రెడ్లుకూడా తాముసింహధ్వజ లాంఛనులమని చెప్పుకొన్నారు.

ఇట్లనేక కారణములచే గ్రంథకర్తలు రెడ్లను క్షత్రియులనుగా ఋజువు చేసియున్నారు. వీరు చూపిన గ్రంథశాసనాధారములవలన రెడ్లుక్షత్రియులనువిషయములోనేనుమిక్కిలి తృప్తుఁడనైతిని. నేను నెల్లూరు జిల్లాలోను రెడ్లననేకులను జూచి యున్నాను: వారిముఖనేత్రాది రేఖలను జూచినపుడు నాకు క్షత్రియులని తోఁచినది. దీనినొక గొప్పకారణము

గా నేనుదహరింపఁ దలంపక పోయినను తత్తజ్జాతి శారీర చి హ్నా పరీక్షకుల కొకపనిని గల్పించుటకే రెండు ముక్కలను వ్రాసియున్నాఁడను.

కొన్ని గ్రంథములలోను శాసనములలోను రెడ్లు చతుర్థులని యుండుటవలనవారు శూద్రులని యొకప్రతివాదము వినఁబడుచున్నది. ఆగ్రంథశాసనములలోని చతుర్థపదము శూద్రపరమైనపుడు మనకొక సందేహముకలుగును. గ్రంథకారు లనుకూలముగా నుదహరించిన సంగతులు ఆ యాగ్రంథములలోను శాసనములలోను గొప్పకొఱకు వ్రాయఁబడిన అసత్యములని చెప్పవలసివచ్చును. లేదా ప్రతికూలముగా వ్రాయఁబడిన సంగతులు భ్రాంతిమూలకములని చెప్పవలెను. ఈ విషయములో గ్రంథకారులు చతుర్థపదము శూద్రజాతి పరముగాదని చెప్పుచు క్షత్రియులలోనే యొక తెగ వారి నా పదము చెప్పునని సయుక్తికముగా విమర్శించి వ్రాయుచు శాసనములకు గ్రంథములకు పరస్పర విరోధములను పరిహరించి సామరస్యము కలుగఁజేసి యున్నారు.

ప్రమాణభూతములగు నాధారములకుఁ బరస్పరవిరోధము కలిగి నపుడు విరోధపరిహారమగునట్లు వ్యాఖ్యానము సేయుట మంచి పద్ధతి. ఒకవేళ కొందఱు రెడ్లు తమ గొప్పకొఱకుఁదాము క్షత్రియులమని జెప్పుకొనుటయు, కవులు ధనలోభముచేవారిని క్షత్రియులనుగాఁ బరికీర్తించుటయు జరుగ వచ్చునని వాదమున కంగీకరించినను ప్రసిద్ధ క్షత్రియులగు చోడచాళుక్యాదులు రెడ్లకుఁదాము పిల్లల నిచ్చియు వారిపిల్లలను దాము పరిగ్రహించియు సంబంధములను నెరపుట లోభ

మూలకముగాని దంభమూలకముగాని కానేరదుగదా!! రెడ్లుక్షత్రియులతో సంబంధములను జేసికొనిసందున తమను క్షత్రియులనుగాఁ జెప్పికొనిరనుట సాహసము. ఇప్పుడు రెడ్లుతమను క్షత్రియులనుగానేలఁ జెప్పికొనిరనుట సమాధేయ విషయముగాదు. ప్రసిద్ధ క్షత్రియులు వారితో నెట్లు సంబంధముఁ జేసిరను విషయమే ప్రకృతము. ఇచ్చట భ్రాంతియను మానింపశక్యముగాదు. ఆంధ్రదేశములోనే నివసించి యాంధ్రులసంగతిని జక్కఁగా నెఱింగిన చోడకులోత్పన్నుఁడు భీమరాజు అల్లాడరెడ్డి వంశమును గుఱించి తెలుసుకొనఁజాలక పోయెననుట ప్రాజ్ఞులచే విశ్వసింపఁదగిన విషయముగాదు. సంతులూరి గన్నభూపాలుఁడు అనవేమారెడ్డి వంశమును హరిహరరాయులు కాటయవేమారెడ్డి వంశమును దెలుసుకొనజాలకపోయిరనుట కూడ సాహసోక్తియే యగును. జయించి బలవత్తరముగాఁ బెండ్లిచేసికొనిరని చెప్పుటకు నిదర్శనములు లేశమాత్రములులేవు. ధనలోభముచేఁ బిల్లల నిచ్చిరనుటకుఁ గన్యాప్రదాతలు దరిద్రులుగారు. వారు గొప్పరాజులు కనుక గ్రంథకారుల వలంబించిన సామరస్య పద్ధతియే బాగున్నది. నాగపురపు ప్రాంతమునందలి రెడ్లకు ఇప్పటికి వేదోక్తాధికారములున్న విధము చూడఁగా నీ సంగతి నింకను సులభముగాఁ బరిష్కరింప సాధ్యమగు చున్నది. వారుమాటలాడు మాతృభాష తెలుగుగా నున్నందున నాంధ్రదేశమునుండి వలసపోయినవారని వారిని మనము నిశ్చయింపవచ్చును. వారిచ్చటనుండి వలసపోయిన సమయమున రెడ్లకు వేదోక్తాధికారములుండెననియుఁ బిమ్మట నీ యాంధ్రదేశము

లో స్వప్రమాదవశముచేతనో బ్రాహ్మణ సాహాయ్యకములభింప మిచేతనో? యీ యధికారము క్షీణించినదనియును చెప్పవచ్చును. ఈ దేశములో బ్రాహ్మణులున్నంత మాత్రమున బ్రాహ్మణ సాహాయ్యకము లభింపవలసినదియని చెప్పుటకు వలనుపడదు. అందఱిచే వైశ్యులుగా నంగీకరింపఁ బడిన మన కోమట్లకు ప్రస్తుతము బ్రాహ్మణ పూర్ణమగు మన దేశములో బ్రాహ్మణసాహాయ్యకము మృగ్యమైయున్నది గదా!! ఈ సందర్భము నిజమైన పక్షమున నాంధ్ర దేశీయ బ్రాహ్మణుల కంటె నాగపుర ప్రాంత బ్రాహ్మణులుదారులని చెప్పవలసి యున్నది.

ఇప్పుడు గుజరాతి దేశమునందలి వైశ్యులు (బనియాలు)వలె మన రెడ్డికులులగు క్షత్రియులు యజ్ఞోపవీతశూన్యులై కన్పట్టుచుండుట శోచనీయముగానున్నది. కొందఱు నవనాగరికులగు రెడ్డిబాలకులు మాకా జందెములబాధ తిరిగియు వలదని చెప్పినను నూ వంటివారు మాత్రము వారికి బాధను తప్పక కలుగఁజేయవలెనని యున్నారు. అట్టి వారలు జందెములతో నుండిన తమ ప్రాచీనుల శిలా విగ్రహములను గమనింపఁ గోరెదను.

ఇట్లు రెడ్లు రాష్ట్రకూటాపర నామక క్షత్రియులని నిర్ధారణమైయున్నది. అన వేమారెడ్డి అఘమర్షణ స్నానము చేసినట్లు దొరికిన గ్రంథాధారము నొకదానిని చదువరులకు జ్ఞాపక పఱచి యింతటితో నీ వాదకాండమును ముగించుచున్నాను. అఘమర్షణ స్నానమనఁగా అఘమర్షణ సూక్తముచే జలము నభిమంత్రించి స్నానము చేయుట. వేదాధికా

రము లేని వాఁడఘమర్షణ మంత్రములను బఠించుటయెట్లు పొసగును?

రెడ్లు ధర్మ శాస్త్రోక్త రీతిగాఁ బ్రాయశ్చిత్తము నాచరించుకొని తిరిగి క్షత్రియోచిత సంస్కారములను బొందదగినవారలని మా యభిప్రాయము. ఎన్ని తరములైనను ప్రాయశ్చిత్తమునకు ధర్మ శాస్త్రమవకాశము నిచ్చుచున్నది.

„అథయస్య పితాపితా మహ ఇత్యనుపేతౌస్యాతాంతే బ్రహ్మసంస్తుతాః తేషామభ్యాగమనంభోజనం వివాహామితిచ వర్జయేత్ తేషామిచ్ఛతాం ప్రాయశ్చిత్తం యథాప్రథమేతిక్రమే ఋతురేవం సంవత్సరః అథోపనయనం తతఉదకోపస్పర్శనం ప్రతిపూరుషం సంఖ్యాయ సంవత్సరాన్యావంతో నుపేతాస్స్యుః సప్తభిః పావమానీభిః „యదంతి యచ్చ దూరకే” ఇత్యేతాభిః, యజుష్పవిత్రేణ. సామపవిత్రేణాంగిరసేనేతి. అపి వా వ్యాహృతిభిరేవ అథాధ్యాప్యః అథయస్య ప్రపితామహాది నానుస్మర్యత ఉపనయనంతే శ్మశాన సంస్తుతాః తేషామభ్యాగమనంభోజనం వివాహామితిచ వర్జయేత్ తేషామిచ్ఛతాం ప్రాయశ్చిత్తం ద్వాదశ వర్షాణి త్రైవిద్యకం బ్రహ్మచర్యంచరేత్ అథోపనయనం తతఉదకోపస్పర్శనం పావమాన్యాదిభిః అథగృహమేధోపదేశనం నాధ్యాపనం తతోయోనివర్తతే తస్య సంస్కారో యథాప్రథమేతిక్రమే తతఊర్ధ్వం ప్రకృతివత్”

ఇవి యాపస్తంబ ధర్మ సూత్రములోని ప్రాయశ్చిత్త విధాయక వచనములు (మొదటి పటముల) దీనిలో మొదట (బితృ పితామహులుపనీతులు కానపుడు ప్రాయశ్చిత్తము చెప్పిఁ రెండవ భాగములోఁ బ్రపితామహాదులెందరైనను అనుపనీతులగునపుడు ప్రాయశ్చిత్తము చెప్పఁబడియున్నది.

దేశకాలానుసారముగా నా ప్రాయశ్చిత్తమునకు ప్రత్యామ్నాయములను విధించుటకుఁ బరిషత్తు కధికారము గలదుగాన నీ విషయములోఁ బరిషత్తు చెప్పిన ప్రాయశ్చిత్త ప్రత్యామ్నాయముల వలనఁ బూతుఁడై యుపనీతుఁడు కావచ్చును. యథోక్త ప్రాయశ్చిత్తమునే ఆచరింప నిచ్ఛగల వారట్లు చేయువచ్చును. కొందఱు పండితులు మొదటి భాగములోఁ గూడ ప్రపితామహాదుల నుపనీతులగు వారికిఁ బ్రాయశ్చిత్తము విధింపఁబడియున్నది యని వ్యాఖ్యానము చేయుచున్నారు. ఏది యెట్లున్నను ప్రాయశ్చిత్తమున్నది యనుట నిర్వివాదము. రెడ్డి సంఘీయులు పునరుపనయనాపేక్షయు క్షత్రియోచిత వైదిక కర్మాపేక్షయుఁ గలిగియున్నయెడల విశాల హృదయులగు పండితులు నిబంధన గ్రంథములను గూడఁ జక్కఁగాఁ బరిశీలించి ప్రాయశ్చిత్త వివరములను సుకరముగా నుపదేశింప సిద్ధులై యుందురని విశ్వసించుచున్నాను.

శ్రీమాన్ శేషాద్రి రమణ కవులును వేంకటకృష్ణ కవిగారును రెడ్డికుల నిర్ణయ చంద్రికను విమర్శించి వ్రాసినట్లీ దేశములోని గుప్త క్షత్రియ వైశ్య జాతుల చరిత్రములను బయల్పఱచి దేశాభిమానులగు నాంధ్ర పండితులు కృతార్థులయ్యెదరని యాశించుచున్నాఁడను.

మహాముని కావ్యకంఠ గణపతి శాస్త్రి
తిరువణ్ణామలై

శ్రీ

రెడ్డికుల నిర్ణయ చంద్రిక

ప్రథమ ప్రకరణము.

శ్లో॥ దిక్కాలాద్యనవచ్ఛిన్నా
నంతచిన్మాత్రమూర్తయే ।
స్వానుభూత్యేకమానాయ
నమశ్శాన్తాయ తేజసే ॥

ఆర్యావర్తము కర్మభూమి. కాననిందు వసించువారలు స్వవర్ణోచిత కర్మలం గావింపవలయును. అందులకై ప్రతి మానవుండును నిజకులము నెఱింగితత్తదుచిత కర్మానుష్ఠానములచేఁ గడదేరుట ధర్మమై యున్నది. ఈయంశమే శ్రీరామగీతయందట్లు చెప్పఁబడియున్నది.

శ్లో॥ ఆదౌస్వవర్ణాశ్రమవర్ణితాః క్రియాః
కృత్వాసమాసాదితశుద్ధమానసః।

సమాప్యతత్పూర్వముపాత్తసాధనః
సమాశ్రయేత్సద్గురుమాత్మలబ్ధయే॥

పైశ్లోక భావమువలనఁ "ప్రతిమానవుఁడు తొలుత వర్ణాశ్రమ ధర్మములను గుర్తించి యనుష్ఠించుచుఁ బరిశుద్ధ మానసుఁడు కావలయును". పిదప ఆత్మోపలబ్ధి కొఱకు నాచార్యుని సేవింపవలయును" అని తెలియుచున్నది. జాత్యుచిత కర్మాదికములే యుభయసాధనములు గావునఁ బ్రతిమానవుఁడు కర్మానుష్ఠానమునకు ముందు జాతినెఱుంగుట యావశ్యకమై యున్నది. భగవద్గీతలలో శ్రీకృష్ణుఁడు సైతము పూర్వులచేతఁ బూర్వతరులచేతను ననుష్ఠింపఁ బడినకర్మలను జేయుమని చెప్పియున్నాఁడు. "శ్లో॥ కురుకర్మైవతస్మాత్త్వంపూర్వైః పూర్వతరంకృతం।" ఈశ్లోకభావమును బట్టికూడ మానవుఁడు తొలుత తనజాతి నెఱింగి పూర్వుల కర్మాదికముల గ్రహింపవలయునని తెలియుచున్నది. ఇంతియ గాక గీతలలో

శ్లో॥ శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్॥
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥

భగవద్గీ తా. అధ్యా 3 శ్లో॥ 35

అనుశ్లోకము వలనఁ గూడ "పరకీయమగు ధర్మము సుఖముగా నాచరించుటకు వీలైనను దానికంటెఁ దనధర్మమే దోషసహితమైననుమిక్కిలి శ్రేయస్కరమైనది. స్వధర్మాను సారముగాఁ బ్రవర్తించుచు మరణించినను గల్యాణము కలదు.

స్మిన్ సన్యయుక్త ప్రథమం విభుఃసతదేవప్వయంభేజే సృజ్యమా
నఃపునఃపునః

తా. సృష్టికర్తయే జీవునికల్పాంతరకర్మను సారము
గానేకర్మమందు నియోగించెనో యాజీవుఁడు మాటిమాటికి
సృజింపబడుచు బూర్వకర్మ ఫలవశమున జాతీయ కర్మనే యా
చరించు" అను శ్లోకభావమువలనను జాతులు భగవన్నిర్మిత
ములని చెప్పుచు నింకఁ గొన్ని దృష్టాంతములు విద్వాంసులు
శ్రుతిస్మృత్యాదులనుండి చూపు చున్నారలు. ఆగ్నేయగ్రంథ
ములు పెక్కులు జాతివిభాగము గుణకర్మలచే జరుపఁబడు
నదేకాని వేఱుగాదని తెలుపుచున్నవి. వీనిని సమన్వయింప
వలసియున్నది. యుక్తివాదమునను సరించి శాస్త్రార్థములను
ద్రోసివేయుట మిగుల నింద్యము ధర్మనిర్ణయము చేయు
నప్పుడు శ్రుతిస్మృతులు లోకాచారములు పురాణములు
న్యాయమీమాంసధర్మశాస్త్రములు వేదాంగములైన శిక్షా
కల్పవ్యాకరణ నిరుక్త జ్యోతిషములు అను నీ పదునాలుగు విమ
ర్శింపవలయును. అంతియెకాని కేవల యుక్తి వాదము నను
సరించి వాదించుట శాస్త్రము నవమానించుటతో సమాన
మగుననియు నట్టివాఁడు కులమునుండి బహిష్కరింపఁదగిన
వాఁడని యున్నది.

"శ్లో॥ ధర్మంజిజ్ఞాసమానానాంప్రమాణంప్రథమంశ్రుతిః।
ద్వితీయం ధర్మశాస్త్రంతుతృతీయంలోకసంగ్రహః॥

భారతానుశాసనికము.

శ్లో॥ పురాణన్యాయమీమాంసాధర్మశాస్త్రాంగమిశ్రితాః।
వేదాఃస్థానానివిద్యానాంధర్మస్యచచతుర్దశ ॥

యాజ్ఞవల్క్యము. అ ౩ శ్లోకము.

శ్లో॥ యోవమన్యేత తేమూలే హేతుశాస్త్రాశ్రయాద్ద్విజః।
సపాధుభిర్బహిష్కార్యో నాస్తికో వేదనిందకః॥

మనుస్మృతి ద్వి. అ.

ఇందుచే విశేషవిధులుగా జాతులు భగవన్నిర్మితములని చెప్పఁబడినను గుణకర్మలచే విభాగింపఁ బడినటులెందేని పూర్వగ్రంథములయందుఁ గలదేమో విద్యాధికులీవిధమున నెటులనభిప్రాయ మొసంగిరి తెలిసికొనుట ప్రతిజాతి చరిత్రమునకు నవసరమైయున్నది. ధర్మాధర్మ నిర్ణయమందు వేదములును మన్వాదుల సమయములు ప్రమాణములని యాపస్తంబులును హారదత్తాదులుచెప్పియున్నారు.

శ్లో॥ జన్మశారీరవిద్యాభిరాచారేణశ్రుతేనచ।
ధర్మేణచయథోక్తేనబ్రాహ్మణత్వంవిధీయతే॥
కామభోగప్రియాస్తీక్ష్ణాఃక్రోధనాఃప్రియసాహసాః।
త్యక్తస్వధర్మారక్తాంగాఃతేద్విజాఃక్షత్రతాంగతాః॥

భారతము

తా. పుట్టువు దేహము విద్య ఆచారము వేదాదికము శాస్త్రోక్తధర్మాచరణముల వలన మానవుఁడు బ్రహ్మత్వము నొందుచున్నాడు. కామోప భోగోప రతులు తీవ్రభావులు

కాని పరుల ధర్మము భయంకరమైనది. తిలకు భగవానుడీ శ్లోకమునకు వివరణము వ్రాయుచు నందు స్వధర్మ మనఁగా స్మృతి కారులు చతుర్వర్ణ్య వ్యవస్థాను సారముగఁ బ్రతిమనుజునకు శాస్త్రముచే విధింపఁబడిన వ్యాపారము" అని వ్రాసినాఁడు కావున నిందుచేఁ బ్రతి మానవుఁడు తన జాతినెఱింగిన స్వస్వ కర్మాచరణమునకు నవకాశము చిక్కును కానఁ బ్రకృతి వ్యవహృత జాతులకునుచితకర్మల నెఱుంగుటకు జాతినిరూపణము మిగుల నవసరమై యున్నది. కావుననే సకల సద్గుణగణవిరాజ మానులు నీతివిద్యా విశారదులును శ్రీమద్భాగ్యనగర రాజ్యమధ్య విద్యోతమాన శ్రీమద్దోమకొండ సంస్థాన ప్రభుపుంగవులునగు శ్రీ శ్రీ శ్రీ రాజారాజేశ్వర రావుబహద్దరు గారీరెడ్డి వంశీయ చరిత్రమును వ్రాయ మమ్ములను నియోగించినఁ దదాజ్ఞాను సారంబుగ నాంధ్ర ద్రావిడ కర్ణాటాది దేశవిద్యోత మానంబులును రెడ్డిపీఠుల పురాతన రాజధానులునగు కొండవీడు, వినుకొండ, బెల్లముకొండ, అద్దంకి ధరణికోట కొండపల్లి కొల్లేరు కోరుకొండ రాజమహేంద్రవరము రాయచూరు ఆదవేని మొదలగు ననేక రాజధానులను తిరువళ్ళూరు, తిరుపతిస్థానములై, చిదంబరము కుంభకోణము కాంచీవరము మధుర శ్రీవైకుంఠము హంపి మొదలగు దివ్యక్షేత్రములను బెజవాడ గుంటూరు నెల్లూరు మద్రాసు లోని ఓరియంటల్ లైబరి ఆంధ్రసాహిత్య పరిషత్తు ఎపిగ్రాఫికా కర్ణాటిక, తంజావూరిలోని సరస్వతీ పుస్తక భాండాగారము బొబ్బిలి పిఠాపురము విజయనగరము అలంపూరు బళ్ళారి

ఆనగొంది విజయనగరము పానుగల్లు వర్ధమాను భూతపురము కల్వకొలను లోనగు పట్టణములను గ్రామములను పుస్తక భాండాగారములను దర్శించి అందలి శిలాశాసనములనుము ద్రితాముద్రిత గ్రంథములను దేశచరిత్రములను అష్టాదశ పురాణములను శ్రుతిస్మృతులను గ్రామముల కైఫీయతులను దొరతనము వారిచేఁ బ్రకటింపఁ బడిన రిపోర్టులను విమర్శించి వాని లోని యుపయుక్తాంశములను గ్రహించి రెడ్డికుల నిర్ణయ చంద్రిక యను నీగ్రంథము వ్రాయఁబూనితిమి.

వర్ణవ్యవస్థగుణకర్మలు.

‹‹తమిద్గర్భంప్రథమందధ్రఆపోయత్రదేవాః। సమగచ్ఛంతవిశ్వే।
అజస్యనాభావధ్యేకమర్పితం।యస్మిన్ విశ్వానిభువనానితస్థుః॥

బ్రహ్మాండమున దేవతలందఱుచేరియుండిరి. ఆబ్రహ్మాండము తొలుత మహాసముద్రమునందడఁగి యుండెను- అందే సకల భువనములును సమస్త జీవరాసులును సృష్టికిఁ బూర్వమునందణఁగి యుండెను. అతఁడే సమస్త భువనములను పరమాత్మునియాజ్ఞానుసారము సృజించెను. అతనియందే దేవతలందరడఁగి యుండిరి.

పై వాక్యముల వలన విశ్వమునంతఁ దొలుత భగవంతుండు సృష్టించెనని తెలియుచున్నది. ‹‹బ్రాహ్మణోస్యముఖమాసీత్" లోనగు శ్రుత్యాదుల వలనను ‹‹యంతుకర్మణియ

బొందిరను విషయము ననుసరించి కూడగుణకర్మముల వలన జాతివిభాగమేర్పడినదని దోచుచున్నది. ఇంతియే గాక పూర్వజాతి శరీరముకూడ తపోమంత్ర సమాధ్యాదుల వలన జ్యాత్యంతరము పొందునని పాతంజలి యోగశాస్త్రమందు

,,జన్మౌషధిమంత్రతపస్సమాధిజాస్సిద్ధయః జా
త్యంతరపరిణామః ప్రకృత్యాపూరాత్॥

అని చెప్పఁబడియున్నది. యోగశాస్త్రముగా నందు యోగ ప్రాముఖ్యమున జాతులు మారునను నవకాశ మీయఁబడినది. సర్వ గ్రంథములందును గుణకర్మముల వలన జాతి పరిణామ మేర్పడవచ్చుననియు రాను రాను స్మృతులు రచించిన కాల మునఁ గ్రిందిజాతులు నుచ్చజాతులు కానువీలులేదను కట్టు బాటులు బయలుదేరినట్లు విశ్వసింప నవకాశములు గలవు.

భూతసృష్టియు వర్ణవిభాగము శౌచాశౌచ విధులెట్లు ప్రపంచమునందుఁ గలిఁగినవి తెలుపుమని భరద్వాజుఁడు ప్రశ్నింప భృగుమహర్షి యీ క్రింది విధముగాఁ జెప్పియు న్నాఁడు.

,,శ్లో॥ అసృజద్బ్రాహ్మణానేవపూర్వంబ్రహ్మప్రజాపతిః। ఆత్మతేజోభిని ర్వృత్తాన్ భాస్కరాగ్ని సమప్రభాన్। నవిశేషోస్తివర్ణానాం స ర్వం బ్రాహ్మమిదంజగత్। బ్రహ్మణాపూర్వసృష్టంహి కర్మభిర్వ ర్ణతాంగతం। కామభోగప్రియాస్తీక్ష్ణాః క్రోధనాప్రియసాహసాః। త్యక్తస్వధర్మారక్తాంగాః తేద్విజాఃక్షత్రతాంగతాః। గోభ్యోవృ

త్తిం సమాదాయపీతాః కృష్యనుజీవినః । స్వధర్మం నానుతిష్ఠంతి తే
ద్విజాః వైశ్యతాంగతాః । హింసారతిప్రియాలుబ్ధాస్సర్వకర్మోపజీ
వినః కృష్ణాశ్శౌచపరిభ్రష్టాస్తే ద్విజాశ్శూద్రతాం గతాః ।, ఇత్యేతైః
కర్మభిర్వ్యస్తా ద్విజావర్ణాంతరంగతాః । ధర్మయజ్ఞ క్రియాచైషాంని
త్యం నప్రతిషిధ్యతి । వర్ణాశ్చత్వార ఇత్యేతేఏషాంబ్రాహ్మీసరస్వతి ।
విహితాబ్రహ్మణాపూర్వంలోభస్త్వజ్ఞానతాఁగతాః ॥

మహాభారతము

ప్రజాపతియగు బ్రహ్మతొలుత బ్రాహ్మణులనే సృజించెను. వారు బ్రహ్మతేజము సూర్యునివంటి అగ్నివంటి కాంతి గలవారు. ఆకాలమున వర్ణభేదము లేదు. ప్రపంచమంతయు బ్రాహ్మణజాతియే; కర్మలచేతనే వర్ణభేదమేర్పడెను. అప్పటి బ్రాహ్మణులలోఁ గొందరు కామభోగాదుల నాశ్రయించి క్షత్రియులైరి. గోపాలనమును కృషిని నాశ్రయించి కొందరు వైశ్యులైరి. హింసారతులును సర్వకర్మోపజీవనులై కొందరు శూద్రులయిరి; ఇటులఁ గర్మాచరణభేదముచే వర్ణాంతరములు బ్రాహ్మణులు పొందిరి.

తొలుతనందఱు బ్రహ్మసంతతిగా వ్యవహరింపఁబడిన బ్రాహ్మణజాతి రాను రాను గుణకర్మానుసారముగ వృత్తులం బట్టి కులభేదము లొందినటుల వ్యాసులవారె భారతమునఁ జెప్పియున్నారు.

శ్లో॥ నచర్మణోనరక్తస్యనమాంసస్యనచాస్థినః ।
నజాతిరాత్మనోజాతిర్వ్యవహారేణకల్పితా ॥

నిరాలంబోపనిషత్తు.

కోపస్వభావులు సాహసులు స్వధర్మహీనులు రక్తదేహులగు బ్రాహ్మణులు రాజులగుదురని పై శ్లోకముల భావము. ఇందుచే భారతకాలమున(జాతుర్వర్ణ్యములు గుణకర్మముల బట్టియే మార్పునొందు చున్నట్లు నాచరణ హీనుఁడగు బ్రాహ్మణుఁడు జాతిచ్యుతుఁడై రాజగుచుండుటచేఁ గులము గుణకర్మను సారమనియుఁ దెలియును. ఈ అంశమే భారతమునందు నింకను విపులముగా సంశయ రహితముగాఁ జెప్పఁబడినది.

«శ్లో॥ బ్రాహ్మణో వాప్యసద్వృత్తః సర్వసంకరభోజనః।
బ్రాహ్మణ్యం సమనుత్సృజ్య శూద్రో భవతి తాదృశః।
కర్మభిశ్శుచిభిర్దేవి విశుద్ధాత్మా జితేంద్రియః।
శూద్రోపి ద్విజవత్సేవ్య ఇతి బ్రహ్మానుశాసనం॥
స్వభావః కర్మ చ శుభం యత్ర శూద్రేపి తిష్ఠతి।
విశిష్టస్స ద్విజాతేర్వై విజ్ఞేయ ఇతి మే మతిః।
న యోనిర్నాపి సంస్కారో న శ్రుతం న చ సంతతిః।
కారణాని ద్విజత్వస్య వృత్తమేవ తు కారణమ్।
బ్రాహ్మస్స్వభావః కల్యాణి సమస్సర్వత్ర మే మతిః।
నిర్గుణం నిర్మలం బ్రహ్మ యత్ర తిష్ఠతి స ద్విజః॥

భారతము. అనుశాసనికము అధ్యా ౨౧

పై శ్లోకముల భావముగూడ గుణకర్మముల వలన జాతివిభాగమేర్పడినదనుట కనుకూలముగా నున్నదని తెలియుటకుఁ దాత్పర్యము నుదాహరించుచున్నారము. «చెడునడవడి సంకర

భోజనము గల బ్రాహ్మణుఁడు శూద్రుఁడగును, జితేంద్రియుఁడు కర్మశుద్ధుఁడు నగు శూద్రుఁడు బ్రాహ్మణునివలె సేవింపదగినవాఁడని బ్రహ్మయనుశాసించిన యంశము. శుభకర్మాచరణశీలుఁడగు శూద్రుఁడు సామాన్యద్విజునికంటె శ్రేష్ఠుఁడు. జన్మహేతువు సంస్కారము సంతతి, అధ్యయనము వీటితోఁబనిలేదు. బ్రాహ్మణత్వమునకు నాచరణమే ముఖ్యము. వృత్తమువలననే బ్రాహ్మణత్వము నియమింపఁబడినది. వృత్తస్థితుఁడగు శూద్రుఁడు బ్రాహ్మణుఁడగును, బ్రహ్మకు సర్వజాతులు సమము. నిర్గుణోపాసకుఁడగు వాఁడే బ్రాహ్మణుఁడు. బ్రహ్మత్వము సహితము గుణకర్మలవలన వచ్చుననియుఁ గర్మచ్యుతులగు బ్రాహ్మణులు శూద్రులౌదురనియు శూద్రులు బ్రాహ్మణులౌదురనియు నిందుస్పష్టముగాఁ జెప్పఁబడినది కాన గుణకర్మలవలన విభజింపఁబడిన జాతులు కొంతకాలము కర్మలయందలి మార్పులచేత నుచ్చనీచతల నొందుచువచ్చినటుల భారతమే ప్రమాణము. రాజకులసంభవుఁడగు ఋభునికుమారులు నూరుగురిలో నెనుబదియొక్కరు బ్రాహ్మణులైరను నీక్రింది శ్రీభాగవతములోని శ్లోకభావము కూడ గుణకర్మమహిమవలన నుచ్చజాతినిఁ బొందవచ్చునని తెలుపును.

„ యవీయాంస ఏకాదశీతిర్జాయంతేయాః పితురాదేశకరాః మహాశాలీనాః మహాశ్రోత్రియా యజ్ఞశీలాః కర్మవిశుద్ధాః బ్రాహ్మణా బభూవుః॥

ఈక్రింద నుదహరించు హరివంశ శ్లోకమునందు నాభాగుఁడు అరిష్టుఁడను వైశ్యపుత్రులిరువురు బ్రాహ్మణత్వము

“చాతుర్వర్ణ్యవ్యవస్థస్వభావజన్యగుణ భేదముచేఁజెప్ప బడినది. ఈయుపపత్తి గీతలయందే యపూర్వముగా నున్నది కాదు, మహాభారతము నందున్న వనపర్వమునందు నహుష యుధిష్ఠిరుల యొక్కయు ద్విజవ్యాధుల యొక్కయు సంవాదముల యందును, (వన ౧౮౦—౨౧౧) శాంతిపర్వము నందలి భృగుభరద్వాజ సంవాదమునందును (శాంతి ౧౮౮)అనుశాసనీక పర్వమునం దుమామహేశ్వర సంవాదము నందును (అను ౧౪౩) అశ్వమేధపర్వమందలియను గీతల యందును (అశ్వ ౩-౧౧)నీ గుణభేదము యొక్కయుపపత్తి కొంత మార్పుతోఁ గను పట్టుచున్నది. జగత్తునందలి వివిధ వ్యవహారములును, ప్రకృతి యొక్క గుణభేదముల చేతనే నడుచు చున్నవని పూర్వమునందే చెప్పఁబడినది. [ఎవరేమి చేయవలసినదియుఁ జాతుర్వర్ణ్య వ్యవస్థచే నిశ్చయింపఁ బడినవిషయము తిలకు భాష్యము ౧౧౭వ పుటచూడుడు]

మనుస్మృతియందు నిట్లు చెప్పఁబడి యున్నది.

“శ్లో॥ అధ్యాపనంచాధ్యయనంయజనంయాజనంతథా।
దానంప్రతిగ్రహంచైవబ్రాహ్మణానామకల్పయత్॥
ప్రజానాంరక్షణందానమిజ్యాధ్యయమేవచ।
విషయేష్వప్రసక్తిశ్చక్షత్రియశ్చసమాసతః॥
పశూనాంరక్షణందానమిజ్యాధ్యయనమేవచ।
వణిక్పథంకుసీదంచవైశ్యస్యకృషిమేవచ॥

విసర్తభీతిచే నా యాగ్రంథములు నుండి దృష్టాంతముల నుదాహరింపక యితర గ్రంథలనుండి యీ యంశము

స్థాపించు నాధారముల నొసంగి ప్రకృతము ననుసరించు
చున్నారము.

"బ్రాహ్మణాదివర్ణంబు లెల్లను గుణకర్మంబులచే భేదిల్లుఁగాని జననంబుచే భేదిల్లవు. జననంబు వలన బ్రహ్మతేజస్సంపత్తి యొదవ నేరదు. కావున బ్రహ్మవలన నుత్పత్తిల్లిన వారెల్ల బ్రాహ్మణులనంజనదు. ఎఱుక వలనను గర్భోత్సాహనాగుల వల్లను దయా దాక్షిణ్యంబుల వలనను బ్రాహ్మణుండు నాబడు. ప్రజాసంరక్షణ సామర్థ్యంబు పరాక్రమంబు ఇంద్రియ నిగ్రహంబు దుష్టనిగ్రహ శైలియుఁ గలవాఁడు క్షత్రియుండు. క్రయవిక్రయ నైపుణ్యంబు, పశుపాల్యంబు కృషియుఁ గలవాఁడు. వైశ్యుఁడు. ద్విజార్చనాసక్తుఁడు జితేంద్రియుఁడు శూరుఁడు శీరకాష్ఠాదివాహుఁడు శూద్రుఁడన నొప్పు. స్వకులోచిత ధర్మంబు పరజీవనంబు గావించు వాడులైన వారు వేసలు మ్లేచ్ఛులనఁబడుదురు.

శుక్రనీతి. అధ్యా. ౪. ౫.

ఒక్క ఆర్యజాతివారిచే మాత్రము వర్ణాశ్రమములు కల్పింపఁబడినవి కాని యనార్యులైన నాగులలోను మిశ్రజాతుల వారైన బౌద్ధులలోఁ గల్పింపఁ బడి యుండలేదు. ఆర్యులలోనైన నిప్పటిరీతి వర్ణభేదములు గానరావు. ఆ కాలమునందు వృత్తులఁ బట్టికులభేదము లేర్పడినవి కాని కులభేదమును బట్టి వృత్తులేర్పడి యుండలేదు ... ... ఆర్యులా కాలమునఁ బరిపాలనము సేయునాంధ్రుల కేవలము శూద్రులనుగాఁ జూచి యుండలేదు. వారిని క్షత్రియులని పైకిఁ జెప్పుచువచ్చిరి. గాని కర్మాధికారము కలిగింపక లోపల

శ్లో॥ శూద్రోబ్రాహ్మణతామేతి బ్రాహ్మణశ్చైతి శూద్రతాం॥

మనుస్మృతి

పైశ్లోకములన్నియు గుణకర్మవశమున జాతిపరిణామ మేర్పడవచ్చునని తెలుపుచున్నవి. ఆర్యులందరిచే శిరసావహింపఁబడుచున్న భగవద్గీతలలో సహితము గుణకర్మమును బట్టి చాతుర్వర్ణ్యమును నేనే సృజించితిని నేనే దానిని చేయుని యవ్యయుఁ డనగుదునని తెలిసికొనమనుభావము నిచ్చెడు శ్లోకము నీ క్రింద నుదహరించు చున్నారము.

శ్లో॥ చాతుర్వర్ణ్యంమయాసృష్టంగుణకర్మవిభాగశః।
తస్యకర్తారమపిమాంవిద్ధ్యకర్తారమవ్యయం॥

భగవద్గీతా. అధ్యా 4 శ్లో 13

శ్లో॥ నకులేననజాత్యావాక్రియాభిర్బ్రాహ్మణోభవేత్
చండాలోపిహివృత్తస్థోబ్రాహ్మణస్సయుధిష్ఠిర॥

కులము చేతకాని జాతిచేకాని బ్రాహ్మణుఁడు కానేరడు క్రియ చేత మాత్రము బ్రాహ్మణుఁ డగును. వృత్తస్థితుఁడగు చండాలుఁడు బ్రాహ్మణుఁడగు ననుభావముగల పై భారత శ్లోకము వలన కూడ వృత్తులఁబట్టి జాతులు పరిమాణముఁ బొంది నట్లు దోఁచుచున్నది.

శ్లో॥ బ్రాహ్మణక్షత్రియవిశాంశూద్రాణాంచపరంతప।
కర్మాణిప్రవిభక్తానిస్వభావప్రభవైర్గుణైః।

శమోదమస్తపశ్శౌచంక్షాన్తిరార్జవమేవచ ।
జ్ఞానంవిజ్ఞానమాస్తిక్యంబ్రాహ్మ్యంకర్మస్వభావజం ।
శౌర్యంతేజోధృతిర్దాక్ష్యంయుద్ధేచాప్యపలాయనం ।
దానమీశ్వరభావశ్చక్షాత్రం కర్మస్వభావజం ।
కృషిగోరక్షవాణిజ్యంవైశ్యంకర్మస్వభావజం ।
పరిచర్యాత్మకంకర్మశూద్రస్యాపిస్వభావజం ॥

భగవద్గీతా. అధ్యా. 18 శ్లో. 41–44

ఓ పరంతపా! బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులయొక్క కర్మలు వారియొక్క స్వభావజన్మములైన (అనగా ప్రకృతిసిద్ధములగు) గుణములను బట్టి వేఱు వేఱుగ విభజింపఁబడినవి శమము, దమము, తపస్సు, శుచిగానుండుట, శాంతి, సరళత (ఆర్జవము)జ్ఞానం(అధ్యాత్మ్యజ్ఞానము, విజ్ఞానము) వివిధజ్ఞానము ఆస్తిక్యబుద్ధియుననునివి బ్రాహ్మణుల యొక్క స్వభావజన్య ములగు కర్మలు, శౌర్యము, తేజస్విత, ధైర్యము, దక్షత, యుద్ధములో వెనుదీయకుండుట, దాతృత్వము ప్రజల నేలుట యను నివి క్షత్రియుల యొక్క స్వభావజన్యములగు కర్మలు కృషిగోరక్షణ వాణిజ్యములు (వ్యవసాయపశుపాలన వాణిజ్య ము)లను నవి వైశ్యునిస్వభావజన్య కర్మలు అటులే సేవించుట శూద్రునకు స్వభావజన్యకర్మయని పైశ్లోకముల భావము.

తిలకు భగవానుఁడు పై శ్లోకమునకు వివరణము వ్రాయుచు గుణకర్మలఁబట్టి జాతి విభాగమేర్పడెనను నంశ మీ క్రింది విధముగా వ్రాసియున్నాఁడు.

ద్వేషభావమును గలిగి యుండిరి మొదట నామ మాత్రముగా నేర్పడిన వర్ణాశ్రమ బంధములు సడలి యున్నవిగాని కాలము గడచినకొలది గట్టిగా బిగింపఁబడుచు వచ్చినవి మనుస్మృతియందుఁ జెప్పఁబడిన భేదకారణములు కల్పితములుగాని స్వాభావికములుగావు గనుక నవియెంతమాత్రము విశ్వసింపఁదగినవికావు.

ఆంధ్రుల చరిత్రము ౧౦ ప్రకరణము.

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులను నాలుగు జాతులీకాలమునందే యేర్పడినవి. వేదమంత్రములను రచించిన ఋషులసంతతి వారును, వేదాధ్యయనము చేసి యజ్ఞయాగాది క్రతువులు చేయువారును, జేయించువారును, అరణ్యములలో నివసించి పరతత్వ విచారణము చేయువారును, బ్రాహ్మణులయిరి. దస్యులు మొదలగు శత్రువుల దండించి రాజ్యములుస్థాపించినవారు క్షత్రియులైరి వ్యవసాయము మొదలగువృత్తులలోనున్న వారును వాణిజ్యము చేయువారునునగు నితరార్యులందఱును వైశ్యులైరి ఆర్యులకు లోఁబడిన యనార్యులందఱు నుశూద్రులుగా నెంచఁబడిరి. ఇట్లు మొట్టమొదట గుణ కర్మముల ననుసరించి వర్ణవిభేద మేర్పడినది కాని యిప్పటి వర్ణము వలె నప్పటిజాతి, ఇతరులు ముట్టినంత మాత్రముననును, ఇతరులతోఁ గలిసి భుజించినంత మాత్రముననును, జెడిపోవునది కాదు తక్కువ జాతుల వారియొద్ద యెక్కువ జాతివారు విద్య నేర్చుకొనుటయు. నొకరియొద్ద నొకరు భుజించుటయు.

నొకరి పిల్లల నొకరు చేసికొనుటయు గుణ కర్మములఁ బట్టి.
యొకవర్ణము లోనివారు మఱియొక వర్ణములోఁ జేరుటయు
నప్పుడు చెల్లుచుండెను క్షత్రియుఁ డగు విశ్వామిత్రుఁడు బ్ర
హ్మర్షియై విశ్వామిత్ర గోత్రులగు నిప్పటి బ్రాహ్మణుల కం
దఱకు మూలపురుషుఁ డయ్యెను బ్రాహ్మణ పుత్రికయగు దే
వయాని క్షత్రియుండగు యయాతిని వివాహమాడి క్షత్రియ
వీరులగు యాదవులకు మూలజన యిత్రి యయ్యెను. బ్రాహ్మ
ణులును క్షత్రియుఁడగు కృష్ణుఁడును దాసీపుత్రుఁడగు విదురుని
యింట విందారగించిరి, శ్వేతకేతు, ఆరుణేయుఁడు, సోమసు
ష్మి, సత్యయజ్ఞి, యాజ్ఞవల్క్యుఁడు, అను ముగ్గురు బ్రహ్మర్షులు
నగ్నిహోత్ర విధానమంతయు జనక మహారాజు నొద్ద నేర్చు
కొనిరనియు జనకుఁడు బ్రాహ్మణుఁడాయె ననియు శతపథ బ్రా
హ్మణము (శతపథ ౧౧-౬-౨-౧) చెప్పుచున్నది శ్వేతకేతు
ఆరుణేయుఁడును. అతని తండ్రియగు గౌతముఁడును, పాంచాల
దేశపు పరిషత్తునకుఁబోయి ప్రవాహ జైబలియను రాజునొ
ద్దబ్రహ్మ విద్య నభ్యసించిరనియు నంతవఱకు నావిద్య క్షత్రి
యులకే తెలియు ననియు బ్రాహ్మణులకుఁ దెలియ దనియు
ఛాందోగ్యమున (ఛాందోగ్యము-౫-౩-౩) జెప్పఁ బడినది.
అయిదుగురు బ్రహ్మర్షులును ఉద్దాలక ఆరుణియను మహోపా
ధ్యాయుఁడును కైకయ రాజగుఅశ్వపతికి శిష్యులై యాశ్రయిం
చి బ్రహ్మవిద్యను సంపాదించిరి (శతపథము) రైక్వుఁడను
బ్రాహ్మణుఁడు జానశ్రుతి పుత్రాయణుఁడను శూద్రునికొమా
ర్తెను వివాహమాడి యతనికి బ్రహ్మవిద్య నేర్పెను కవషుఁడను

దాసీ పుత్రుఁడు బ్రహ్మర్షిత్వము చెందెను. సత్యకామ జాబా లుఁడను కులగోత్రము లెరుకలేని పిల్లవానికి వాని సత్యసంధత్వ మును మెచ్చి ఋషులు బ్రాహ్మణత్వ మొసంగిరి ఇందువలన సత్యప్రియత్వమును విద్యా సంపదయు నేజాతి మనుజునినైనను నప్పటి కాలములో బ్రాహ్మణత్వ మునకు సర్హుని సేయుచుండె నని స్పష్టమగుచున్నది.

హిందూ మహాయుగము.౩ ప్రకరణము.

,,శ్లో॥ విశ్వామిత్రో వశిష్ఠశ్చ మాతంగో నారదాదయః
తపోవిశేషై స్సంప్రాప్తముత్తమత్వం నజాతితః,

శుక్రనీ॥ అ ౪ శ్లో. ౪

,,అను శుక్రనీతి శ్లోకము నయితము గుణకర్మముల వలననే జాతి విభాగ మేర్పడినదని బోధించుచున్నది.

పూర్వోక్త నిదర్శనముల నన్నింటిని సమన్వయించి చూచితిమేని పూర్వకాలమున మొదట కులభేదములు లేవని యు పిదప గుణకర్మలచే వర్ణవిభాగ మేర్పడినదనియు రాను రాను కులకట్టుబాటులు స్మృత్యాదుల యందు వ్రాసినప్పటి నుండి వర్ణాశ్రమధర్మములకు బిగువుచిక్కెననియుఁ దెలియుచు న్నది గుణకర్మ విభాగములచే క్షత్రియత్వమును బడసిన వా రలు రాజ్యములనేలుచు వర్ణాశ్రమ ధర్మముల ననుసరించుచు నేదేని రాజ్యవిప్లవములలో దేశమువదలినపుడు నాచారవ్యవ హారాదుల కాచార్యులగు బ్రాహ్మణుల సమావేశముతటస్థిం

పనపుడు మఱల శూద్రప్రాయు లగుచు వచ్చినటులఁ గూడా మనశాస్త్రములలోఁ గలదు, ఒకమాఱు స్థిరపడిన క్షత్రియత్వము కొంతకాలమునకు లోపించుటయు మఱికొంతకాలమునకు సదనుష్ఠానవశమునఁ బూర్వాభ్యున్నతి నొందుటయుఁ బూర్వాచారమని యుదాహృత శ్లోకభావములవలనను వ్యక్తమగుచున్నది. కొందఱీ క్షత్రియజాతులు ఖండాంతరాగతులనియుఁ గావుననే బ్రాహ్మణ పురోహితత్వము బడయఁజాలక జాతిశూన్యులైరని యందురు. గాని యిదినిరాధారము వీరుభారతవర్షమునందు జనించిక్షత్రియపదవాచ్యులై కర్మచ్యుతులై శూద్రప్రాయులైరను సంగతి గ్రంథాంతరములందుఁగలదు. ఐతరేయబ్రాహ్మణ సప్తమ సంచికలోనున్న శునశ్శేపునికథలో విశ్వామిత్రునకు ౧౦౦ కుమారులుండ నందేబదిమంది పిత్రాజ్ఞనుల్లంఘించి పుండ్ర శబర పుళిందాదులైరను కథ పైదానికి మాతృక కావచ్చును. వశిష్ఠుని యాగధేనువగు శబలను విశ్వామిత్రుండు బలవంతముగాఁ గొనిపోవనెంచ శబలవిజృంభించెననియు దాని యవయవములనుండి యవనకాంభోజ బర్బరాది జాతులు పుట్టిరనుటచే నాయాజాతులన్నియు భరతవర్షమున జనించినవనియే విశ్వసింపవలసి యున్నది.

ఇందుకుదాహృతము లగు శ్లోకములు.

"శ్లో॥ తస్య తద్వచనం శ్రుత్వా సురభి స్సా సృజ త్తదా
తస్యా హుంభారవో త్సృష్టాః * పహ్లవా శ్శతశో నృపాః

* పల్లవా.

భూయ ఏవాస్పృజద్ఘోరాన్ శకాన్ యవనమిశ్రితాన్।
తై రాసీత్సంవృతా భూమి శ్శకై ర్యవనమిశ్రితైః।

రామాయణము. బాలకాండ అధ్యాయము ౫౪

శ్లో॥ తస్యా హుంభారవా జ్జాతాః కాంభోజా రవిసన్నిభాః।
ఊధస స్త్వథ సంజాతాః పహ్లవాశ్శస్త్రపాణయః।
యోనిదేశా చ్చ యవనా శ్శకృద్దేశా చ్ఛకా స్తథా.

అధ్యాయము ౫౫

శ్లో॥ శనకై స్తు క్రియాలోపా దిమాః క్షత్రియజాతయః।
వృషలత్వం గతా లోకే బ్రాహ్మణాదర్శనేన చ।
పౌండ్రకా శ్చోడద్రవిడాః కాంభోజా యవనా శ్శకాః।
పారదాః పహ్లవా శ్చీనాః కిరాతాః దరదాః ఖశాః।
ముఖబాహూరుపజ్జానాం యా లోకే జాతయో బహిః।
మ్లేచ్ఛవాచ శ్చార్యవాచ స్సర్వే దస్యవ స్స్మృతాః।

మనుస్మృతి ౧౦ అధ్యాయము

ఆదిములగు క్షత్రియ జాతులు బ్రాహ్మణ సమావేశము లేనివారై దూరమేగుటచే శూద్రులైరి. పౌండ్రకులు, చోళులు, ద్రవిడులు కాంభోజులు యవనులు శకులు పారదులు పల్లవులు చీనులు కిరాతులు, దరదులు ఖశులులోనగు సర్వజాతుల వారలిటులనే జాతిచ్యుతులైరి. అన్యభాషాశ్రయముగలవారగుటచే వీరలు దస్యులని గూడఁ బిలువంబడుచున్నారని పైనుదహరించిన శ్లోకముల భావమైయున్నది.

గుణకర్మ విభాగముచే క్షత్రియత్వము బడసి చిరకాలము క్షత్రియ ధర్మము లవలంబించి రాజ్యపాలనమునను సీమాంతరముల కేగినవారిని జాతిచ్యుతులని మనపెద్దలు భావించిరి. ఇందులకనియే కాంబోలు చాళుక్యులు తము వెంట బ్రాహ్మణులం గొనిపోవుచు బ్రాహ్మణకుటుంబములం బోషించుచు వారలకుంగుల బ్రాహ్మణులని పేరు పెట్టిరని యూహింపనవకాశము గలుగుచున్నది. చోళులు పల్లవులు లోనగు పూర్వరాజన్యులు క్షత్రియులైనను వారల క్షత్రియత్వము దేశీయపండితు లంగీకరింపక వారిని శూద్రులుగాం బరిగణించుటయు వారలు తిరుగం బడి క్షత్రియులమని చెప్పుకొనుటం జూచి కలియుగమున క్షత్రియులే లేరని వ్యవహరించి యందులకుపపత్తులను గలిగించిరనియుం దోచుచున్నది.

గుణకర్మలచే క్షత్రియత్వము బడసిన పవిత్ర జాతిపరిపాలనమున కితరదేశముల కేగినంత మాత్రమున శూద్రత్వము బడయుట యనుభవ విరుద్ధము. పూర్వోక్త గుణకర్మ విభాగములచే జాతులేర్పడెనను శ్లోకములకు విపరీతముగు వ్యాఖ్యానములతో జాతులు భగవత్సృష్టములని సిద్ధాంతము పూర్వవిద్వాంసులు గావించిరని తలంచుటలో సాహసము లేదు. ఇంతకు దీని వలన దేలిన సారము క్షత్రియులు. బ్రాహ్మణాదులవలెనే గుణకర్మములవలన జాతినార్జించి దూరదేశావాసముచే మరల క్షత్రియత్వము గోలుపోయిరని తెలియును. ఇట్లు క్షత్రియత్వమును గోలుపోయిన జాతులలో రెడ్డికులమునొకదా

నిగాలోకము భావించుచున్నది. కాని రెడ్డిజాతి పూర్వపిద్వాంసుల కపట నాటకమును భేదించి తమ క్షత్రియత్వమును పూర్వమునుండి తెలుపుకొనుచు వచ్చినది. గాన గుణకర్మ విభాగజన్యమగు క్షత్రియత్వము గ్రంథరూపముగను వ్యవహారరూపముగను, రెడ్డివారియెడ రూఢమై యున్నదని తెలుపుచు నిందులకు బాధకముగఁ గలియుగమున క్షత్రియులు లేరను శాస్త్రాంశములను రాబోవు ప్రకరణములలో విమర్శింతుము.

శ్రీ

శ్రీరస్తు

రెడ్డికుల నిర్ణయ చంద్రిక

రెండవ ప్రకరణము.

ఇప్పుడు హిందూదేశమని వ్యవహరింబఁబడు మన మాతృదేశమునకుఁ బూర్వనామ మార్యావర్తమని మనపురాణాది గ్రంథముల వలనఁ దెలియుచున్నది. ఆర్యాః ఆసముం తాత్ వర్తంతే అత్రేత్యార్యావర్తః అనువ్యుత్పత్తి వలన ఆర్యులంతటను వర్తించు భూమిగావున దని కార్యావర్తమను నామము వచ్చినటుల గ్రహింపనగును.

"ఇమంమేగంగే యమునే సరస్వతి శుతుద్రిస్తోమం।
సచతా పరుష్ణ్యా అసిక్న్యా మరుద్వృధే వితస్తయార్జి
కీయే శృణుహ్యా సుషోమయా॥

ఋగ్వేదము

శ్లో॥ అథగచ్ఛేత రాజేంద్ర దేవికాం లోకవిశ్రుతాం।
ప్రసూతిర్యత్ర విప్రాణాం శ్రూయతే భరతర్షభ॥

భారతము ఆరణ్యపర్వము అధ్యా ౮౨.

ఉదాహృతభాగముల వలన గంగా యమునా సరస్వతి *శతద్రు పరుష్ణీ అసిక్నీ సింధు ప్రముఖనదీ ప్రాంతములందు నార్యులు స్థిరనివాసము నేర్పరచుకొని రనియు బ్రాహ్మణులు దేవికా నదీ తీరమున వసించిరనియు క్రమముగ వీరలు దేశ మునందంతట వ్యాపించిరని సముదాయికార్థముచే నూహింప వీలుకలుగు చున్నది.

ఆర్యావర్త పు టెల్లలు.

ఉత్తరమున హిమాలయము దక్షిణమున రామేశ్వరము చెంతగల సముద్రము తూర్పున బంగాళా ఖాతము పశ్చిమమున సముద్రము ఎల్లలుగాగల పదునేడు లక్షల మైళ్ళ వైశాల్య భూభాగమును నిప్పుడు హిందూదేశమని వ్యవహరించు చున్నారు. మన పురాణము లందు నార్యావర్తమునకు బ్రహ్మావర్త మధ్యదేశ నామములు గనుపట్టు చున్నవి.

ఆర్యావర్తపు పురాణపు టెల్లలు.

,,ఆసముద్రాచ్చవై పూర్వాదాసముద్రాచ్చపశ్చిమాత్ ।
హిమవద్వింధ్యయోర్మధ్యమార్యావర్తంవిదుర్బుధాః ॥

---

* సింధునదమునకు నుపనదులగు వితస్థను జీలమనియు అసిక్నికి చీనాబనియుఁ పరుష్ణికి రావియనియు అర్జికీ యాయను దానికి బియాసనియు శుతుద్రికి సట్లజ్ అనియుఁ బ్రస్తుతము వ్యవహరించు చున్నారు.

తూర్పు పడమర సముద్రములు ఎల్లలుగాఁ గల హిమవద్వింధ్య పర్వతముల యొక్క మధ్యదేశమార్యావర్తమని పై శ్లోకభావము.

(మనుస్మృతి).

"శ్లో॥ హిమవద్వింధ్యయోర్మధ్యం యత్ప్రాగ్వినశనాదపి ।
ప్రత్యగేవ ప్రయాగాచ్చ మధ్యదేశః ప్రకీర్తితాః॥

"హిమవత్పర్వతమునకు వింధ్య పర్వతమునకు నడుమ దిగాను సర్వతీనది గుప్తమైన వినశదేశమునకుఁ దూర్పుదిగాను ప్రయాగకుఁ బడమరదిగానుండెడి స్థలము మధ్యదేశము" అని చెప్పుటచే నార్యావర్తమునకు మధ్యదేశమని నామాంతరమున్నటుల స్ఫురించుచున్నది.

"శ్లో॥ సరస్వతీదృషద్వత్యో ర్దేవనద్యోర్యదంతరం!
తందేవ నిర్మితందేశ బ్రహ్మావర్తం ప్రచక్షతే॥

సరస్వతీదృషద్వతియను రెండునదులయొక్క మధ్య ప్రదేశము దేవతలచే నిర్మింపఁబడి బ్రహ్మావర్తమను నామముతో వ్యవహరింపఁ బడుచున్నదనిభావము.

ఆర్యులుపై నుదహరించిన ఎల్లలుగల యార్యావర్తమున వ్యాపించుటేగాక దక్షిణాపథమునకుఁ గ్రమక్రమముగా రాదాడంగిరి దేశచరిత్రములను బూర్వగ్రంధములను సమన్వయించిచూచితిమేని తొలుత వేదములు పుట్టెననియు నాకా

లమునజనులెట్టి కట్టుబాటులులేక స్వతంత్రముగా నుండిరని యుఁదరువాతకాలమున రాజ్యవిభాగములేర్పడి రాజ్యతృష్ణ యంకురించిన కొలఁది సంగ్రామములుజరిగెననియు భారతాదీతిహాసంబులీ కాలంబునరచింపఁబడెనని నిశ్చయమగుచున్నది తరువాత భారతీయులు పరస్పర నాశనభూతమగు సంగ్రామములనుండి విముఖులైన పిదప గల్పవ్యాకరణములు రచింపఁబడెను. తరువాత బౌద్ధమతమతి వ్యాప్తినొంది దేశమందంతటను విస్తరించెను ఆవల పురాణములు ధర్మశాస్త్రములు రచింపఁబడియందు భూతకాలరాజుల చరిత్రములనన్నిటిని భవిష్యచ్చరిత్రములనివ్రాసిరి. వర్ణాశ్రమధర్మములు వృత్తులబట్టియు గుణకర్మములను బట్టియుఁ బూర్వోక్త విధముగానేర్పడినట్లును శ్వేతకేతువు వివాహనియమము నాచరణమునందుంచినట్లును క్రమముగానార్యావర్తమునఁబురాణధర్మము లాచరణలోనికి వచ్చినట్లు భోజమహారాజు వ్రాసిన సమరాంగణమునందు సైతము గలదు. భరతవర్షమును సూర్యవంశీయులగు రాజులును చంద్రవంశీయులగుయదువృష్ణ్యంధకాది రాజకుటుంబములవారును చిరకాలము పరిపాలించి ధర్మములస్థాపించిరి. బ్రాహ్మణోత్తములు ధర్మబోధకులై దేశమునందాస్తిక్యము నెలకొల్పిరి. వైశ్యులు కృషివాణిజ్యాది వృత్తులయందుమగ్నులై దేశము సుభిక్షముగానుంచి సుపరిపాలనకుఁ దోడ్పడిరి. శూద్రులు సేవావ్రతలోలురై పైనుదహరించిన మూడువర్ణములవారి కనుకూలముగా వర్తించి ఆర్యావర్తము సర్వసంపదలతోఁ దులఁ దూఁగుటకుఁ గారకు

లైరి. ఇట్టి భారతవర్షమును బరిపాలించిన రాజకుటుంబములఁ దెలిసికొని వాని యెడ కృతజ్ఞులగుటయు నావంశీయు లెవరో గుర్తించుటయుఁ జారిత్రాభిరతులగు మానవుల విధియై యున్నది. మన పూర్వ గ్రంథములలో రాజకుటుంబముల పూర్వవృత్తాంతములు విరళముగాఁ గలవు. గాని యవియన్నియుఁ గలియుగమున సంతరించినటుల నీక్రింద నుదహరించిన గ్రంథభాగముల వలన దెలియును. ఆ గ్రంథ భాగము లెంత వఱకు విమర్శనకు నిలుచునో వాని కెంతవఱకుఁ బ్రాముఖ్య మునీయవచ్చునో వాని నిరాకరింతుమేని రాజకుటుంబములు కలియుగమునఁ గూడఁ గలవనుటకుఁ బ్రమాణము లేవియో నిశ్చయించుట ప్రకృతమై యున్నది.

1. శ్లో॥ బ్రాహ్మణాః క్షత్రియాః వైశ్యాః శూద్రావర్ణాస్త్రయో
ద్విజాః । యుగేయుగేస్థితాస్సర్వే కలావాద్యంతయో స్థితౌ

పురాణాంతరము.

2. ,, క్షత్రియవైశ్యయో రేతత్కాలే అభావాత్ తచ్ఛుద్ధిర్న విచార్యతే

ప్రాయశ్చిత్తేందు శేఖరము.

3. ,, క్షత్రియాదేః కలావభావాన్న లిఖ్యతే॥

ధర్మసింధు.

4. ,, క్షత్రియ వైశ్య జాత్యోశ్చ స్వరూపేణో చ్ఛిన్నత్వాత్

పరాశర మాధవీయము.

5. “ మహాపద్మపతిః కశ్చి న్నందః క్షత్రవినాశకృత్ ।
నందాంతం క్షత్రియకులం వేదవైదికసంయుతం ।
భవిష్యతి తత శ్శూద్రప్రాయం వైశ్యకులం తథా ।

అత్రిస్మృతి.

6. “ ఇక్ష్వాకూణా మయం వంశ స్సుమిత్రాంతో భవిష్యతి

భాగవత నవమస్కంధము.

శ్లో॥ మహానందిసుతో రాజన్ శూద్రాగర్భోద్భవో బలీ।
మహాపద్మపతిః కశ్చి న్నందః క్షత్రవినాశకృత్ ** **
క్షత్రవేషవిహీనా శ్చ శూద్రాచారకతత్పరాః।
వింధ్యస్య దక్షిణే దేశే సముద్రప్రాంతమండితాన్ ।
కళింగాంధ్రవిదర్భాంగదేశా నాక్రమ్య భూమిపాః ।
తదాది భూమిపాలా శ్చ సూర్యసోమసముద్భవాః।
పూర్వోక్తేన ప్రకారేణ భవిష్యంతి న సంశయః॥

మార్కండేయపురాణోత్తరఖండము.

పై శ్లోకములవలన కలియుగమున క్షత్రియులుగాని, క్షత్రియ కుటుంబములుగాని, లేవనుట స్పష్టమగుచున్నది. సుబోధముగా నుండుటకై పై శ్లోకములకు క్రమముగా దాత్పర్యము వ్రాయుచున్నాము.

(1) బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులందఱు ప్రతియుగమునందునుందురు. క్షత్రియులు వైశ్యులు మాత్రము కలియుగమునందు లేరు.

పురాణాంతరము.

(2) క్షత్రియజాతులు కలియుగమున లేరు గావున వ్రాయుట లేదు.

ప్రాయశ్చిత్తేందు శేఖరము.

(3) క్షత్రియవైశ్యులు కలియుగంబున లేరు గాన వారలగూర్చి విచారణ సేయఁబడదు,

ధర్మసింధువు.

(4) క్షత్రియ వైశ్యులుస్వరూపశూన్యులైరి.

పరాశరమాధవీయము.

(5) మహాపద్మపతియను నామాంతరముగల నందుఁడు క్షత్రియవంశము వినాశనము చేయఁగలఁడు. అందుచేనందునకనంతరము వేదాచారసంయుతముగు క్షత్రియవంశము శూద్రప్రాయము కాఁగలదు వైశ్యులు గూడనిటులే యగుదురు.

(6) సూర్యవంశములోనిదగు ఇక్ష్వాకుని కులము సుమిత్రుఁడను వానితో నంత మొందును"

భాగవతము.

(7) మదశాలియు దుర్మార్గుఁడునగు మహానందుఁడను రాజు రాజ్యమును బాలించుచు నొక శూద్రకన్యను బెండ్లియాడగలఁడు. శూద్ర స్త్రీ గర్భమునందు బుట్టిన మహాపద్ముఁడనురాజు. క్షత్రియులతో సంబంధ బాంధవ్యముల నపేక్షింపగా వారలుపేక్షింప నాతఁడు సంగ్రామములో క్షత్రియుల జయించి కారాగార వాసులుగా నొనర్ప

క్షత్రియులు శూద్రాచారులై రాజవేష శూన్యులై చెడిపోగలరు తుదకు వానిచే విముక్తులయి వింధ్యమునకు దక్షిణమునందును సముద్రప్రాంతములయందు నున్న కళింగ, అంగ, విదర్భాంధ్రాది దేశములను పూర్వోక్త సోమ సూర్యవంశజులగు రాజులాక్రమించుకొని మున్ను చెప్పిన చొప్పున శూద్రప్రాయులుగ వర్తింపగలరని పై శ్లోకముల భావము.

మార్కండేయ పురాణము.

కలియుగమునందు క్షత్రియులు లేరనిపూర్వోక్తవిధముగాధర్మశాస్త్రములందుఁ బురాణములందు స్వార్థపరులుకొన్ని ప్రక్షిప్తాంశములు జేర్చి సర్వవిధములఁ జేసను క్షత్రియులని నిశ్చయింపఁదగిన సూర్యచంద్ర వంశజులను చతుర్థ జాతులనిచెప్పి లోకము కన్నుగప్పి యున్నారు. పై వాక్యములన్నియుఁ బూర్వోత్తర సందర్భశూన్యము లనియుఁ గలియుగమున క్షత్రియవంశములు పెక్కులు మిగిలినవని గ్రంథాంతర సాక్ష్యములుగలవు. చాళుక్యులు చోళులు రాష్ట్రకూటులు కాకతీయులులోనగు రాజులు పదియవశతాబ్దమువఱకుఁదాము క్షత్రియులమని చెప్పుకొనుచు వచ్చిరి. ఆంధ్ర దేశము నంతయు నేకరీతిగాఁ జిరకాలము పరిపాలించిన రెడ్డివీరులు కూడ తాము క్షత్రియులమని చెప్పుకొన్నటుల శాసనాది దృష్టాంతములుగలవు. వానినన్నిటి నటులుంచి పూర్వోక్త పురాణాంశముల సత్యాసత్యములను గూర్చి విమర్శింతము.

(1) ,,శ్లో॥ బ్రాహ్మణాః క్షత్రియాః వైశ్యాః శూద్రా వర్ణా స్త్రయో ద్విజాః
యుగే యుగే స్థితా స్సర్వే కలా వాద్యంతయో స్థితిః॥

అను శ్లోక మేపురాణములోనిదో స్పష్టముగాఁ జెప్పఁబడలేదు. ఏపురాణములందు న్గానరాదు, శూద్రకమలాకరమునందు నైతములేదు. కొందఱు శూద్రకమలాకరమునం దున్నదని చెప్పెదురు. ఆమాట విశ్వసనీయము కాని ,,క్షత్రియవైశ్యాశ్చసంత్యేవ" అను శూద్రకమలాకర వాక్యమే తెలుపుచున్నది. యీశ్లోకము ప్రమాణరహితమను టకుఁ బ్రాచీన నిబంధన కారులు నెవ్వరైనను దమ గ్రంథములయందు దృష్టాంతముగాఁ దీసికొనఁబడకఁ బోవుటయే దాన్ప్రాణము. కాన నీశ్లోకమును గూర్చిన చర్చప్రకృతముగానిని వదలుచున్నాము.

(2) ,,క్షత్రియ వైశ్యయో రేతత్కాలే అభావా త్తద్ధర్మో న విచార్యతే॥

అనుప్రాయశ్చిత్తేందు శేఖర వచనము నైతము కల్పిత వాక్యమని, ప్రక్షిప్తమని, యాగ్రంథమునందలి క్షత్రియ వైశ్య ధర్మవాక్యములే ప్రతిపాదించు చున్నవి. క్షత్రియ వైశ్యులే లేరని యాగ్రంథకర్త తలంచినయెడల వారల ధర్మములను జెప్పవలసిన ప్రసక్తియుండదు గదా! క్షత్రియ వైశ్యధర్మములను గూర్చి యాక్రింది విధముగా వ్రాసిన

తద్గ్రంథకర్త కలియుగమున క్షత్రియ వైశ్యులే లేరనిన తాను వ్రాసిన క్షత్రియ వైశ్యధర్మములన్నియు నిరర్థకములు కావలసి వచ్చును.

"క్షత్రియవైశ్యయోర స్త్యేవం। క్షత్రియస్తురణేప్యప్యస్థండత్వా ప్రాణప రాయణః। సంవత్సర వ్రతంకుర్యాత్। క్షత్రియాయాంశూద్రాజ్జాతః క్షత్తా। రాజన్యాత్ శూద్రాయాం జాతఃఉగ్రః। విప్రాయాం వైశ్యాజ్జాతః సూతః। జ్ఞానకృతే క్షత్రియస్వామి కేతాదృశగోవధే ష్మణాసం। అజ్ఞానకృతేవైశ్యసంబంధి గోవధేగూసం క్షత్రియాదేర్వ్యాఘ్రః పాదమానః। క్షత్రియస్యస్య తావతేకామతో పహారేషాణ్మాసికం। వైశ్యస్య త్రైమాసికం॥ ప్రాయశ్చిత్తేందు శేఖరం.

ఇట్లు వైశ్యధర్మములు క్షత్రియ ధర్మములు కలియుగ ప్రవర్తనమునందుఁ జెప్పిన ప్రాయశ్చిత్తేందు కారుఁడు. కలియుగమున క్షత్రియ వైశ్యజాతులు లేవనినచో నీవివరణ మొసంగుట స్వవచనవ్యాఘాతమేగదా. కావునఁ గలియుగమున క్షత్రియ వైశ్యులున్నందుననే ప్రాయశ్చిత్తేందు కారుఁడువారల ధర్మములఁ దన గ్రంథమున వాకొని యుండుట సత్యముగాని లేరని చెప్పుట సత్యమునకు దూరము.

(3) క్షత్రియాదేఃకలావభావాన్నలిఖ్యతే" ధర్మసింధువు.

క్షత్రియాదులు కలియుగంబున లేరు గావున వారలఁ గూర్చి వ్రాయుటలేదను భావముగల ధర్మసింధువు నందలి

పై శ్లోకము ప్రక్షిప్తమని కల్పితమని తద్గ్రంథస్థమగు క్షత్రియ వైశ్యధర్మవాక్యములే బోధించుచున్నవి. “క్వచిల్లేఖస్తువ్యుత్పాదన మాత్రార్థోనే దాసీముపయుజ్యత ఇతి ప్రాయః ఉపేక్ష్యతే” అనఁగాఁ గొన్ని విషయములు ప్రస్తుతములు సందుపయుక్తములు గాకపోయినను వాటినిఁ దెలియు నిమిత్తము వ్రాయఁబడునను భావముగల పైవాక్యము ననుసరించి క్షత్రియ వైశ్యధర్మములు ధర్మసింధుకారుఁడు వ్రాసెనే కాని. క్షత్రియ వైశ్యులు కలియుగమునందు నైతములగలరని వారి ధర్మముల వ్రాసియుండలేదని వాదము నంగీకరించినను యది సరి కాదు. పలయన ధర్మసింధువు, నిర్ణయ సింధువును బట్టి వ్రాయఁబడి నటుల ధర్మసింధువులోని “దృష్ట్వాపూర్వనిబంధాన్ నిర్ణయసింధుక్రమేణ సిద్ధాంతాన్ ప్రాచీనాం మూలవచనానుద్ధృత్యలిఖామి బాలబోధాయ” అను వాక్యమువలన ధర్మసింధువు బాలబోధకొఱకు మూలములవలని విచరణముగా నిర్ణయసింధువు ననుసరించి వ్రాయఁబడెననుట సత్యము. నిర్ణయసింధువులో నెచ్చటను క్షత్రియవైశ్యులు కలియుగములో లేరను సంశము కానుపింపదు. గాని క్షత్రియ వైశ్య ధర్మములు పెక్కులు గనుపట్టుటవలన ధర్మసింధువు సంగలి పూర్వోక్త వచనము ప్రక్షిప్తమని యీక్రింద వ్రాయఁబడు తద్గ్రంథస్థ క్షత్రియ వైశ్యధర్మముల వలనఁ దెలియుచున్నది. “నిషాద్యామ క్షత్రియాదేః సాత్త్విక పూజాకరణే మోక్షాతిశయః” నవరాత్రి ప్రకరణం “క్షత్రియవైశ్యయోస్తు పురోహితద్వారావితి సర్వసిద్ధాంతః॥ వి. పోదశాహం క్షత్రియో ద్వాదశాహం

వైశ్యోపంచదశాహం। శూద్రోమాసః" కావున ప్రమాణము కానేరదు. ప్రాయశ్చిత్తేందు శేఖర ధర్మసింధువు లందలి పైవాక్యములు మొదటిది స్వీయలేఖసమునకు వ్యతిరేకము రెండవది శ్రుతి స్మృతీతిహాసపురాణ శిష్టాచారనిబంధనములకు విరుద్ధము. ఇదియుగాక యీరెండు గ్రంథములత్యంతాధునికములగుటచే నే ప్రకారముచేనైన ప్రమాణములుగా బరిగణనీయములు కాజాలవు. పురాణేతిహాసముల నుండి. కలియుగమున క్షత్రియులున్నటుల ముందు నిరూపించబోవు చున్నారము. కావున దద్విరుద్ధమగు పరాశరమాధవీయము నందలి కలియుగమున క్షత్రియులు వైశ్యులు లేరనునంశము కూడ బ్రత్యక్షమని భావింప నవకాశము లేదు. కావున నాలవ నెంబరును విమర్శింప మానితిమి.

(5) మహాపద్మునకు క్షత్రియ వంశము యొక్కయు క్షత్రియవంశములు శూద్రప్రాయము లయ్యెనను నదియొకవిమర్శనీయము. మహాపద్మపతి యనువాడు మహానందుని పుత్రుడు. మహాపద్మసేనుని యధిపతి క్షత్రియ నాశకుడయ్యెను గాని యిందుగూడ క్షత్రియశబ్దమాత్రమున సమస్తక్షత్రియ వంశములని మాత్రము చెప్పగూడదు. ఎవరు రాజ్యాభిషిక్తులై తన్నెదురించిరో యట్టిక్షత్రియులకే మహాపద్మపతి నాశకుడు అటులెదిరించినవారు మాత్రమే నశించినవారగుట జరిగినది. పరశురాముడిరువదియొక్కమారు పృథ్వియందలి క్షత్రియులను సంహరించెనుగదా! ఒకపర్యాయము పృథ్వి నిక్షత్రియ

మైనచో రెండవపర్యాయము క్షత్రియులెచటనుండి వచ్చెదరు. ఇరువది యొక్కతూరియు భూమి నిక్షత్రియమగుచువచ్చెనా? అటులెన్నటికి జరుగదు. ఎవరు రాజ్యాభిషిక్తులో ఎవరు తన్నెదురించిరో? యట్టిరాజులనే పరశురాముఁడెదరించి తెగటార్చెను. గాని యంతఱుఁ దెగటార్పలేదు. మహాపద్మపతి యొనర్చిన క్షత్రవినాశన మిట్టిదే! గావున వీని మూలమున సకలక్షత్ర వినాశనముఁ గావింపఁబడినటులఁ జెప్పలేదు. భాగవత ప్రకారము చూచిన యడల, మహానందుని పిమ్మట 650 సంవత్సరములకు జరాసంధుని వంశమునందుఁ బురంజయుండను రాజు గలిఁగెను. పురంజయుఁడు గూడ క్షత్రియనాశకుఁడైనటులఁ జెప్పఁబడెను, మహానందుఁడే క్షత్రియవంశమునంతయు రూపుమాపినచోఁ బురంజయుని నాటికి క్షత్రియవంశములు మిగులవు గావున మహానందుఁడు తన్నెదురించిన క్షత్రియులను మూర్ధాభిషిక్తులయిన రాజులను మాత్రము చంపెనని నిశ్చయింప వలయును ,,భాగవత పంచమస్కంధము నందలి శ్లో,, ,,జగతీమ ర్బుదాన్యే కాదశ వత్సరాణాంబుభుజే ,,అనువాక్యమువలనఁ బ్రియవ్రత రాజు పదునొకండర్బుదములసంవత్సరముల పర్యంతము రాజ్య స్థితియందుం డగలఁడు,, అని గలదు. దీనిచేఁ బదునొకం డర్బుదములు ప్రియవ్రతుఁడు రాజ్య మేలునపుడు కలియుగము పలుమారు వచ్చెను. కాన క్షత్రియాభావము కలియుగమునఁ గలదనుట యెన్నటికిఁ బొసఁగదు.

సూర్యవంశము సుమిత్రునితో నశించెననుటయు విమర్శనీయమె, ప్రథమమున నిక్ష్వాకునకు నూర్గురు పుత్రులున్న సంగతి శ్రీమద్రామాయణము చదివిన యెల్లరెఱింగిన విషయమే. ఆనూరుగురిలో నిరువది యైదుగురు పూర్వసముద్రప్రాంతముననను, ఇరువది యైదుగురు పశ్చిమసముద్ర తీరభూములయందును, ముచ్వురు స్వీయరాజధానియందును మిగత నలువది యేడుగురు దక్షిణోత్తర భూములయందును రాజ్యమును బాలించిరి. స్వీయరాజధానియందున్న ముచ్వురివంశ వర్ణనముచేయం బడినది. మిగతవారి వంశవర్ణనములందుఁ గానరావు, ఆముచ్వురిలోఁ బ్రథముఁడగు వికుక్షిక్రమము విశేషించి వర్ణింపఁ బడినది. అందుఁగూడ రాజ్యాభిషిక్తుల వంశము మాత్రమే యభివర్ణితమగుచు వచ్చినది. ఇక్ష్వాకు వంశములో నంతిముఁడైన సుమిత్రు డెంతకాలమువఱకుఁ గలిలోనుండి యెప్పుడు మరణించెనో నిర్ణయింపవీలుకాదు. ఇతనికంటె కొన్ని పురుషాంతరములకుఁబూర్వుఁడగు మరువు కలియుగాంతమువఱకు నుండి యే యున్నాఁడనుటకు నాధారములు సైతము గలవు.

"శ్లో॥ దేవాపిశ్శంతనోర్భ్రాతా మరుశ్చేక్ష్వాకువంశజః। కలాపగ్రామ
ఆసాతే మహాయోగ బలాన్వితౌ। తావిహేత్యకలేరంతే వాసుదే
వాను శిక్షితౌ। వర్ణాశ్రమయుతంధర్మంపూర్వవత్ప్రథయిష్యతః॥

భాగవతం. ద్వాదశస్క ౧ధం.

శ్లో॥ దేవాపిః పౌరవో రాజా మరుశ్చేక్ష్వాకువంశజః।
కృతేయుగ ఇహాగత్య క్షత్రప్రావర్తకౌ హితౌ॥

విష్ణుపురాణం.

ఉదాహృత శ్రీభాగవత విష్ణుపురాణాంశముల వలన సుమిత్రుని పూర్వుఁడగు మరువే, క్షత్రియధర్మస్థాపనార్థము కలియుగాంతము వఱకు నుండునటుల స్పష్టముగాఁ దెలియుచుండ సుమిత్రునితో రాజవంశమంతరించెననుట పొసఁగనేరదు గాన, కలియుగమున నిక్ష్వాకు సంబంధమగు సూర్యవంశమున్నదనియే నిర్ధారణము చేయవలసి యుండును. సుమిత్రునకు విశ్వవరుఁడు కూర్మ్మఁడను నిరువురు కుమారులున్నట్లు వంశభాస్కరమను గ్రంథము వలనఁ దెలియుచున్నది. ఈయధ్యాయమునకంటెఁ బై యధ్యాయమునందు వికుక్షి తమ్ముఁడగు నిమిరాజువంశవర్ణనము చేయంబడెను. నిమిరాజువంశమున లోపమెవ్వరిది లేదు, దండకరాజువంశమునందు లోపమెచ్చటఁ గానుపింపదు. ఇక్ష్వాకు మహారాజు కుమారులునూటుగురివంశ మొకమాఱు నష్టమొన్నటికిఁ గాఁ దగునవకాశములులేవు కొంచెము విచారణము చేసినయెడల నిక్ష్వాకుకుమారులలోఁ దొంబది తొమ్మిది మంది రాజకుమారుల రాజవంశములున్నవనియే నిరాక్షేపముగాఁ దోఁపకమానదు. ఇటులనే చంద్రవంశమునందుఁ గూడ నహుషుని వంశమభివర్ణింపఁబడినది. అతని యారువురికుమారులలో యయాతివంశము వర్ణింపఁబడినది అతనికైదుగురు తనయులు కలిగిరి. వారిలో

పంచమునివంశము మాత్రము క్షేముని వఱకు వర్ణింపఁబడి నది ఈవంశము క్షేమునితో సంతతము చేయఁబడెను. ఈక్షే మునికిఁ గొన్నితరముల పూర్వుఁడగు దేవాపి మిగిలియే యున్నశ్లోకములిది వఱకే యుదాహరించి యున్నారము కలియుగమునందు దేవాపి రుచిరాశ్వపుత్రికయగు శాంతను బెండ్లి యాడెనని కలికి పురాణమునందీ క్రిందివిధముగా వ్రాయఁబడియున్నది. శ్లో॥ రుచిరాశ్వసుతాంశాంతాందేవా పేత్వాం సముద్వహా" కావునఁ గలియుగమునఁ జంద్రవంశము సయితము కలదు. మనపురాణములందు క్షత్రియులేగాక వైశ్యులు సైతములేరని పూర్వులు సిద్ధాంతీకరించి యున్నారు. ఇది వింతలో వింత, వైశ్యులు సంగ్రామమున నశించిరందమా! వారలెప్పుడు రాజ్యాధికారులైనట్లు గాని, యుద్ధమొనరించి నటులఁ గాని, యే స్మృతీతిహాస పురాణములయందు ప్రకాశింపఁ బడలేదు.

కలియుగప్రారంభముకాఁగనే వైశ్యులందఱు తపంబొనరించుటకు వనంబులకేగిరని సమాధానము చెప్పుకొందమనిన నట్లు ప్రమాణములించుకైనఁ గానరావు. కావున కలియుగమున వైశ్యులులేరనుట సత్యమునకు దూరము. కలియుగమున క్షత్రియవైశ్యులున్నటులఁ బురాణములందు, అనేకప్రమాణములుకలవు. నిందు దిక్ప్రదర్శనముగఁ గొన్నిటిని మాత్రమే నుదాహరించుచున్నారము.

శ్లో॥ కలౌతుబీజభూతాస్తుకేచిత్తిష్ఠంతిభూతలే।
తథైవదేవాపిమరూసాంప్రతంసముపస్థితౌ॥

కలియందు దేవాపి, మరువేగాక కొందఱుక్షత్రియులు బీజభూతులుందురని పైశ్లోకభావము బీజభూతులను పదము నకుఁ బరస్త్రీసంగమము వలన జనించినవాఁడని యర్థము కొందఱు పండితులు జెప్పికలియుగమున క్షత్రియులులేరను వాదము నిలువఁ బెట్టుచున్నారు. బీజభూతశబ్దమునకుఁ బర స్త్రీ జాతుఁ డను నర్థమేకోశములయందుఁ గనుపించుటలేదు. కాన నిది ప్రమాణముకాఁ జాలదు. దానినే ప్రమాణ ముగా విశ్వసించినచో.

,,శ్లో॥ బ్రహ్మక్షత్రవిశాశ్శూద్రాః బీజార్థేయఇహస్థితాః।
కృతేయుగేహితైస్సార్థంనిర్విశేషస్తథాభవన్॥

అను శ్లోకమునందలి కలియుగమున బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు బీజభూతులై వర్తింతురను దానికిఁ గూడఁ బూర్వోక్తార్థమును గ్రహించినచోఁ గలియుగమునఁ జాతు ర్వర్ణ్యములు సంకరములని విశ్వసింప వలసివచ్చును, ఈయర్థ మెన్నటికిని సమంజసము కానేరదు.

,,శ్లో॥ బ్రహ్మబీజాత్సముత్పన్నోమంత్రసంస్కారవర్జితః।
జాతిమాత్రోపజీవీచసభవేద్విజబ్రాహ్మణః॥

బ్రాహ్మణబీజముచే స్వస్త్రీయందుద్భవించి మంత్ర సంస్కార వర్జితుండై జాతి మాత్రముతో జీవించువాండు బీజబ్రాహ్మణుండని చెప్పంబడును" అను భావముగా నీ శ్లోకము వలన బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులు బీజభూతులై యుండురను విషయమునకు మంత్రసంస్కారవర్జితులై జాతి మాత్రముచే జీవించు వారని సర్వజనాదరణీయమగు నర్థమగుచున్నది.

,,శ్లో॥ కృతేతుమానవాధర్మాస్త్రేతాయాంగౌతమాః స్మృతాః।
ద్వాపరేశంఖలిఖితాః కలౌపారాశరాః స్మృతాః॥

అను పరాశరస్మృతి వచనము వలనఁ గలియుగ వర్ణాశ్రమములకుఁ బ్రాముఖ్యమగు ధర్మశాస్త్రము పరాశర స్మృతియని స్పష్టమగుచున్నది. ఆపరాశరస్మృతియందు క్షత్రియ ధర్మములు పెక్కులు చెప్పంబడి యుండుటచేఁ గలియుగము నందు క్షత్రియ వర్ణమన్ని వర్ణముల తోఁ బాటున్నదని నిశ్చయింప నభ్యంతరముండదు క్షత్రియధర్మములఁ జెప్పు శ్లోకములఁ బరాశర స్మృతినుండి తీసి యీక్రింద నుదహరించి కలియుగమున క్షత్రియులున్నటులు నిశ్చయింతుము.

శ్లో॥ క్షత్రియోపికృషింకృత్వాదేవాన్ విప్రాంశ్చపూజయేత్।
జాతోవిప్రోదశాహేనద్వాదశాహేనభూమిపః।
వైశ్యఃపంచదశాహేన శూద్రోమాసేనశుధ్యతే॥

అధ్యా ౩ శ్లో॥ ౮.

భాండస్థమంత్యజానాంతు జలందధిపయఃపిబేత్ ।
బ్రాహ్మణ క్షత్రియోవైశ్యశ్శూద్రశ్చైవప్రమాదతః ।
బ్రహ్మకూర్చోపవాసేనద్విజాతీనాంతునిష్కృతిః॥

పరాశరస్మృతి అధ్యా ౫ శ్లో ౩౦.

ఈవిధముగాఁ బరాశర స్మృతియందు నిరూపింపఁ బడిన క్షత్రియ ధర్మములు క్షత్రియులు కలియుగమునందుండిరనియే నిర్ధారణముచేయుచున్నవి. కలియుగమున క్షత్రియులు లేరని కలియుగ ధర్మప్రవక్తయగు పరాశరుఁడు క్షత్రియ ధర్మములు తనస్మృతియందుఁ బలుతావులఁ జెప్పఁ బని యుండదు.

"శ్లో॥ ద్విజానాంబాహుజానాంచవిట్శూద్రాణాంతథైవచ ।
కలిజానాంవిశేషేణవిస్తారంవిస్తరాద్వద ।
శృణుదేవి భవిష్యాణాంభక్తానాంచరితంకలౌ ।
వదామిసంగ్రహేణైవశ్రవణాద్భక్తివర్ధనం ।
తస్యమాసీద్వైశ్యవర్యఃస్వభావరిపుసంజ్ఞకః ।
తస్మిన్నగర సత్యాఖ్యోవైశ్యవంశసముద్భవః ।
కలానాథోభవేద్వైశ్యఃసదావైశ్యధనోయువా ।
ఉగ్రస్థానం సదాత్రాస్తి సప్తజాతిరగోచరం ।
నరశింహాఖ్యవిఖ్యాతస్తత్రాభూత్ క్షత్రియాధిపః ।
పేణాపూరంనామశుభంపుణ్యంపుణ్యజనాస్పదం ।

కలికంపాహ్వయః కశ్చిద్వైశ్యోభూత్తత్రివశ్యధీః ।
భక్త్యాస్సర్వేశివంధ్యాత్వాకలావేఒంభవంతిహి ।

శివరహస్యఖండమునవమాంశము.

శంకరుని పార్వతి యొక నాఁడు కలియుగమునందు జనింపనున్న బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రుల వృత్తాంతములఁ జెప్పుమని యడుగగా నిట్లు చెప్పెను కలియుగమునందలి భక్తుల చరిత్రమును ఓ దేవి చెప్పుచున్నాఁడను వినుట వలన భక్తి యతిశయించును. ఘుష్పపురియందు స్వభావరిపు సంజ్ఞతో నొక వైశ్యుఁడు జన్మించగలఁడు. అతని తదుపరి నగరనీతియు కలానాథుఁడను వైశ్యులిరువు రవతరింప గలరు. పిమ్మట నరసింహనామక క్షత్రియోత్తముఁ డభ్యుదయింపఁ గలఁడు. పిదప పేణాపురమునందుఁ గలికంపుడను వైశ్యుఁడు ద్భవింపఁ గలఁడు వీరలు నన్ను ధ్యానించి భక్తవతంసులగుదురు.

ఈ తాత్పర్య భావముల వలనఁ గలియుగమున క్షత్రియ వైశ్యులు కూడ నుందురని తెలియుచుండ గలియుగమున క్షత్రియులు లేరనుట సాహసము. పూర్వోక్త చర్చాదికముల వలనఁ గలియందు క్షత్రియులుండిరనియు, తెల్లంబగుచున్నది. బ్రాహ్మణక్షత్రియవైశ్య శూద్రజాతి నిర్ణయము నాయాదేశములందలి అనిర్దిష్ట శిష్టపురుష వ్యవహారముల వలనఁ దెలిసికొననగును. వర్తమాన కాలమునందుఁ గూడ ఆనగొంది విజయనగ

రము పర్లాకిమిడి జయపురములోనగు క్షత్రియ సంస్థానములాంధ్రదేశమునను, జోధపూరు, ఉదయపురి, బాందిరా, బీకానూరు, ఇందూరు, కాశ్మీరు, నేపాలులోనగు క్షత్రియ సంస్థానములుత్తర హిందూస్థానమునను తిరువాన్కూరు అనంతశయనము మున్నగు క్షత్రియ సంస్థానములు దక్షిణహిందూ దేశమునను నేటికిఁ గలవు కలియుగమునందు క్షత్రియులాచారాదికములందు వెనుక బడియుందురని గ్రంథాంతరములలోఁ గలదు.

॥శ్లో॥ వశిష్ఠకౌండిన్యధనుంజయానాంగోత్రోద్భవాః
కాశ్యపగోత్రజాతాః శూద్రా ఇవాత్యంతగృహీత
వేషాః । భూపాః భవిష్యంతి కలౌ యుగేహి॥
కలౌయుగే స్నానవిహీనకాశ్చసంధ్యాది వేదోక్తసుకర్మశూ
న్యాః । సర్గాది దోషేణవివర్జితాశ్చభూపాః భవిష్యంతి
హిచిత్రకేతో॥ మార్కండేయపురాణ ముత్తరభాగము.

వశిష్ఠ, కౌండిన్య, ధనుంజయ, కాశ్యప, గోత్రజాతులగు క్షత్రియులు కొందఱు శూద్రులవలె ప్రచ్ఛన్న రూపధారులై కలియుగమున వర్తింతురనియు మఱియు వేదవిహితస్నాన సంధ్యాదికర్మ శూన్యులై భూపరిపాలన మొనర్చుచుందురనియుఁ బై శ్లోకముల భావము క్షత్రియులాచారాదికములందు వెనుక బడియుండుటకుఁ గారణము నీక్రింద నుదహరించు చున్నారము.

శ్లో॥ మహాపద్మాఖ్య నగరేస్థిత్వా నందోబహూబలః।
శాశిష్యతినసం దేహాస్సర్వదేశస్థితాన్నృపాన్।
తేతుతస్యనమస్కారం నకరిష్యంతి భూమిపాః।
శూద్రాంగరోద్భవత్వాచ్చ వేదోక్తవిధిహీనతః।
క్షత్రవంశోద్భవాభావాన్న కరిష్యంతితస్యతు।
నమస్కారంహిరాజేంద్ర సర్వదేశస్థితాన్నృపాన్।
తస్మాత్కోపాత్ప్రద్మపతిః నందోబలపరాక్రమః * * *

శ్లో॥ తంహిత్వానందభూపాల స్సర్వసైన్యసమావృతః।
ఆర్యావర్తాదికాన్ దేశాన్గమిష్యతి చరాజతాన్।
ఏవంతాన్సాంశ్చభూపాలాన్ నమిష్యతినసంశయః।
మమకారోన్యనమస్కార ఇతివాచంసుదారుణం।
సూర్యవంశోద్భవాభూపాశ్శ్రుత్వా రోషసమన్వితాః।
యుద్ధాయైవహితేన ర్వేకరిష్యంతిహినిశ్చయం।
తేషాం నామానివక్ష్యామి శృణుభూపసమాహితః।
సాంఖ్యశ్చదాపలశ్చైవనాగపుర్యధిపావరే।
మందకఃకటకాధీశఃప్రసాతశ్చభూపతిః।
గయాధీశాధిపోవీరోదండకారశ్చభూపతిః।
దండకారశ్చకేదార దేశరాజశ్చవీర్యవాన్।
చిత్రకూటాధిపోవీరో మంథనాథశ్చభూపతిః।
అంధతీదేశనాథశ్చకాకలో హీరభూపతిః।
బ్రహ్మావర్తాధిపోవీరోరంతిలారశ్చవీర్యవాన్।

ఏతేచాన్యేచబహవస్సంభూయక్షత్రియోత్తమాః ।
నందభూపేనభూపాలాఃయుద్ధంకృత్వానిర్దయం ।
జితాస్తేనమహారాజన్ ... కారాగృహప్రవిష్టాశ్చకారణష్యతిశాస
నాత్ । కారాగృహేవర్తమానాస్వాచారపరివర్జితాః ।
క్షత్రవేషవిహీనాశ్చశస్త్రాస్త్ర పరివర్జితాః ।
స్నానసంధ్యావిహీనాశ్చశూద్రాచారైకతత్పరాః ।
శూద్రానీతోదకంసమ్యగ్గృహ్యమాణాశ్చభూమిపాః ।
మత్స్యమాంసాదినశ్చైవశూద్రాఇవశిక్షాప్రాప్తాః ।
కారణష్యంతిరాజానః శాసనాన్నందభూపతేః ।
ఏకచ్ఛత్రాంసపృథివీమనుల్లంఘితశాసనః ।
సంవత్సరశతంనందఃపాలయిష్యతిమేదినీం ।
కారాగృహేవర్తమానాఃసహాచారద్వ్యత్సరాత్పరం ।
సాంఖప్రముఖరాజానోహైహన్యప్రత్యేకజీవనః ।
నందస్యచసమాహారంకృత్వాయుక్తాశ్చతేనవై ।
నియోజితాశ్చతేనైవనందేనైవమహాత్మనా ।
కృషికర్మపరాశ్చైవ భవిష్యంతినసంశయః ।
కించిత్కాలంహితస్త్రైస్థిత్వాసాంఖముఖాన్నృపాః ।
వింధ్యస్యదక్షిణేభాగేసముద్రప్రాంతమండితాన్ ।
కళింగాంధ్రవిదర్భాంగదేశానాక్రమ్యభూమిపాః ।
తదాదిభూమి పాలాశ్చసూర్యసోమ సముద్భవాః ।
పూర్వోక్తేనప్రకారేణ భవిష్యంతిన సంశయః

మార్కండేయ పురాణం.

వీర్యవంతుఁడగు నందరాజు మహాపద్మ నగరమును రాజధానిగా జేసికొని రాజ్యము సేయుచు సర్వదేశస్థ నృపాలురను శాసించగలఁడు. నందరాజు శూద్ర స్త్రీ గర్భమున జనించినవాఁడగుటచే క్షత్రియులెల్లరు నతనికి నమస్కారాదులొసర్పనందున నందరాజు కోపావిష్టుఁడై యారాజోత్తముల నెల్లజయించి నమస్కారాది గౌరవములఁ బడయఁ దలంచి సర్వసైన్యసమావృతుఁడై బయలు దేరి వచ్చి ఆర్యావర్తాదిక దేశమండలి కొందఱు రాజులచే నమస్కారములను గొనగలఁడు. సూర్యవంశ సంజాతులగు రాజులీ కఠిన వాక్యములు విని ప్రచండ రోషావేశులై తమతమ సైన్యములతో గూడి నందరాజుపైకి యుద్ధమొనరింప బయలుదేరి పోయిన వారిలో ముఖ్యులు.

నాగపురి ప్రభువులగు సాంఖలుఁడును. దాసలుఁడును కటకాధీశుఁడైన మందకుఁడు. పత్తిపాత్రప్రభువు, బలవంతుడగు గయాధీశుఁడు దండకారుఁడను రాజపుంగవుఁడు వీర్యవంతులగు నండకార కేదార రాజులును, చిత్రకూటాధిపతియు మంథనాథుడను రాజు. అంధతీ దేశనాథుఁడు కాశలోహింతభూపతి బ్రహ్మవర్త ప్రభువు అంతిలారప్రభువు మొదలగు ననేక సూర్యచంద్ర వంశ క్షత్రియోత్తములు నొకటిగాఁ జేరి నంద రాజుతో మూడు దినములు పోరాడి యోడగలరు. నందుని శాసనప్రకారము వారలు కారాగృహమునందు బంధితులగుదురు అది మొదలుబంధితులగు రాజులు వేదోక్తాచారాదిక

ములు మాని శూద్రాసీతోదకాదులఁ ద్రావుచు శూద్రప్రాయులుగాఁ జేయఁ బడుదురు. కారాగృహస్థులగు రాజులిట్టిహీన జీవనముతో నుండుటకు విసికి నమస్కరించిన విప్రవారల నారాజు విడువగలడు ఇట్లు కారాగృహ విముక్తులగు రాజులు జాత్యుచిత సంస్కార శూన్యులై కృషి కర్మపరులై ప్రవర్తింపగలరు. ఈ రాజులు కొంతకాల మిట్లుండి సముద్రప్రాంతములగు వింధ్యాద్రి దక్షిణ భాగమునంగల గళింగవిదర్భాంధ్రాంగాది దేశములు చేరుదురని పై శ్లోకముల ముఖ్యభావము.

వీనినన్నింటిని సమన్వయించి చూచితిమేని కలియుగమున రాజకుటుంబములు ప్రసిద్ధములైనవి చాలా కలవనియు గొన్ని వర్ణాశ్రమధర్మములు కలియుగాంతమున నెలకొల్పుట కింకనుబీజభూతములుగా నిలిచి యున్నవనియుఁ మఱి గొన్ని క్షత్రియకుటుంబములు పరశు రాముని యొక్కయు మహానందునియొక్కయు విజృంభణము వలన ప్రచ్ఛన్నములై దూరదేశములకేగి కర్మాభావము వలనను బ్రాహ్మణ సందర్శనములేక పోవుటవలనను శూద్రప్రాయము లయ్యెననియుఁ బురాణముల సారాంశమైయున్నది. దీనినిఁ బురస్కరించుకొని స్మృతీతిహాసములలోఁ గొన్నిటియందుఁ గలియుగమున క్షత్రియులే లేరను సిద్ధాంతములనుఁ బూర్వపండిత ప్రముఖులు ప్రవేశ పెట్టి యుందురు. దేశచరిత్రములు శాసనములు సవిమర్శనముగా బరిశీలింతుమేని సూర్యచంద్ర రాజన్యకుటుంబములు పెక్కులు

గాన వచ్చుచున్నవి. ఇందుఁ బలువురు యజ్ఞయాగాది క్రతువులు గావించి తమ క్షత్రియ ధర్మముసార్థకము గావించుకొనియున్నారు. అట్టి వారలలో రాష్ట్రకూటులు, చాళుక్యులు, చోళులు, లోనగురాజులు చేరియున్నారు. కాకతీయులు. దేవగిరియాదవులు, కదంబులు, గాంగులు, గుప్తవంశీయులు క్షత్రియధర్మములతో నలరి సూర్యచంద్ర వంశజులమని చెప్పికొని వేదోచితాచారములతోఁ బ్రవర్తించి సుప్రసిద్ధివహించి యున్నారు.

వర్ణాశ్రమ ధర్మముల కట్టుబాటులు పూర్తిగా బిగిసి జాతులుబ్రహ్మనుండి సంభవించినవను సిద్ధాంతములు సర్వత్ర ప్రతిపాదింపఁ బడిన యీకాలమున గూడ సూర్యచంద్ర వంశములనుండి యభివృద్ధి నొంది గుప్తప్రాయములుగానున్న క్షత్రియ వంశములు పెక్కులుగలవు. అట్టి క్షత్రియకుటుంబములు శూద్రప్రాయములుగా బాహ్యదృష్టికిఁ గాన వచ్చినను క్షత్రియ ధర్మములు వారి యందు విశేషించి కనుపట్టుటయు శాసనాదులయందు మేము సూర్యచంద్రవంశీయులమనియుఁ జెప్పుకొనుట తెలుచుగాఁ గనఁబడుచునే యున్నవి. పురాణ కాలమునందు క్షత్రియకుటుంబములన్నియుఁ దమలోఁ దాముసంబంధ బాంధవ్యములు సలుపుకొనుచు సహానప్రతిపత్తితో వర్తించినట్లులనే చరిత్రయుగము నాటి చోళచాళుక్యాదులు గూడ తమలోఁదాము సంబంధముచేసికొనుచు సమప్రతిపత్తిఁగలిగి యున్నట్లు పెక్కులాధా

రములుగలవు. ఈ జాతినుండి బయలువెడలిన క్షత్రియజాతు లనేలకో మనపండితులు చతుర్థ వంశీయులని వ్యవహరించి నారు. ఈ చతుర్థ వంశీయులే విశేషించి క్షత్రియధర్మావలం బకులుగాను ఋషిగోత్ర సంబంధులుగాను, శాసనాంతరముల యందు సూర్యాది వంశజులుగా నుండుటచే క్షత్రియులకుఁజతు ర్థవంశమను పేరు మన దేశపండితులు ప్రసాదించిరని తెలియుచు న్నది. స్వయం వ్యక్తిగల ప్రచ్ఛన్నక్షత్రియులు విజృంభించి తాము సూర్యచంద్రవంశ క్షత్రియులమని చెప్పుకొనినటులు రాబోవు ప్రకరణమునందు శాసనాద్యాధారములతో రెడ్డి తెగను గూర్చి విమర్శముచేయు నప్పుడు సహేతుకముగా ఋజువుచేయుచుము.

ఆంధ్ర దేశమున సుప్రసిద్ధులైయున్న రెడ్డి వీరులు రాజ్య పాలన సాహసవిక్రమాది గుణ తేజో బలసంపదలందు క్షత్రి యులసఁదగి యున్నారు. వీరిని కవులుకొందఱు చతుర్థవంశ జులుగాఁ జెప్పినను క్షత్రియులతో వీరు సంబంధ బాంధవ్యము లుచేసి దానధర్మాదికము లొనరించి క్షత్రియులమని చెప్పు కొనుటకుఁ బ్రమాణములుదాహరించి రెడ్డి వీరులు క్షత్రియు లని స్థాపించుట ప్రకృతమైయున్నది. కలియుగమునక్షత్రియజా తికలదు. గావున నట్టి క్షత్రియ జాతులలో రెడ్డి జాతి యొకటి యని నిర్ణయించి రెడ్డివీరులు సుప్రసిద్ధములగు సూర్యచంద్ర వంశక్షత్రియులలోని వారని నిర్ణయించుటకు నింత విమర్శము చేయవలసి వచ్చినది. తొలుత చరిత్రయుగము నాటిక్షత్రియ

జాతుల చరిత్రములు వారి బాంధవ్యములు తెలిపివారికి రెడ్డి శాఖకుఁ గలసంబంధము నెఱింగి పిమ్మట మహత్తరాన్ధ్ర దేశ పరిపాలనము గావించిన యీజాతికిఁ గృతజ్ఞులమగుదుము.

శ్రీ

శ్రీరస్తు

రెడ్డికుల నిర్ణయ చంద్రిక

మూఁడవ ప్రకరణము.

ఆంధ్ర దేశమునందున్న రెడ్డిజాతి క్షత్రియజాతియని చెప్పుటకు ముందీ దేశమును పాలించిన రాజ కుటుంబములను రాజ్య పాలన విశేషములఁగూర్చి తొలుత గొంచెము చెప్పవలసియుండును, అప్పటికిఁగాని విషయము సమగ్రముకాఁజాలదు ఆంధ్రభృత్యవంశమగు శాతవాహనవంశము, చిరకాలము రాజ్యముపాలించి, యంతరించినపిదపఁ బల్లవులు, పరిపాలనభారమువహించి కాంచీ మండలమునకుఁ జెందిన ద్రవిడదేశభాగములు తెలుఁగుదేశము పరిపాలించిరి వీరలాంధ్రులనియు నాంధ్ర రాజ కుటుంబములతో సంబంధ బాంధవ్యములు జరిపినసంగతి చరిత్రకారులు పలువురు విశ్వసించినదే పల్లవరాజ్యావసానకాలమున రాష్ట్రకూటులు కర్ణాటాంధ్ర దేశముల నాక్రమించుకొన నారంభించిరి. రాష్ట్రకూటులలో సుప్రసిద్ధుఁడగు నింద్రవర్మ యారవశతాబ్దమునందుఁ జాళుక్యజయసింహునిచే నోడింపఁబడెను. పిదప చోళవంశము కర్ణాటాంధ్ర ద్రవిడ దేశముల నొక్కుమ్మొగి నాక్రమించుచు ముందునకువ

చ్చెను, వీర్యవిక్రమ భాసురులగు చోళులవిజృంభణము నంత యునాపుటయేగాక చోళవంశమును చోళ రాజ్యమునుఁదమ లోఁగలుపుకొని చాళుక్యులు ప్రసిద్ధులైరి. ఆవల రెడ్డివీరులు నాంధ్ర దేశమున స్వతంత్రపతాకము స్థాపించి తెలుఁగు దేశ మును తెలుఁగుబాసను వెలయజేసిరి. ఈ రెడ్డివీరులు కృష్ణా గోదావరి మండలములు కర్నూలు కడప మండలములలోని పెక్కు భాగములు. నిజాము రాష్ట్రములోని మహబూబున గరు రాయచూరు. మెదకు. నల్లకొండ. వరంగల్లు మొదల గు మండలములు స్వతంత్రముగా రెండుమూడువందల సంవ త్సరములు పరిపాలించి యంతఃకలహశీలురగు వెలమవీరుల యొక్కయుఁ బరరాజ్యాకర్షణ ప్రవీణులగు యవనవీరులయొ క్కయు. సాహసములకు బలియై పూర్వశోభ గోల్పోయిరి. వారలు నిర్మించిన కొండవీడు. అద్దంకి, ధరణికోట వినుకొండ బెల్లముకొండ. కొండపల్లి. కోలేరు కోరుకొండ మెదకు. రాయచూరు మొదలగు దుర్గరాజములు ఒందినకృతులు, రచిం చిన ఉద్గ్రంథములు పాలించిన విశాలరాజ్యములు స్థాపించిన శాసనములు కట్టించిన ప్రఖ్యాత దేవాలయములు నొసం గిన బ్రాహ్మణాగ్రహారములు. నేటికిఁ జరిత్రమున శాశ్వతము గానున్నవి. ఇంచుమించుఁగ దొమ్మిదవ శతాబ్దమునుండి యాంధ్ర దేశమున సుప్రసిద్ధులుగనుండి అంతకుమున్నె న్నడో యాంధ్ర దేశమునఁజేరి యాంధ్రులలోఁగలసిపోయిన ఈవీర వంశచరిత్రముఁ గులము దెలిసికొనుట ప్రత్యాంధ్రులలో నొక టిగ నున్నది.

ఆంధ్రదేశమును బాలించిన రాజవంశములలో రెడ్డి వారలే కుటుంబమునకుఁ జెందినవారో క్షత్రియులతో వీరలకు నెటనెట సంబంధములు కలసినవో వీరలు క్షత్రియులనుటకు నేమేని యాధారములు గలవేమో తెలిసికొనుటతో నీప్రకరణము సంపూర్ణమగును గావున ప్రకృతమునకుఁ గడంగుదము.

రెడ్డివీరులు రాష్ట్రకూట వంశీయులనుటకుఁ జరిత్రములు సహాయపడుచున్నవి. రాష్ట్రకూటులు సూర్యవంశీయులు చంద్రవంశీయులు నగు క్షత్రియవర్యులు. గావున రెడ్డివీరులను గూడ క్షత్రియులని వ్యవహరించుటకుఁ దగిన యాధారముల నార్జింప వలసియున్నది. రాష్ట్రకూటరాజగు మూఁడవకృష్ణుఁడుదియోలితామ్ర శాసనమునందుఁ దన వంశము నిట్లు చెప్పుకొనెను.

శ్లో॥ క్షితితలతిలకస్తదన్వయేన క్షతరిపుదన్తిఘటో జనిష్ట రట్టః।
తమనుచ సుత రాష్ట్రకూటనామ్నా భువివిదితో జని రాష్ట్రకూటవంశః

ఆవంశమునందు రాజశిరోమణియగు రట్టుఁడు మూలపురుషుఁడనియు నతని పుత్రుఁడు రాష్ట్రకూటుఁడనియు నతఁడే రాష్ట్రకూట వంశమునకుఁ గర్తయని పైశ్లోకభావము దీనిచే రట్టులు రాష్ట్రకూటులొకరనియే నిర్ణయమగుచున్నది. వీరు(మాన్యఖేటపు) రాష్ట్రకూటులు తమ శాసనములలోఁ దా

ముచంద్ర వంశజులమనియు యాదవాన్వయులమని తెలుపుకొన్న విధము నీక్రిందనుదాహరించుచున్నారము.

శ్లో॥ తారాచక్రాంశ షండావృతగగనసరః పద్మినీరాజహంసా।
త్రైలోక్యైకాధిపత్య స్థితమదన మహారాజ శుభ్రాతపత్రాత్।
లావణ్యక్షీరసింధో ర్ద్యుతిరజ తగిరేర్దిగ్వధూదంతపత్రా
ద్వంశస్సోమాదయంతు త్రిభువనకమలా వాససౌధాదుపేతః॥
తస్మాత్స్త్రియః కులగృహంభవన మ్మహిమ్నః।
క్రీడాస్పదంస్థితి మహార్ధిగభీరతానాం।
ఆపన్నసత్వపరిపాలనలబ్ధకీర్తి। ర్వంశోబభూవ భువివింధునిభోయ
దూనాం॥
పరిణతపరమండలఃకలావా। న్పృథివితతబహుళయశోంశుపూరితాశాః
శశధర ఇవదంతి దుర్గరాజోయదు కులవిమలవియ త్యభ్యుదియాయ॥
ఉద్వృత్తదైత్యకులకందలకాంతి హేతు స్త్రుత్రావతారమకరోత్పు
రుషః పురాణః యద్వంశజాః జగతి సాత్యకివర్గభాజః। స్తుంగాఇతి
క్షితిభుజః ప్రథితాబభూవుః॥

చంద్రవంశమునందు యదుకులమొకటి గలదు అందు మూలపురుషుఁడు దంతిదుర్గరాజు తద్వంశులు తుంగులనుపేరఁ బ్రసిద్ధులు (రాష్ట్రకూటులని వీరిని వ్యవహరింతురు) వీరుసాత్యకివర్గసంభూతులని పైశ్లోకములభావము. రాథోడులని వ్యవహరింపఁబడు రాష్ట్రకూటులు సూర్యవంశజులమని చెప్పుకొనినారు. క్రీ. శ. ౮౬౬ నాఁటి సిరూరునిడగుండి శాసనమువలన అమోఘవర్షుఁడను రాష్ట్రకూటరాజు. రట్టకంద

ర్భుఁడు. రట్టవిద్యాధరుడు. రట్టవంశోద్భవుఁడు. రట్టరాజ్యము రట్టకులభూషణుఁడు మొదలగు విశేషణములుగలవాఁడని తెలియుచున్నది ఇటులే పలువురు రాష్ట్రకూటరాజులు తాము రట్టవంశజుల మనియేకాక నామములచెంత రట్టపదము నుపయోగించుకొనుచు వచ్చిరనుటకు అమ్మరాజు శాసనమునందలి,, గంగరట్టబలై స్సార్థం ద్వాదశాబ్దాన హర్నిశం” అను భాగమునఁగలగంగ రట్టపదము సహాయము కాఁగలదు. రాథోడులకు కనోజ్ అయోధ్య పూర్వ నివాసమనియు వీరిలోనొక శాఖవారు. యోధపురసంస్థానాధి పతులైరనియు వేఱొక శాఖవారు దక్షిణహిందూ దేశమునకు వచ్చి చోళులకు సామంతులై యుండిరనియు వీరిలో గొందఱు వ్యవసాయకులుగను మఱికొందఱు గ్రామాధికారులుగను నిలువబడిపోయిరని చరిత్రము వలనఁ దెలియుచున్నది. ఇంత వఱకుఁ జేసిన చరిత్ర విమర్శనము వలన రెడ్డివారు సూర్యచంద్ర క్షత్రియవంశములకు సంబంధించిన రాష్ట్రకూటులనియు. రాష్ట్రకూటులుత్తర హిందూస్థానప్రాంతములనుండి తొలుత కర్ణాటమునకుఁబిదప నాంధ్ర దేశమునకు వచ్చి తొలుత రట్టులనియుఁ బిదప రడ్డులనియు నావల రెడ్డులనియు వ్యవహరింపఁబడుచు సామంతులుగా గ్రామాధికారులుగాఁ గర్షకులుగానుండి యాకాలముననున్న రాజకుటుంబములతో సమానగౌరవ ప్రపత్తుల బడసిరని విశ్వసింపవలయును. రాజకీయ వ్యవహారములలో చోళులు రాష్ట్రకూటుల నాలోచించినటుల శాసనములందుండుటయే యిందుల

కాధారములు. రాష్ట్రకూటులే రెడ్డివారనునంశము మేము స్వయముగాఁగల్పించినవి కావు. సుప్రసిద్ధ చరిత్రకారులగు శ్రీయుత చిలుకూరి వీరభద్రరావుగారు. శ్రీయుత మల్లంపల్లి సోమశేఖరశర్మగారు కీర్తిశేషులయిన శ్రీయుత కొమర్రాజు వేంకటలక్ష్మణరావు ఎం. ఏ గారుకూడ తమతమ గ్రంథములయందు నేకీభవించినారు. కావున వారివారి గ్రంథములనుండియు ప్రస్తుతోప యుక్తాంశముల నుదాహరింతుము.

,, రెడ్డిశబ్దము రాట్శబ్దమునుండి ఏర్పడినది గావున రెడ్డి యనఁగా రాజని అర్థమగుచున్నది. కాపుశబ్దమునకుఁ కావలి కాచువాఁడు (రక్షకుడు)అని అర్థము. ఇయ్యవి పండితులు సైతము చెప్పెడి యర్థములు. ఇప్పుడు కాపుశబ్దము రైతు వ్యవసాయకుడు అను శబ్దమునకుఁ బర్యాయ పదముగా వ్యవహరింపఁబడుచున్నది.

ప్రాచీనకాలమున రట్టులను నొకజాతిప్రజలు భరతఖండమున నివసించుచుండిరని వేదములవలనను శాసనములవలనను మనకు స్పష్టముగాఁ దెలియుచున్నది. వీరిలో రట్టులు లేక రాట్టులు అరట్టులు, లాటులు, విరాటులు. మరాటులు వరాటులు, కిరాటులు, భల్లాటులు అందిరాటులు ఖగరాటులు మొదలగు శాఖాభేదములుగలవు. వీరిలోఁగొందరకు భోజులనియు నామాంతరముకలదు. ఈ భోజులలో ననేకులిప్పుడు కమ్మశాఖవారిలో నున్నారు. ఈ రాట్టశాఖలవారు తొలు

తసింధునదీతీర ప్రాంతభూములందును బిమ్మట గంగానదీతీర భూములందు నటుపిమ్మట గౌతమీకృష్ణా నదీతీర భూములందు నివసించుచుఁ గ్రమముగ హిందూదేశమున వ్యాపించిరి. వీరెల్లరు వేరువేరు దేశములకుఁబోయి దేశభేదముచేతను భాషాభేదముచేతను వేఱువేఱు నామములతో నేటికాలమున వ్యవహరింపఁబడుచున్నారు. వీరు తొలుత కంపిలానగరప్రాంత దేశమున నివసించి యందుండివచ్చిన వారగుటచే వీరికి కాంపుల నివ్యవహారనామము కలిగినది కంపిలానగరమే కాంపిల్యనగరమని భారతాది సంస్కృతగ్రంథముల వ్యవహరింపఁబడుచుఁ బాంచాలదేశమునకు రాజధానిగానుండెనుమన దేశమునందలి పూర్వపు తెలుంగు శాసనములలోఁ గాంపులనినబిందుకముగా వ్రాయంబడియుండెను. పశ్చిమహిందూస్థానమందు రాట్టులు నివసించుదేశమునకు రాట్టివాడి యని వ్యవహారనామముగలదు. రాట్టవాడి రాజవంశమునకే రాఠోడ్ లేక రాథోడ్ రాజవంశమని ప్రఖ్యాతికలిగినది. ఈరాట్టవాడి రాజకుటుంబమేయొకటి రాష్ట్రకూట రాజవంశముగాఁ బరిగణింపఁబడినది. ఈరాట్టవాడి లేక రాథోడ్ సీమనుండి యాంధ్రదేశమున కేతెంచి నివసించియున్న రెడ్లనేపూర్వపుఁదెలుఁగుశాసనములలోరడ్డోడి కాంపులనియప్పటి శాసనవిలేఖకులు వ్రాసియుండిరి. ఏదియెట్లున్నను రెడ్లనివ్యవహరింపఁబడెడి తెగలవారురాట్టజాతులకు సంబంధించిన వారనుటకు సందియము లేదు వీరెల్లరాంధ్రజాతులతోడి సంబంధబాంధవ్యములచేతను ఆంధ్రభాషను మాతృభాషగా గైకొన్న వారగుట చేతను

ఆంధ్రజాతి వారైరనుటకు సందియము లేదు.

ఆంధ్రులచరిత్రము, మూఁడవ ప్రకరణము. 114—115—116 పుటలు నాలుగవ ప్రకరణము.

మఱియు "వీరికి రాజపుత్రరాథోడు లతో సంబంధ ముండ వచ్చుననియు రెడ్లను వారు వీరినంతతిగా నెన్నఁ బడు చున్నారు" డిల్లిదర్బారు పుట ౩౦౫

తక్కినవానిని విస్తరభీతిచే వదలుచున్నారము పైవిష యముల సమన్వయము వలనరాథోరు రాష్ట్రకూటశాఖలకుఁ జెందినవారె రెడ్డి వారని విశదమగుచున్నది. రాష్ట్రకూటు లుమాన్యఖేటము రాజధానిగాఁ గలవారు. మాన్యఖేటము నిజాము రాష్ట్రమందలి మాలిఖేడయియున్నది. ఇంతియగాక రాష్ట్రకూటులు రట్టలూరు పురవరాధీశులమని చెప్పుకొనిరి. ఈరట్టలూరు నిజామురాష్ట్రమందలి "యుస్మానాబాదు" జిల్లా లోని లాటూరని చరిత్రకారులచే నిర్ణయింపఁ బడినది. దీనిచే రాష్ట్రకూటులని వ్యవహరింపఁబడు రెడ్లు తొలుత ఉత్తరహిం దూస్థానము నుండి మహారాష్ట్రదేశము మీఁదుగా నిజాము రాష్ట్రకర్ణాటాంధ్ర దేశములందు వసించుచుఁ గడప కర్నూలు మండలములు చేరి తరువాత దేశమునందంతట వ్యాపించి స్వ తంత్ర రాజ్యములు స్థాపించి యప్పటి క్షత్రియ కుటుంబముల న్నింటితో సంబంధబాంధవ్యములను సలిపిరని ముందు నిరూ పించు చున్నారము.

చాళుక్యులు చంద్రవంశజులమని శాసనములందుఁ జెప్పి

కొని యున్నారు దిఙ్మాత్రముగ గొన్నిటిని నీక్రింద నుదాహ
రింతుము.

రాజమహేంద్రవరము జిల్లాయిలాకా పెరాపురములో
కుంతి మాధవాలయములో విమానమెదుట పాతి యున్న
శిలాశాసనము.

శ్లో॥ శ్రీభర్తు ర్నాభిగంభీరసరస్సరసి జాతభూత్
పద్మభూరాఖ్యాతలోకానామేతస్మాదుద్భవేద్యతిః।
మునీంద్రస్తస్య పుత్రోత్రిరత్రేర ప్యత్రిధీధితిః।
సోమోభూరి గుణస్తోమః వంశకర్తాతతో బుధః
తతః పురూరవో నామశ్చక్రవర్తి స్సువిక్రమః!
తస్మాదాయురభూత్తస్మాన్నహుషోధపురుర్విభుః

తతో జనమే జయః। తతః ప్రాదీనః। తస్మాత్సం యాతిః। తతస్సార్వభౌమః। తతో మహాభౌమః। ఇత్యను నేకనరపతి షుగతేషు పాండుర్నామనరపతిరుద్బభూవ। పుత్రాస్తస్య ధర్మజ భీమార్జుననకులసహదేవాః పంచేంద్రియవత్పంచ విషయగ్రహాణః తత్రపాగః॥

శ్లో॥ జిత్వా పాంచాలరక్షణం సురగణాం గాండీవినావ్రజినం।
యుద్ధేపాశుపతాస్త్రమంధకరి పుర్లబ్ద్వాద దైత్యాన్ బహూన్।
ఇంద్రార్ధాసనమప్యశాయిజయినాయత్కాలకేయాదికాన్।
జిత్వాస్వైరముకారి వంశవివిన చ్ఛేదః కరుణాంవిభోః।

తతోర్జనాదభిమన్యుః । తతః పరీక్షిత్ । తతో జనమేజయః తతః క్షేమః । తతో నరవాహనః । తతశ్శతానికః । తస్మాదుదయినః । తత్రప్రభృతి ష్వవిచ్ఛిన్న సంతానేషు సింహాసనాసీనే ష్వేకోనషష్టి చక్రవర్తిషు గతేషు తద్వంశే విమలాదిత్య నామరాజ. జేగీషయాద్ద

క్షిణపథంగత్వా త్రిలోచనపల్లవ మధిక్షిప్య హారిహాయ లోకాంతర ముగమత్ తస్మిన్కాలే తస్య మహాదేవ్యంతర్వత్ని పురోహితేన సార్థం వేమునామాగ్రహార ముపగమ్య తద్వాస్తవ్యేన విష్ణుభట్టసోమ యాజినాదుపాత్ నిర్విశేష మభిరక్షితాం । సానందనం విష్ణువర్ధన మసూత ॥ తస్యకుమారస్య మానవ్యగోత్ర హారితిపుత్ర ద్విపక్షక్రమా ఖిలాని కర్మాణికారయిత్వా మావర్ధయతన్ । సచమాతా్రి విదితవృత్తాంతస్య న్నిర్గతస్య చాళుక్యగిరేరనంవాం భగవతీంగౌరీ మారాధ్య కుమార నారాయణ మాతృగణాంశ్చ సంతృప్తశ్శ్వేతాతపత్రశశంఖ పంచమహారణ కనకదండ గంగాయమునాధు నిస్వకుల క్రమాగత వినిక్షిప్తానిసానర్మదా పర్యంతం సార్ధకం త్రైలక్షం దక్షిణపథ మపాలయామాస ॥

ఇలివేటు తెలుగు శాసనము ౯౪.

విశాఖపట్టణము యిలాకా విజయనగరము సంస్థానము బాబతు వెల్లిమకుర్తి తాణాలోచేరిన పంచదార్లశివారు దోమపాలిగ్రామమునకు నుత్తరమునయున్న శ్రీధర్మలింగేశ్వర స్వామివారి ఆలయములోనున్న కల్యాణమంటపము నందలి శిలాశాసనము.

శ్లో॥ శ్రీసంవృద్ధిం చిరముఱతరాం శ్రేయసాం సంప్రపన్నా ।
శ్రీమన్నాభి సరోరుహాదుదభవద్వ్రహ్మ రజశక్తిమాన్ ।
తత్రా (స్యా) త్రిస్సమజేజనస్సభగవాన్ తన్నేత్రి తశ్చంద్రమాః
తస్మాజ్జాత సుధాకరా త్సురగణైస్సంసేవ్యమానో బుధః।
తత్పుత్రశ్చ పురూరవక్షితిపతి ర్భూపాల చూడామణిః ।

తదన్వయే జాయతి పాండుభూపస్తతో౽ర్జునో శాశ్వతరాజమం
డన స్తతో౽భిమన్యుక్షితిపాల శేఖరస్తతః పరీక్షిజ్జనమేజయశ్చ
తదన్వయే జాయతి విష్ణువర్ధనస్సంవర్ధనో రాజకులస్య సంతతి ।
శ్చళుక్యశైలాతపశాలి నందితైర్దుర్గార్చితాద్యైఃకృతవిక్రమస్తైః ।

ఆశీదింధుకులాగ్రణీర్జనపతిశ్చాళుక్య భీమేశ్వర । స్తస్యాత్మపవిత్ర
శైవపదవీవృత్తం విచిత్రంభువి తేనైకాప్పిత వైభవాత్మలు సదాచా
ళుక్యభీమేశ ఇ । త్యాఖ్యామాపదపూర్వికామిహ కుమారారామభీ
మేశ్వరఃతద్వం శేవిమలాదిత్యః ప్రాత్యపరిత్యక్తవిక్రమః । శశాసయశ
సోసాంద్రవింధ్యసింధ్వంతరాంధరాం ।

తదాత్మజో రాజనరేంద్రభూపతో భూర్యాభి షేద్రాజమహేంద్ర నాయక ।

స్తదాఖ్యయారాజ మహేంద్ర సంజ్ఞకం రమ్యప్రదం రాజితగాత్ర
మీతటే । తస్యపుత్రకులోత్తుంగ + + + +

పై శాసనము నందలి చాళుక్యుఁడగు రాజనరేంద్రుఁడు భారతములో నయితము నన్నయభట్టుతో తానుచంద్రవంశుఁడనని యిట్లు చెప్పుకొని యున్నాఁడు.

చ. హిమకరుఁదొట్టి పూర్వభరతేశ కురుప్రభుపాండుభూపతుల్
క్రమమునవంశకర్తలనఁగా మహినొప్పిన యస్మదీయ వం
శమునఁ బ్రసిద్ధులై విమలసద్గుణ శోభితులైన పాండవో
త్తముల చరిత్రనాకు సతతంబు వినంగన భీష్టమెంతయున్.

భారతము ఆదిపర్వము అ అ పద్యము ౧౪.

పై శాసన గ్రంథప్రమాణముల వలన చాళుక్యులు చంద్రవంశ క్షత్రియు లనుట కెంత మాత్రము సందియముండదు. వీరిలో ననేకు లశ్వమేధముల నొనర్చి నటుల వారల శాసనములలోఁ గలదు. దిఙ్మాత్రముగాఁ గొన్నిటి నీ క్రింద నుదాహరింతుము.

ఇంద్రవర్మ కిరాణ్ణగూరు తామ్రశాసనము

స్వస్తి శ్రీమతాం సకల భువనసంస్తూయమానమాన వ్యసగోత్రాణాం స్వామిమహాసేనక పదాబ్జధ్యానదానాణాం ... అశేషమహీభృతాశ్వమేధావభృథస్నానపవిత్రీకృతమానాం। స్వయశో విజయార్చిత త్రైలోక్యచాళుక్యానాం। కులమలంకృత్వా ... శ్రీసద్రివర్మమహారాజః॥

పొలమూరు తామ్రశాసనము

క్రతుసహస్ర యాజిహిరణ్యగర్భ ప్రసూతః ఏకాదశాశ్వమేధావభృతిస్నానవిగత జగదేన స్కః సర్వభూత పరిరక్షణచుంచుః। విద్వద్ద్విజగురు వృద్ధత పస్విజనాశ్రయో మహారాజః మాధవ వర్మ అపిచ స్వస్తి శ్రీ మతాం ... వరవరా హలాంఛనే క్షణ క్షణవ శీకృతారాతి మండలానామశ్వమేధావ భృథస్నాన పవిత్రీకృతవపుషాంచాళుక్యానాం కులములంకరిష్ణో

(శక్తివర్మప్రభుబట్టుశాసనము ౪౦౬ పుట 2 వ సం. ఆం. సా. పరిషత్పత్రిక)

కందూరువృదయ చోడమహారాజు శాసనము, జడిచర్ల.

శ్రీజయత్యావిష్కృతంవిష్ణు ర్వారాహం క్షోభితార్ణవం। ద

క్షిణోన్నత దంష్ట్రాగ్రవిశ్రాంతం భువనం వపుః ॥

శ్రీమతాంసకల భువనసంస్తూయమాన మానవ్యసగోత్రాణాం హారితిపుత్రాణాం కౌశికివరప్రసాద లబ్ధరాజ్యానాం సప్తలోక మాతృభిస్సప్తమాతృభి ర్వర్థితానాం కార్తికేయ పరిరక్షణ ప్రాప్త కల్యాణ పరంపరాణాం భగవన్నారాయణ ప్రసాద సమాసాదిత వరాహలాంఛన క్షణక్షణ వశీకృతాశేష మహీంభృతా చలుక్యానాంకుల మలంకరిష్ణో రశ్వమేధావ భృధస్నాన పవిత్రీకృతగాత్రస్య శ్రీపులకేశివల్లభ మహారాజస్య ప్రియతనయః కీర్తివర్మ శ్రీ పృథ్వీవల్లభ మహారాజః । తస్యాత్మజః సత్యాశ్రయ శ్రీపృథ్వీవల్లభ మహారాజ పరమేశ్వర స్తస్య ప్రియతనయః విక్రమాదిత్య భట్టారక స్తస్యాత్మజః విజయాదిత్య శ్రీ పృథ్వీవల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర భట్టారక స్యాజ్ఞయా భట్టపదేశా నాచార్యస్వామినా షట్త్రింశదుత్తరే షట్ఛతె శకవర్ష వర్తమాన విజయరాజ్య సంవత్సరేషు ద్వాదశవర్తమాన వైశాఖ శుక్ల త్రయోదశ్యామియం ప్రాకారే బంధకృతమితి ।

ఇలివేటిశాసనములు ౨౩

గుంటూరు జిల్లా బాపట్లతాలూకలోఁ జేరిన శిరిపూడితామ్రశాసనమునందు సత్యాశ్రయ వల్లభేంద్రుఁడను చాళుక్యుఁడశ్వమేధములొనరించి నటుల వేలశాసనములు గలవు. దృష్టాంతమునకై ఒకటిమాత్ర ముదహరింతుము.

స్వస్తి శ్రీమతాం..................అశ్వమేధావభృధస్నాన పవిత్రీకృతవపుషాం చాళుక్యానాంకుల మలంకరిష్ణుసత్యాశ్రయవల్లభేంద్ర తద్భ్రాతాకుబ్జ విష్ణువర్ధనః తత్సుతోజయసింహ ।

సనము. నెల్లూరిమండలములోని కావలిలోఁగను పించుట వలనను ఇంక నితర విశ్వసనీయసంబంధ బాంధవ్యముల వలనను జగనొబ్బగండ కామయదేవ చోడమహారాజే తప్పక వేమారెడ్డి పూర్వుఁడగు కామభూపాలుఁడని చరిత్రకారులు భావించిరి. ఈవంశము మూలపురుషుఁడగు ప్రోలరాజుగూడ విక్రమసింహపురమను నామాంతరముగల నెల్లూరి పురాధ్యక్షుఁడగు తుమ్మూరఘట్టుని పుత్రికయగు అనంతాంబికను బెండ్లాడినటులఁ గలదు. ప్రోలరెడ్డి అద్దంకిఁబాలించు కాలమున విక్రమసింహపురి (నెల్లూరు) ని సూర్యవంశజులును మనుమసిద్ధి సంబంధులునగు చోళులు పాలించుచుండిరి. గావున అనంతాంబిక చోళులయింటి యాఁడుపడుచనుటకు సంశయము లేదు. కావున రెడ్లకు సూర్యవంశజులగు చోళులకు సంబంధమున్నదను మాటసత్యమని చరిత్రాధారములలో సిద్ధాంతమైనది. ఇంతియేఁగాదు.

శ్లో॥ శచీవశక్రస్య శివేవశంభోః పద్మేవసాపద్మవిలోచనస్య ।
వేమాంబికా చోళకులేందు భీమభూపాత్మజా భూన్మహిశస్యజాయా
శ్రీవేమభూమీశ్వర వీరభద్రభూనాథ దొడ్డక్షితిపాన్నభూపాః ।
అల్లాడశౌరేరభవన్కుమారాస్తస్యాయథా పంక్తిరథస్య పుత్రాః ॥

కోరుమల్లి శాసనము

అను శాసనభాగము వలన భక్తీశ్వర చోడనృపాలుని పుత్రుఁడగు భీమభూపాలుఁడు తన పుత్రియగు వేమాంబికను

అల్లాడరెడ్డి గొనంగి పాణిగ్రహణము గావించినటులఁ దెలియుచున్నది. యీయంశమునే శివలీలా విలాస గ్రంథకర్తయగు నిశ్శంక కొమ్మనామాత్యుఁడు గూడ యీక్రింది విధముగఁ జెప్పియున్నాఁడు.

మ.. ధరఁ బ్రసిద్ధి యమ్మహీరమణుఁ డొప్పం జోళబత్తి క్షితీ
శ్వరసూనుండగు భీమలింగ మనుజేంద్రశ్రేష్ఠు సత్పుత్రి భా
స్వర కారుణ్య దశాజనావన విధాసంధాత్రి వేమాంబికన్
వరియించె న్నతి భక్తి గౌరవధృఢవ్యాపార నిత్యాంబికన్.

శివలీలావిలాసము.

మ.. అనవేమక్షితిపాలు పౌత్రియగు వేమాంబామహాదేవికిన్
ఘనుఁడయ్యల్లడ భూమిపాలునకు సంగ్రామస్థలీ గాండివుల్
తనయుల్ వేమవిభుండు వీరవసుధాధ్యక్షుండు దొడ్డప్రభుం
డును నన్నయ్యయును బాహావిక్రమ కళాటోపప్రతాపోన్నతుల్.

కాశీఖండము.

అనవేమభూపాలుని పౌత్రియగు వేమాంబచోళ బత్తి రాజకుమారుఁడగు భీమలింగచోడుని పుత్రికయని శివలీలా విలాస కాశీఖండములు దెలుపుచుఁ బూర్వాంశమును స్థాపించుచున్నవి. చోళవంశజయగు వేమాంబిక అనవేమారెడ్డి దౌహిత్రియగుట వలన భీమయ లింగచోడుని భార్య అనవేమునికి బుత్రికయయ్యె నిట్లు భీమయ లింగచోడుని మామయగు అనవేమారెడ్డికి వియ్యంకుఁడగు చోళబత్తి సూర్యవంశ క్షత్రియుఁ డనుటకు నీక్రింద బ్రమాణములుదాహరించుచున్నారము.

ఇట్టిసత్క్షత్రియులును చంద్రవంశీయులునగు చాళుక్యులలోఁ జేరిన రెండవవిజయాదిత్యుని తనయుఁడగు కలివిష్ణువర్ధనునకు రాష్ట్రకూటులలో మూఁడవవాఁడగు గోవిందరాజు తనపుత్రియగు సుశీలమహాదేవినిచ్చి వివాహము నొనరించినటులఁ జరిత్రలయందుఁ జెప్పియుండుటచేఁ జాళుక్యులకు రాష్ట్రకూటులకును బూర్వ బాంధవ్యముండె ననుట స్పష్టము రాష్ట్రకూటులే రెడ్లనియిదివర కే నిర్ణయించుకొని యుంటిమి దీనిచేఁ బూర్వపురెడ్లకు చంద్రవంశజులగు చాళుక్యులకు బాంధవ్యమున్నటులఁ దెలిసినది. రాష్ట్రకూటులు ప్రభుత్వ దశఁగోల్పోయి సామాన్య స్థితికివచ్చి పౌరులలోఁ బ్రాముఖ్యము నొందిరి. కావుననే రాజకీయవ్యవహారములలో చాళుక్యులు రాష్ట్రకూటులతోఁ బ్రసక్తము గాంచినటులఁ గలదు చాళుక్యులఁ దఱుగఁ బోక సూర్యవంశ క్షత్రియులగు చోళరాజులతోఁ గూడ బాంధవ్యము చేసిరి పూర్వచాళుక్యులలోని విమలాదిత్యుఁడు చోళుఁడగు రాజేంద్రచోళుని సోదరియగుకుండవాదేవిని బెండ్లియాడెను చాళుక్యుఁడగు రాజరాజు చోళకన్యయు తన మేనమామ పుత్రికయునగు అమ్మంగదేవినిఁబరిణయ మయ్యెను కులోత్తుంగ చోళుఁడను చాళుక్యరాజు చోళుఁడగు రాజేంద్రచోడుని పుత్రికయగు మధురాంతకిని బెండ్లాడెను తరువాత చాళుక్యవంశ మించు మించుగాఁ చోళవంశము గా మారెను. ఇందువలనఁ దేలునది సూర్యవంశజులును కాశ్యపగోత్రులునగు చోళులకు జంద్ర వంశజులును మానవ్యసగోత్రులునగుచాళుక్యులకు బాంధవ్యములు గలవనియుఁ జాళుక్యులు చోళులు

గా మారిరనియు విశ్వసింపవలయునని యిటులనే రాష్ట్రకూటులు (రెడ్డివీరులు) చాళుక్యులలోఁ గలయుటయేగాక సూర్యవంశజులగు చోళులతోఁ గూడ సంబంధ బాంధవ్యములు చేసిరనియు బాంధవ్యబలముచే గొందఱు చోళులమనికూడ వ్యవహరించు కొనిరనియు నిశ్చయించుకొనుటకు నాధారములు కానవచ్చుచున్నవి* పదియవ శతాబ్దారంభమునుండి రాష్ట్రకూటులు రెడ్డివారనియే వ్యవహరింపఁ బడుచువచ్చిరి అభినవభట్టబాణ విరచిత "వేమభూపాలీయము"ను నొక సంస్కృత గద్య కావ్యము కొండవీటిని బరిపాలించిన అనవేమారెడ్డి కంకితముగా వ్రాసెను. అందు వేమారెడ్డి పూర్వుఁడగు కామభూపాలుఁడభివర్ణింపఁబడెను.

రెడ్లకు గనొబ్బగంటె బిరుదుముంట వలనను ఆకాలమునకుసరిపడి యితఁడేయని విశ్వసింపఁదగిన కామయచోడుని శా

---

* రాష్ట్రకూటులకు రట్టడియను పేరున్నట్లు చరిత్రజ్ఞులెఱుఁగనిది కాదు. రట్టడియను ఉపనామము రెడ్డివారికి సహితము పూర్వమునుండు బడె. రెడ్డివారు రాష్ట్రకూటులు సూర్యవంశజులని గుర్తింపవచ్చును, రెడ్డిపదమునకు బదులు నామాంతమున రట్టడిపదము వాడిగనుటకు. స్వస్తి శ్రీకులోత్తుంగ చోడదేవర విజయ రాజ్యసంవత్సరము ౧౫ శ్రాహి మీనమాస శుద్ధపక్షము నాణ్డ చూడగంగ దేవని..........మధ్యాహ్న..........సంది గా నిచ్చితిమిదీనికి ముందు మార్గము దప్పితిమని గొంగకరాజు నానదివ్వెత్తప్పిన శ్రీభీమేశ్వర మహాదేవర యూనదీనికి సాక్షికరప్పున విట్టపరట్టడియు మాంవిణిడి మేడపునాయకుని కొడుకు నారాయణుండును బొడ్డనపూడి కామిరెట్టి ...ము..........రట్టడి సోమప్రోలినాయుండు

శా. శ్రీమత్కౌస్తుభరత్నభూషణరుచి శ్రీరమ్యవక్షస్స్థలుం
డామందారలతాంతదామనవదివ్యామోద పాదాబ్జజా
తామేయామరసింధు వారిశ్రిత పూతాసర్వలోకుండునా
నాముల్లోక విభుండు చక్రిగల దైక్యవ్యాప్తిదానాఢ్యుఁడై.

ఉ. ఆతతి దాల్పు నాభిలలితాబ్జమునందుదయించె బ్రహ్మసం
ప్రీతిగ నా విరించికి మరీచి జనించె మరీచి కశ్యపా
ఖ్యాతుడు బుట్టె కస్యపుడు కస్యపసంయమికుద్భవించె లో
కాతతరమ్యమూర్తి కమలాప్తుడు సూర్యుడు వంశకర్తయై.

మ. ఘనుడా సూర్యున కన్వయద్విజుడనంగా రాజధర్మంబతా.
దనుపైకల్పిత రాజయోగమున నుండెం గాను వైవస్వతుం.
డనఘుండాతని కుద్భవించె మను వుద్యద్దండశాస్త్రీరత.
త్వనిజాచార సమస్తధర్మనయశాస్త్రప్రౌఢికాచార్యుడై.

ఇట్టి మనువంశంబున నిక్ష్వాకుండు బుట్టె నిక్ష్వాకు
వంశంబునఁ గాకుత్స్థుండు బుట్టె నాతనికి బృథివితన పేరన్ గొం
డిచన పృథుండు బుట్టె పృథువంశంబున మాంధాత బుట్టె మాం
ధాత వంశంబున బురుకుత్సుండు బుట్టె బురుకుత్సుని వంశంబున
సాగరంబు దన పేరం జేసిన సగరుండు బుట్టె, సగరవంశంబు
న దిలీపుడు బుట్టె దిలీపవంశంబున నతీతానాగత వంశకర్త
యైన రఘువు బుట్టె రఘువంశంబున నారాయణావతారుం
డైన శ్రీరాముండు బుట్టె శ్రీరామవంశంబున నలచక్ర
వర్తి బుట్టె నలునికిఁ బుండరీకుండు బుట్టె బుండరీకుని వంశంబు
న నాదిరాజుల ..కడంక...ప్రబధితుండ కరికాలచోడ చక్ర
వర్తి బుట్టె భానువంశంబు కరికాలవంశంబునాన్ బేరుకొనిచతు
స్సాగరపర్యంతమహీచక్రంబు ...వాలి...వాల...పాలించె

క. అట్టి కిరికాలన్నృపతికిఁ బుట్టెను మహిమాను డోదుభవి యతనికిఁ దా
బుట్టిరి కిరికాలుఁడు సిరి, గట్టనుగులు దొండమానుఘునదశవర్మల్.

క. అకిరికాలనరేంద్ర ప్రాకటవంశమునఁ బుట్టె భాస్కరకుల రత్నాకర
చంద్రుఁడు రిపుచయ, భీకరుఁడ ధకుండు చోడబిజ్జన బిరుదై.

క. పల్లవులతో ఘనబిజ్జన, బ్రల్లదమున వచ్చు పాము బట్టినగనియా, తల్లజుఁడి
చ్చెగుణాంకము గొల్లభిగొని జనులుగండ గోపాలుడనన్.

క. దండిపదాంబుజగండర, గండరగండండు వీరఘని బిజ్జనయున్
దండిగఁబదిముప్పరవోగి, గండండ్లను దానునిలిపెగటకములోనన్

చ. బిరుదునుగొన్న యాతెలుగు బిజ్జనమన్మడు మల్లిదేవుడ
చ్చెరువగుచున్న పొత్తపియచెన్నగు వీడును ప్రాలిపాకనా
డిగాపది యొక్కవేయి జనమేలుచుఁ బల్లవుదండుఁ గెల్చి త
త్పరిపర కుంభిపాక్తికవితాతతిఁ బుచ్చెనిజాసి పుత్రికన్.

చ. అతనికిఁ బుట్టిరొప్పమధురాంతక పొత్తపిచోడ సిద్ధభూ
పతియును మల్లిదేవుడును బాహుపరాక్రమ విక్రమక్రముల్
నతనరనాథ పాలకదన స్థిరపాదసరోజ వైభవా
వితతసముద్రకాంచి పరివేష్టిత భూపరి రక్షణక్రముల్.

క. ధరపొత్తపి సిద్ధనరే, శ్వరునికి నుదయించి భూమిసన నేలరి స
చ్చరితులు పొత్తపి సోమే, శ్వరదేవుడు మల్లిదేవవసుధాధిపుడున్

ఉ. భూపతిలీపుఁడై పరగుపొత్తపిసిద్ధని తమ్ముమల్లభూ
శ్రీపతికిన్ సమస్తజగతీపతికిన్ సుతులుద్భవించిరం
శాపరిపూర్ణకీర్తులు భుజాబలవంతులు సైనతోంటియు
యొత్తపిలిసిద్ధియున్ గుణసముద్రగుణాండగు మల్లిదేవుడున్

క. అపొత్తపి సోమేశ్వర, భూపతికిన్ దమ్మువల్లభూపాలునకై
యోపిలిసిద్ధికిఁ దమ్ముఁడు, దీపితసితకీర్తి మల్లిదేవుడు వరగన్.

“శ్లో॥ సూర్యోయస్యకులేశ్వరో గుణనిధి శ్రీచోళబల్లుఃపితా ।
సంత్రాణాంశరణార్థినాం సదవనం షట్కాలమీశార్చనం ।
కించావారితమన్నదానసుఖలేనిత్యప్రజాంభూభుజాం ।
ధన్యోయంచిరమన్నదేవనృపతిర్జాగర్త్యజయ్యఃపరైః ॥”

ప్రసంగరత్నావళి.

శాసనమునందలి యన్న దేవుఁడు కూడ సూర్యవంశజుఁడని యీక్రిందనుదహరించు భీమఖండ పద్యము వలనఁ దెలియుచున్నది.

“ఉ. భానుమత్కుల వీరభద్రాన్న దేవేంద్ర గర్వసంరంభంబుగట్టిపెట్టి

భీమఖండము.

ఇందుచేత సూర్యవంశజులును కాస్యప గోత్రులునగు చోళులకు రెడ్డివీరులకుఁ బండ్రెండవ శతాబ్దమునుండి సంబంధ భాంధవ్యములు ధారాళముగ గలవని స్పష్టపడినది.

చోళులలో బల్లీశ్వరుఁడన్నమదేవుఁడే గాక సనేకులు శాసనములందును గ్రంథములందు సూర్యవంశజులమనియె వ్రాసికొనియున్నారు. వానిలోఁ గొన్నిటిని చదువరులకుఁ దెలియుటకై నీక్రింద నుదహరింతుము.

చోడవంశ సంభవుఁడు కవి శిఖామణియునగు నన్నె చోడుఁడు తాను సూర్య వంశమునఁ జనియించితిననియుఁ గాశ్యపగోత్రుఁడననియు తన తల్లియగు శ్రీసతి హైహాయ (కాల

చుర్య) వంశమున జన్మించెనని కుమార సంభవమున జెప్పికొనెను.

౹౹సీ. కుతలంబు నడుకొనఁ గొలకొండగానిల్పి
శరనిధి గ్రొచ్చిరి సగర సతులు
మిన్నులపై బారుచున్న యేరిలఁ దెచ్చి
వారాశి నించె భగీరథుండు
గోత్రాచలము తెత్తికొని వచ్చి కడచన్న
రత్నాకరము గట్టె రాఘువుండు
జలధమహీసతి మొలనూలు గాఁ జుట్టి
పాలించెఁగరి కాలచోడవిభుఁడు

వరుసనిట్లు సూర్యవంశాధిపతులంబు
నిధియుమేరగాఁగ నిఖిల జగము
నేలిచనిన వారి కెన వచ్చు సుశ్లాఘు
ధనుఁడు నన్నె చోడజనవిభుండు,

చ. అరినరపాలమౌళి దళితాంఘ్రియుగుండయి పాకనాటి యుం
డిరువది యొక్క వేయిటి కధీశుఁడు నాజను చోడ బల్లికి
స్థిరతర కీర్తి విక్రమహీక్షితిలకంబును హైహయాన్వయాం
బరశశిశేఖరుఁడైన గుణభాసిని శ్రీసతికిద్దనూజుఁడన్.

క. పాత్రుఁడన సద్యశ కాశ్యప, గోత్రుఁడ సచ్చరితనుభయకులశుద్ధుండన్
మిత్రాన్వయ శేఖరుఁడ ప, విత్రీకృతదేహుఁడను వివిధయజ్ఞములన్.

కుమార సంభవము అవతరణిక.

కమ్మనాటిలోని కొణిదెనయందలి యోపిలిసిద్ధిన దేవ మహారాజుల శాసనము.

టిలోని గుండియపూడి, నిజరాజ ధానియైన కొట్టియదొన శ్రీ బల్లేశ్వర
మహాదేవరకు ఆచంద్రార్కముగా దేవ భోగమునకు నిచ్చితిమి.

ఉ. అంబుజనాభునాభి నుదయంబయి వేధ మరీచిఁ గాంచెలో
కంబులకెల్ల పూజ్యుఁడగు కశ్యపుఁ డాతనికిన్ జనించె వి
శ్వంబు వెలుంగఁజేయ గదివాకరుఁ డమ్మనికుద్భవించె వా
నిం బొగడం జతుశ్శ్రుతులు నేరకయున్న వినాకు శక్యమే.

కం. అతనికి సకలలోక, ఖ్యాతుఁడు మనువుద్భవించి యనవద్యమతిస్
చాతుర్వర్ణ్యస్థితిర, క్షాతత్పరవృత్తిఁ బరగె సర్వోత్తరుఁడై.

శా. లోకాలోకతటీ విహార కలనాలోలద్య శస్సింహుఁడై
స్తోకాపాదిత పుణ్యమూర్తి మనుపుత్రుం డాక్రమ క్రీడయై
నేకచ్ఛత్రముగాఁగ భూమివల యంబెల్లన్ బ్రకాశించెని
క్ష్వాకుండ ప్రతిమాన దానమహిమా కల్పజ్ఞలాకారుఁడై.

కం. ఆయిక్ష్వాకుకులంబున, సాయంతన సప్తజిహ్వా సాదృశ్యశ్రీ
స్ఫాయత్ప్రతాపనిధి నా, రాయణ నిభపుణ్యమూర్తి రఘువుదయించెన్.

* * * *

మ. మునిలోకంబు ప్రశంససేయ జగముల్ మోదంబు వొందంగదు
ర్జనతా నిగ్రహతత్పరాత్ముఁడగుచున్ సద్వృత్తి సంరక్షణం
బునరాగిల్లుచు నేలె రామనృపుఁడీ భూచక్రమున్ దత్కాలం
బునరాజన్యు లనేకులిద్ధరణిఁ బెంపున్ బొందిపాలించినన్.

కం. పిదపఁగరికాలచోళుం డుదయంబయి జలధిపరిమితోర్వీవలయం
బుఁదనకుఁ బంట పొలమ్ముగ నెదురెందును లేక పేర్మియై సకంబెసగన్.

ఇటులనె రెట్టమతము కామాందకము మొదలగు నేక
ప్రబంధములయందును శాసనములందును చోళులు సూర్యవంశ

క్షత్రియులని చెప్పం బడినది గ్రంథ విస్తర భీతినవి యెల్లనిట నుదాహరింపమానితిమి.

ఈ నిదర్శనములవలనఁ జోళరాజులు యజ్ఞయాగాదు లాచరించిన సూర్యవంశ క్షత్రియ శిఖామణులనియు గాలచు ర్యులనఁబడు హైహాయులతో సంబంధ బాంధవ్యములుగలవా రని స్పష్టమైనది. ఇట్టిచోళవంశ సంభవుండగు చోళబత్తితో రెడ్డివారు సంబంధమునెరిపిరి కాన చోళులకు బాంధవులగు హైహాయులకు సయితము రెడ్డివారు సంబంధులని విశ్వసింప వచ్చును.

ఎటులఁజూచిన రెడ్డివారలన్ని తెగల క్షత్రియోత్తము లతోడను సంబంధములు చేసినట్లు తెలియును.

శ్లో॥ పౌత్రీంకాటయ వేమయక్షితిపతేః పుత్రీంచకాటప్రభోః।
దౌహిత్రీంచతురర్థ వీంహారి హరగోణపతేశ్శ్రితుః।
తన్నామ్నావిది తాహ్వాగూం హరిహరాంబా చారుమగ్రాహాయ
త్సోణౌవేమహీశమల్లనృపతిస్సామ్రాజ్యలక్ష్మీసమం॥

కొరుమల్లి తామ్రశాసనము.

ప్రాచ్యలిఖిత పుస్తకాలయమునందలి వ్రాతప్రతుల నుండి యీశాసనభాగము వ్రాసితిమి. ఈశ్లోకము "పౌత్రీం కాటయ వేమయక్షితిపతేః పుత్రీంచకాటప్రభో" అనియుం

చ. పరగినమల్లిదేవ నరపాలుడు పొత్తపిచోడవంశ శే
ఖరుడిన వంశకర్త యనగాగడువాలివిరోధి రాజసం
హారుణుడై తొంటితాతల క్రియన్ దగపొత్తపిరాజధానిగా
ధరసకలంబు నేలె విదితంబగు బాహుపరాక్రమంబునన్.

క. ఆమల్లిదేవునకు కుల భామాతిలకంబు పుణ్యభామిని గౌరీ
శ్రీమహాదేవికిబుట్టెం ద, పోమహిమఫలమ్ము దానపొడవై నగతిన్.

క. ఇనుడుదయమైనయట్టుల, మనువుదయంబైనయట్లు మతిరఘురాముల్
జనియించినట్లు కులవ, ర్ధనుడోపిలిసిద్ధివిభుడు దానుదయించెన్.

మ. కరికాలోత్తము చోడవంశమున దా గౌరీ మహాదేవికిన్
సురభుల్ కల్పమహీజముల్ సురనది * * * మణుల్
వగనేకాకృతి బుట్టెనోయనగా * * * * * *

ఉ. ఓపిలి సిద్ధిబల్లపరమోన్నత చెంకణచక్రవర్తి నా
జ్ఞాపరిరక్షితాఖిలదిశావలయుండు ఘనదానకీర్తి లీ
లాపరిపూర్ణరమ్య శుభలక్షణమూర్తి జయంతుడశ్వశి
క్షాపురుహూతు పేరుకొనగా జనుచోడకులైకభూషణుఁ

మ. సకలాధీశన తోత్తమాంగపర భూషారమ్యపాదాబ్జహా
టకనారాయణ భానువంశ నృపచూడారత్న సిద్ధిప్రబం
ధుకవీంద్రద్విజ రక్షుగాస్యపసగోత్రున్ బాశక ప్రావతమి
త్రకుమారోపిలసిద్ధి జెప్పదగును: ద్వ్యగ్గండగోపాలునిన్

చ. తనసజన్మా త్రియంతవి తతంబుగనోపిలిసిద్ధపిన్నసి
ద్ధనకుననుంగుదమ్ముడు ప్రతాపమునన్ సనికమ్ము నాడు సే
కొనిగ పత్యధీశుదయగూడి తదాజ్ఞవహించి యేలెపా
వనమగు నారు వేలుననవద్య పరాక్రమ విక్రమంబునన్

ప. ఇక్షేలిసప్తసంతానాబులు దేవబ్రాహ్మణవృత్తులు సమస్తధర్మంబులు పరిపాలించి స్వచరణ సరోరుహవిహిత విలోచన ప్రముఖాఖిల పృథివీశ్వర కారితకావేరీ తీరకరికాల రత్నప్రదీ పాహిత కుమారగజాంకుశ ఉఱయూరి పురవరాధీశ్వర సూర్యవంశోద్భవ కాశ్యపసగోత్ర జగనొబ్బగండ కీర్తి నారాయణ ...సమస్తప్రశస్తసహితం...శ్రీమన్మహా మండలేశ్వర మోపిలిసిద్ధనదేవచోడమహారాజులు స్వస్తి శ్రీశకవర్షంబులు ౧౧౪౬ అగుతారణ నామసంవత్సర కార్తీకశు ౧౧ శుక్రవారము. కమ్మనాటిలో నిజ రాజధానియైన కొట్టియదొన శ్రీశంకరమహాదేవరకు గణపతిదేవ మహారాజులకు ధర్మముగా హావిర్బలి యర్చనలకు అంగరంగ భోగాదులకు నంబులమోగడచెర్వు దేవభోగమాచంద్రార్కము స్వీకార పరిహారముగా నిచ్చితిమి మంగళము|| స్వదత్తాం||

కొణిదెనయందున్న శ్రీశంకరస్వామిదేవాలయము బహిర్ద్వారము యొక్క సోపానములకు దూర్పున శేషాహిని చెక్కబడిన రాయితూర్పుదక్షిణము రెండు ప్రక్కల వ్రాసియున్న శాసనము.

ఛ. త్రిభువన గీతకీర్తి నరదేవశిఖామణి కామధారుణీ
ప్రభుతనయుండు మండలికభర్గుడు భర్గపదాబ్జషట్పదుం
డభినవరామడర్యమ కులాగ్రణి గుండియపూడిభక్తితోన్
త్రిభువనమల్లదేవుడు ప్రతిష్ఠితశంభునకిచ్చెభక్తితోన్

స్వస్తి చరణ సరోరుహవన విహిత విలోచన త్రిలోచ ప్రముఖాఖిల పృథ్వీశ్వర కారితకావేరీ తీరకరికాలకులరత్న ప్రదీపాహిత కుమారగజాంకుశ శ్రీమన్మహా మండలేశ్వర త్రిభువన మల్లదేవ చోడమహారాజులు. శక వర్షంబులు ౧౦౬౯ అగునేటి విషువ సంక్రాంతి నిమిత్తమున కమ్మనా

లోత్తుంగచోడునిపుత్రియగు రాజసుందరినిం బెండ్లాడ ననంత వర్మ జనించెను దీనిచేఁ గళింగులకుఁ జోళులకు సంబంధమున్నటుల స్థిరపడును, శేటవిజయాదిత్యుఁడను చాళుక్య రాజపుత్రుఁడగు సత్యాశ్రయుఁడు గాంగవంశజురాలగు గౌరీదేవినిం బరిణయమయ్యెను.. పల్లికిల్లివానుఁడను చోళరాజు నాగజాతికన్యను బెండ్లాడినట్టుల మణిమేఖలయను ద్రవిడకావ్యమున గలదు. చాళుక్యుఁడగు జయసింహుఁడు కాంచీపురిపాలించు పల్లవుఁడగు రాజుపుత్రిని బెండ్లాడ విజయాదిత్యుఁడు జనించెను దీని వలన చంద్రవంశజ చాళుక్యులకుఁ బల్లవులకు సంబంధబాంధవ్యములుండెననుట స్పష్టము. నాల్గవ విష్ణువర్ధనుని కుమారుఁడగు రెండవ విజయాదిత్యుఁడు కాలచుర్యవంశజుఁడగు త్రిపురాధశ్వరుని పుత్రినిం బెండ్లాడెను. దీనవలనఁ జాళుక్యులకుఁ గాలచుర్యులనబడు హైహయులకు సంబంధ బాంధవ్యములున్నవి నిక్కము. కాకతి ప్రతాపరుద్రుఁడు సూర్యవంశజులమని శాసనములందుఁ జెప్పుకొనిన కందూరుచోళుల యాదుపడుచగు పద్మావతినిఁ బెండ్లాడెను. ఇందువలన కాకతీయులకుఁ జోళులకు సంబంధమున్నదను మాట సత్యము. కాకతీయులకు జోళులకు మూల పురుషులు కరికాల దుర్జయులగుట చేత గాకతీయులు సయుక్రమము చోళులని నచించుటకవకాశము చిక్కుచున్నది.

కాకతీయుల పూర్వులు కరికాలుఁడు. దుర్జయుఁడనుటకును. కాకతీయులు సూర్యవంశ క్షత్రియులనుటకు నాధారములు నిక్రింద వ్రాయుచున్నాము.

ఈ ప్రమాణములచే చంద్రవంశ క్షత్రియులగు విద్యానగరరాజులతో రెడ్డివీరులు సంబంధ బాంధవ్యములను సలిపిరనుట నిర్వివాదాంశము. ఇంతయేల? పల్లవులకు జాళుక్యలకు గళింగులకు రెడ్లకు జోళులకు నాగులకు సంబంధ బాంధవ్యములున్నటుల చరిత్రమునుండి ఋజువు చేయగలుగుదుమేని రెడ్డి వారలీ యున్ని శాఖలతోఁ గలసిన వారనియు నొక శాఖతో నొక శాఖ కలసియే యున్నవనియు సువ్యక్తమగును.

సత్యాశ్రయుని కుమారుడు. విక్రమాదిత్యుడు చాళుక్యుడితడు సూర్యవంశ చోడ రాజుల పుత్రి విజయ దేవిని బెండ్లాడెను. కులోత్తుంగ చోడుని సామంతుడును అత్రేయసగోత్రుడును నాగవంశీయుడును సిద్ధిరాజు కుమారుడునగు సిద్ధిరాజుసోదరి పచ్చలాదేవినిఁ జోళవంశీయుడగు మనుమసిద్ధి పెండ్లాడెను! నాగవంశీయుడైన సిద్ధిరాజు ఒరయూరి చోళుడగు శూరాళ్వారు కత్తి దేవరాజు పుత్రియగు ఇమ్మడిశ్రీయాం దేవినిఁ బెండ్లాడినటుల గూడూరి సీమలోని రెడ్డి పాలెము పాండు రంగాలయము సంపలి శాసనములోఁ గలదు. ఇందువలన నాగరాజులకుఁ జోళులకు సంబంధబాంధవ్యములు గలవనుట నిక్కము. కళింగరాజగు రాజరాజు చోడగంగుకు

శివదేవ మహాముని శాసనము

అస్తి స్వస్తిమతీ తనుర్భగవతో దేవస్యతి స్యస్ఫుర న్నాభీపంకజ సంభవస్య భుజతో యుత్కేచ యాజిజ్ఞరే। తేషాంతర్గ్మరీచి సంతతిభుజో యే సర్గయః క్షత్రియా స్తేషామస్తి సలంక లంకరహితం శ్రీకాకతీభూ భుజాం॥

గుంటూరుజిల్లా మంగళగిరితాలూకా మల్కాపురము శాసనము

కాకతీయ రుద్రమ దేవి వీరభద్ర రాజను చాళుక్యునిం బెండ్లాడినట్లుల జుత్తిగ శిలాశాసనములో గలదని మామిత్రులగు మల్లంపల్లి సోమశేఖర శర్మగారు వచించుచున్నారు. ఈ రుద్రమ దేవి పుత్రియగు ముమ్మడమ్మను చాళుక్యభీమ రాజు బెండ్లాడెను. ఇందు వలనఁ గాకతీయులకుఁ జాళుక్యులతో సంబంధ బాంధవ్యములున్నట్లుల సువ్యక్తమగుచున్నది. కాకతీయులనినామాంతరముగల చోళులలో నొక శాఖవారు గలరని యింతకుఁ బూర్వమే వ్రాసియున్నాము. అట్టి కాకతీయ వంశసంజాతుఁడగు మల్యాలగుండ దండాధీశ్వరుఁడు గోనబుద్ధారెడ్డి కూతురగు కుప్పాంబికను బెండ్లాడెనని బూదపూరు శాసనమునందు నితర శాసనములం దుండుటచేఁ గాకతీయులకు రెడ్డివారితో సంబంధ బాంధవ్యములున్నట్లు నిశ్చయము.

పూర్వోక్తములగు క్షత్రియ కుటుంబము లన్నియు రెడ్డివారితో సంబంధ బాంధవ్యములు గావించిన విధములు

ప్రత్యేకప్రకరణమున నిరూపించ దలంచుటచే నిట నా ప్రశంసను వదలితిమి.

రెడ్డిశబ్దము రాష్ట్రకూట శబ్దభవమని తెలపియుంటిమి. సంస్కృతపదమగు రాట్ శబ్దము తొలుత రడ్డియై యావల రెడ్డియైనటులఁ గూడా పరిశోధకులూహించుచున్నారు. రాష్ట్రకూటులు వరిపాలకులై యుండు నప్పుడు జనులువారలను రడ్డులని వ్యవహరించిరి రడ్డుల ధర్మము పరిపాలనము గావున నది రడ్డికమని పేరు బడెను. త్రిభువన మల్లచక్రవర్తి శ్రీమత్పెరమడి దేవర శాసనమున "బెజవాడ రడ్డికంబుదయచేసెనని గలదు" శకవర్షంబులు ౧౧౭౪ నాటి విష్ణువర్ధన మహారాజులగు ఉపేంద్రదేవ చక్రవర్తి శాసనములో సంద్రము వాడ అలవరమను గ్రామముల రడ్డికము అష్టభోగ సర్వసంపదలతో గూడ రేపటిని వేద్యమునకు నిచ్చిరి. అని గలదు చావులూరి సోమేశ్వరాలయము నందలి శాసనములలో రెడ్డిపద మీ క్రింది విధముగ బరిపాలకుఁడని వాడఁబడినది.

"స్వస్తి శకవర్షంబులు ౧౦౦౪ అగునేటి విషువసంక్రాంతినిమిత్తమున శ్రీమన్మహా మండలేశ్వరవెల నాటి రాజేంద్ర చోడరాజునకు యీయని కంద్రడికవాటిలోని కురంగటికి వెల నాటిలోని దామలూరికి రెడ్డియైనవై తమ నాయకుని కులాంగన.

పైనుదహరించిన శాసనములలోని రడ్డికము దాని రూపాంతరములగు రడ్డికము రెడ్డికములు రెడ్డివారి జాతీయ

ధర్మమగు పరిపాలన మనునర్థమున నుపయోగింపఁబడినవి. అనగా రెడ్డియను పదము పరిపాలకుఁడను నర్థమునం దుప యోగింపఁబడినది. ఇట్టి పదప్రయోగములుగల శాసనములు పెక్కులుగలవు. గాని దిఙ్మాత్రముగా నుదాహరించినారము.

రెడ్డి వీరులుతమ రాష్ట్రకూట సామ్రాజ్య విజృంభణము తగ్గిన పిదప సామంతులుగా సేనానాయకులుగా నుండినను పరి పాలనచిహ్నమగు రెడ్డిపదముతోఁ దమ జాతీయతఁ దెలుపుకొ నుచుఁ బెక్కు దేవస్థానములకు దాన ధర్మములు గావించి యు న్నారు. పదునొకండవ శతాబ్దమునందు సామంతులుగా సేనా నాయకులుగా నున్న రెడ్డి వీరులు ధర్మములు విశేషముగాఁ గావించి శాసనములు స్థాపించిరి గాని ధర్మఫలము తము పరి పాలకునకుఁ జెందునటులఁ జెప్పుకొనవలసిన వారగుటచేఁ దమ జాతులను విశేషించి చెప్పుకొనక పోయిరి. శాలివాహనశ కము ౧౧౧౦ లోఁ పెనుంగోటచెందరడ్డి కామసరడ్డి యను వారలు ౧౦౫౮ లో రాజేంద్రచోడరాజు ముడిసరి ఇలిందవా డసూరపరడ్డి ౧౧౩౮ శకములో కాకతీయ రాజ్యసమర్థుఁడైన రేచర్ల రుద్రరడ్డిలోనగు రెడ్డి వీరుల శాసనము లాంధ్రదేశము నందుఁ గానఁబడుచున్నవి. కాని వారల స్వతంత్రజీవనులై యుం డుటచేఁ గాబోలు తమ కులములు వృత్తాంతములు విరళము గాఁ జెప్పుకొనజాలరైరి. తమ రాష్ట్రకూట సామ్రాజ్యమున్నంత దశలోనున్నంత కాలము సూర్యవంశజులమని చంద్రవంశజుల మని చెప్పుకొనిరి. సమస్త క్షత్రియ శాఖలతోడ సంబంధ బాంధవ్యముల నెరిపిరి. యిట్టి రెడ్డివీరులు చాళుక్యులయొ

చోళులయు కాకతీయులని నామాంతరముగల యొక చోళ శాఖవారి యొక్కయు రాజ్యకాలములందు సేనానాయకత్వ ముసీమాధిపత్యము వహింప వలసివచ్చెను. అప్పుడు తమ పూర్వప్రశస్తి జెప్పుకొననోల్లక కాబోలు కేవలము మాతా పితృనామములను మాత్రము నుదహరించుకొనుచు శాసనములం జెక్కించు కొనిరి. కాకతీయ రాజ్యపతనానంతరము స్వతంత్ర రాజ్యములు స్థాపించిరి. అది మొదలు తమ పూర్వప్రతిభాధిక్యము రెడ్డివీరులు జెప్పుకొనవలసిన యవకాశము తటస్థించెను. విద్వాంసులది యవకాశముం జేసికొని మాటుపడి యున్న వీరిక్షాత్ర చారిత్రము గమనింపక శాసనాదులయందుం జతుర్థవంశజులని వ్రాయసాగిరి. కలిలో క్షత్రియులు లేరను కల్పిత ధర్మశాస్త్ర సూక్తులిందుకుం దోడుగా నిప్పటికి వారు చూపుచున్నారు. నూతనముగాం బూర్వవికాసము గాంచు రెడ్డి జాతికిం బూర్వము తమ క్షాత్రచరిత్రము గమనింపం లేక బ్రాహ్మణ విద్వాంసులు వ్రాసిన వ్రాతలు నిపుడు రెడ్డి జాతి క్షత్రియజాతి యని నిరూపించుటకు మిగుల శ్రమమైనది. క్రమక్రమముగా రెడ్డివీరులు రాజ్యముం బాలించు తఱి పూర్వచరిత్ర విఖ్యాతులం దెలిసికొని యప్పటికిం బ్రసిద్ధములుగా నున్న చంద్ర సూర్యవంశజులతో సంబంధ బాంధవ్యములొనర్చి తమ పూర్వక్షాత్రచరిత్రము విద్వాంసులకెఱింగించి ప్రత్యేక శాసనములలో గ్రంథములలో దాము సూర్యచంద్రవంశ క్షత్రియులమనియు యజ్ఞయాగాది వైదిక కర్మలనొనర్చితిమని వ్రాయించుకొని తమ పూర్వ క్షాత్ర ధర్మమును నిలువంబెట్టుకొనిరి. రెడ్డివీరులు సూర్యచంద్రవం

శములలోని వారనుటకు శాసనాద్యాధారములు చూపి వీరు సమస్త క్షత్రియ శాఖలనుండి వీడి పోయిన విధము స్వయం వ్యక్తిత్వ సూచకమగు రెడ్డి బిరుద మూనిన విధము. ముంగు ప్రకరణమున నిరూపించెదము.

శ్రీ

శ్రీరస్తు

రెడ్డికుల నిర్ణయ చంద్రిక

నాల్గవ ప్రకరణము.

రెడ్డి వారు సూర్యచంద్ర వంశ క్షత్రియ కుటుంబము లతో బాంధవ్యములు చేసిన విధము పూర్వరాజకుటుంబము లన్నియు నొక దానితో నొకటి కలిసిన విధము తెలిసికొంటిమి. అనగా రాష్ట్రకూటులను రెడ్డివీరులు చంద్రవంశజులగు విజయ నగర రాజులతోడను చాళుక్యుల తోడను సూర్యవంశజులగు చోళుల తోడను పల్లవగాంగులతోడను కాకతీయులను నా మాంతరముగల చోళులలోనొక శాఖవారితోడను సంబంధ బాంధవ్యము లొనర్చినది స్థిరపడినది.

రెడ్డి వారు స్వయముగాఁ దాము సూర్యవంశజులమని చెప్పికొనినవి చెప్పించుకొనినవి యగు శాసనములను గ్రంథ ముల నుదహరించి రెడ్డివారలు క్షత్రియులను నంశము ప్రమా ణములతో నీప్రకరణమున సమర్థించుదుము.

గోనబుద్ధారెడ్డి సూర్యవంశజుఁడనియు సీతనిపుత్రికయు గుకుప్పాంబిక కాకతీయ వంశమునందలి మహాదేవరాయుని సం

తతిలోని వాఁడగు మల్యాలగుండ దండాధీశ్వరుని భార్యయని నైజాము యిలాకలోని మహబూబు నగరము జిల్లా బూతుపూరిలోని శిలాశాసనము వలనఁ దెలియు చున్నది. ఆ భాగములు దాహరించెదము.

,,స్వస్తి సమధిగత పంచమహాశబ్దమహా మండలేశ్వర శ్రీ అనుమకొండపురవరాధీశ్వర కాకతీయ రుద్రదేవమహారాజులు ఓరుగంటను పృథివీ రాజ్యంబు సేయుచుండగా తత్పాదపద్మోపజీవి సాధిత రాజ్యలక్ష్మీ విలాసుండైన మల్యాల గుండదండాధీశ్వరుని ధర్మపత్ని తన పతి పరలోకానకు జనిరని బూదపూరను గుడికట్టించి శకవర్షంబులు ౧౧౯౨ వర్తింపంగాను ధాతృసంవత్సర మాఘ శు॥ ౧౦ గురువారములో గుండయ పేరను ప్రతిష్ఠచేసి ఆ కాలమునందు అక్కప్ప సానమ్మగారు తమ కొడుకులు బాపయ బొప్పండు గణపతి దేవుండు పర్వతముమల్లయ్య తమ్ముడు మల్లయ బుద్ధయ కాటయ విశ్వయ పిడుగు గుండయ వీరు సహితము అగుండేశ్వర దేవరకు ధారా పూర్వకమైన వృత్తి నీరు నేల బాచసముద్రాన మఱుతులు కుప్పసముద్రాన మఱుతులు ౧ గణపతి సముద్రానకుఁ బూదల పాడను మ ౧ వెరసి మూడేతి పొలము బూదపూరను మ ౧౨ పోతులమడుగున మ ౪ వెరసి మ ౨౧ ఇంతివట్టు ఆచంద్రార్కస్థాయిగానిచ్చి బిలజేయుల కొడుకు సిద్ధజేయులకు బాచజేయుల కొడుకు వైజజేయులకు. ఈ స్థానమునకు బడయులై బిడ్డ బిడ్డలరము ప్రసాదోపజీవులై యుందురని పంచినధర్మ సంరక్షణార్థంబై పదక్రమయుత యజుర్వేద పారగ శబ్దవిద్యావిశారద కవీశ్వరులైన ఈశ్వర భట్టోపాధ్యాయులను శాసనము సెప్పం బంచివద ప్రారంభం బెట్టిరనిన.

శ్రీవరాహ రహస్యత్వం శ్రీవరాహ జగత్ప్రభో
రక్షతామద ధేరంత రక్షతాక్షీ ప్రమంబుతిత్

శ్రీమత్ మల్యాలవంశేశః కరనికరాంగదోళనోన్మిలన శ్రీ
మిశ్రీభూతప్రభూత ప్రకట పటునటత్కీర్తివల్లీవితాన
ఆసీదాశీరలూనావళి మిళితల పత్సాంపను న్మోషభూషా
వేషాశేషాభిరామః క్షితితల విలకోగుండ దండాధినాథః
శ్రీసూర్యవంశనిజశేఖర బుద్ధయాఖ్య
పుత్రీపవిత్రచరితా ధరణాగుణౌఘైః
శృంగారసారకరణిః కరణీయుదక్షౌకుప్పాంబికా జనిచతస్యసతీక
త్రం లక్ష్మీనారాయణాఖ్యం జలశయన మధుధ్వాన్యశయ్యాభిధానం
సానందానందతియ ప్రసేను సితచర ద్వాదశీ సుప్రతంచ
కల్పోక్తం తచ్చత చ్చప్రథిత కులపరస్తోప సీమంత భూషా
సాదిపాదివాపిసహితపనతి డాగ శ్రీముకుంద ప్రతిష్ఠా
భూదానం భూరిదానం గజతురగ సదా దానమన్నప్రదానం
గోదానం హేమదానం వివిధవరపథి దానమంబు ప్రదానం
తద్వద్వృత్తిప్రదానంది శివిదితి మహాదాన మన్యాచ్చసర్వాం
కుప్పాంబాకల్పవల్లీముహురకృతసదా నర్యశయ్యాప్రదానం
శాకాద్దేవసునంద శంకర మితే శ్రీధాతృసంవత్సరే
మాఘేమాసిసితేచ ధర్మదివసేవారేచ వాచాంపతేః
కుప్పాంబాపతి సజ్జయాకృతముదాసింగాం ప్రతిష్ఠావఃహా
క్షేత్రంతుల్య మతుల్య గత్నపిహితాలంకారమస్మైదదౌ॥
॥శ్రీమత్కుందశరాసనాధి కరణే కరాటమాన్యోజనః
వీరంసన్యసమాజ సేవణపతేస్సం గ్రామరంగ స్వహాం
ధాటీలాటప్రపాట వీపను దినం గంతుంమకుం మాధవే
ద్యుద్యద్గుండయదండ నాథవిలసద్దోర్వ్రిక మైర్నిప్రష్కమ॥
శ్రీసూర్యకులదుగ్ధాబ్ధిజా తాసమాజ చంద్రికా
శ్రీరేవశ్రీపతేర్యస్యప్రేయసీ కుప్పమాంబికా

శాకాబ్దేశశిదంతి శంకరమితే సిద్ధార్థిసంవత్సరే
చైత్రేమాసిసితత్రయోదశతి శౌవారే గురోశ్శోభనే
నిర్మాణయోత్తమ బూదపూరినికటేసోయంతటాకంవరం
బాచాంబాభిధయాంకితం తమకృత శ్రీగుండ దండాధిపః॥

బూదపూరుమసీదులో నుంచిన శాసనము.

సూర్యవంశజుఁడు బుద్ధరాజనుచు మొదటిశాసనము నందుఁ జేర్కొనఁబడిన యాతఁడే రంగనాథ రామాయణము రచించినటుల వ్యవహరింపంబడు గోనబుద్ధారెడ్డి. ఇతనిజనకుఁడగు గోనగన్నారెడ్డి శా. శ ౧౫ ౧౬ అగుసంవత్సర మార్గశిర శుద్ధ ౬ నాఁడు రాయచూరి పట్టణంబున శిలాదుర్గము నిర్మించి శాసనము వ్రాయించినాఁడు. అందుగోనగన్నారెడ్డి మనుకుల కమలమార్తాండునిగా జెప్పంబడుటచేనది బూదపూరిశాసనమునకు బలమొసఁగుచున్నది. వీనినన్నిటిని సమన్వయించి విచారించి చూచినచో రెడ్డివీరుఁడగు బుద్ధారెడ్డి సూర్యవంశజుఁడనియుఁ గుప్పాంబిక సూర్యవంశసంజాతుఁడగు మల్యాల గుండరాజ బెండ్లాడెననియుఁ దెలియును కుప్పాంబ తనపుట్టినింటివారిది సూర్యవంశమని పైజెప్పుటచే గోనబుద్ధారెడ్డి సూర్యవంశజుఁడని చెప్పుకొనినటులై

ప్రోలరెడ్డియను నొక రెడ్డివీరుఁడు హంసినృసింహస్వామిచెంతనొక శాసనమును వేయించుచు నందుఁదాను శ్రీరామునకుఁ జెందిన సూర్యవంశములో జనించినవాఁడనని యీక్రిందివిధముగాఁ జెప్పుకొని యున్నాఁడు ఇందురెడ్డివీరుతే

రాష్ట్రకూటులను వంశముగూడ నిర్ణయింపఁబడుటచే నీయంశమున కిది ప్రమాణము కూడఁగాఁగలదు.

శ్లో॥ నమస్తుంగ శిరశ్చుంబి చంద్రచామర చారవే
త్రైలోక్యనగరారంభ మూలస్తంభాయ శంభవే॥

స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర అనుమకొండ పురవరాధీశ్వర మూరురాయ జగదాళ విదిత విక్రమశీల పరమ మాహేశ్వర స్థిరలక్ష్మీ నిజైశ్వర్యవిరాజిత కదనప్రచండ శ్రీస్వయంభూదేవదివ్యపాద పద్మారాధక పరబలసూదక నామాదిసమస్త సహితం శ్రీమన్మహామండలేశ్వర కాకతీయ ప్రతాపరుద్రదేవమహారాజులు ఓరుగంటను పృథివీరాజ్యము చేయుచుండగా తత్పాదసాధిత రాజ్యలక్ష్మీ విలాసుండును రిపుకులభయంకరుండు కల్యకొలని పురవరాధీశ్వరుండును న శ్రీజగదాళ ఇమ్మడిదేవరంగారి సుపుత్రులగు ప్రోలరడ్డిదండనాయకుండు స్వస్తి శ్రీవిజయాభ్యుదయ శాలివాహనశకవర్షంబులు ౧౨౪౮ అగు అక్షయసంవత్సర చైత్ర శుద్ధ పూర్ణిమ గురువారము నాడు తమరారాజైశ్వర్యాయురారోగ్యాభివృద్ధి ప్రవర్ధమాన మగునట్లు శ్రీ శ్రీ శ్రీ పంపాపతిమహాదేవరకు గజతక వచవర్పించి వేయించిన శాసనప్రారంభం బెట్టిదనిన.

శ్రీరమణీమణీ విమలచిత్తసరోజమరంద భృంగునా
భీరమణీయ పద్మమున వేధజనించి మరీచిఁ గాంచె నా
ధీరుఁడు కశ్యపున్ జనించె ఘనదివ్యచరిత్రుఁడు కశ్యపుండు స
త్స్వారుచి వ్రిజాంచితని దానవదేశుడు గర్భవాసిలే
ఆరాజీవసఖుండుగాంచె గుణరత్నాంభోధి వైవస్వతున్
ధీరోదాత్తుడు లోకమాన్యుడు మహాధీమంతుడిక్ష్వాకుడా

రారాజత్కులమందు బుట్టెఘనపారావారమధ్యంబునన్
ఏరేజాహితుడు ద్భవించినటులన్ నిర్మాల్యచేతస్కుడై
అలయిక్ష్వాకుకులంబునం దుగుణరత్నాంభోధినానావని
తలరాజన్యకిరీటసంఘటితరత్నవ్రాతదివ్యప్రభా
కలితాంఘ్రిద్వయుడైన శ్రీరఘుమహీకాంతుండు జన్మించెనా
యలఘుస్వాంతరఘుండు గాంచెనజభూపాధ్యక్షునిం బొందుగన్
ఆయజరాజపుంగవున కభ్యుదయించి యొంగాంచెరామునిన్
భూయపరాక్రమారి జనపుంగవ శోణితసిక్తఖడ్గునిన్
న్యాయదయైకభూషణుని నవ్యనిజాశ్రితలోకరక్షణున్
శ్రేయగుణాలవాలు నృపశేఖరు పంక్తిరథావనీశుడున్
ఆరఘురామచంద్రునకునభ్యుదయించి కుశుండుగాంచెదు
ర్వారపరాక్రమోల్లసితవై రివిపాటనదక్షునిన్ మహా
ధీరకులావతంసు నతిథిక్షితిపాలకశేఖరున్ దగన్

భూరితర ప్రతాపుడు నభుండుజనించె దదీశమాళికిన్
అనఘరాజపుంగవున కభ్యుదయించెను పుండరీకుడా
మానవనాథమౌళి నృపమండలమాన్యుని క్షేమధన్వభూ
జానినిగాంచె నాన్నృపుప్రశస్తకులంబున బెక్కురాజులున్
మానుగసంభవించియు క్షమాస్థలినేలిన పిమ్మటన్ దగన్
ఆక్షేమధన్వనృపాగ్రణికులమున జనియించెను సుమిత్రజనవిభుండు
నతనికిజనియిచె వితతసద్గుణసాంద్రుడగు విశ్వావరనృపుండతనిక
మితవిక్రమపరిపంథి విసరనిర్దళనప్రచండుడౌ రాష్ట్రకూటుండు బొడమె
నారాష్ట్రకూటసదన్వయంబున బుట్టె నిమ్మడిదేవరడ్డీంద్రమౌళి
యతనికభ్యుదయించె బుధాళిపొగడ, వైరిరాజన్యదంతికంఠీరవుండు
సర్వశుభలక్షణుండును ప్రశస్తయశుడు, రమ్యగుణధాముడును ప్రోలరడ్డి
ప్రభుడు.

పంపాక్షేత్రనృసింహదేవరకు భాస్వద్రూప్యవర్మంబిలన్
సంప్రీతిన్ ఘటియించె దంతిశ్రుతిపక్షక్షోణివర్షంబులన్
సాంసారన్ వడువంగ నక్షయమునంద స్తోకచైత్రంబునన్
సంపూర్ణబగు పూర్ణిమాం తిథిని.....పూజ్యంబుగన్.

శాసనప్రమాత్రిక హంపిలోని నృసింహస్వామి ఆలయము వెనుకప్రక్క బడియున్న రాతిలోనున్నది.

ఈశాసనమువలన రాష్ట్రకూటులది సూర్యవంశమనియు నందు ఇమ్మడిరెడ్డి ప్రోలరెడ్డి జనించిరని తెలియును. రెడ్లు తాము రాష్ట్రకూటులమని సూర్యవంశజులమనియు జెప్పుకొనిన శాసనములలో నిదిమిగుల ముఖ్యమైనది.

ప్రోలరెడ్డిశాసనము నైజాంయిలాక నాగరకందనూలు తాలూకాలో జేరినకల్వకోలనిలో కేశవస్వామి దేవాలయమున నింకొకటికలదు దానినిక్రిందనుదహరించుచున్నాము.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశక వర్షాలు ౧౨౪౩ అగుదుర్మతి సంవత్సర భాద్రపదశుద్ధ ౧౧ గురువారాన శ్రీ మన్మహామండలేశ్వర కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజులు పృథ్వీరాజ్యంబుచేయుచునుండంగాను స్వస్తిశ్రీమన్మహా సామంతచేపిరకు జగదాళి ఇమ్మడిదేవరంగారి సుపుత్రులు ప్రోలయరెడ్డి వారు తమకు ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధిగాను కలుగవలెనని శ్రీప్రసన్న వల్లభదేవరకు............

దీనివలన రెండవప్రతాపరుద్రుని కాలముననున్న రెడ్లు తాము సూర్యవంశజులమనియు రాష్ట్రకూట సంబంధుల

మనియుఁ జెప్పికొనిరనుట స్పష్టము. రెడ్డిశబ్దమునకుఁ బ్రాచీన రూపము రడ్డియని యనేక శాసనములలో గ్రంథరాజములలో గనుపించుచున్నది. కొందఱు రెడ్డులు తమకుల వృత్తాంతముల చెప్పుకొనక పోవుటచే వంశశాఖాభినిర్ణయము లసాధ్యములగుచున్నవి. ద్రవిడదేశమునందలి తిరువళ్ళూరు వీరరాఘవస్వామి దేవాలయములోనున్న శిలాశాసనములో వేమారెడ్డి శాసనము వేయించి యందుఁ దాను సూర్యవంశజుఁడనని చెప్పికొనియున్నాఁడు.

స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర వీరనారాయణ భుజబల భీమ విరోధిదావానల నృసింహ రాయ వేశ్యాభుజంగ నామాదిసమస్త ప్రశస్తి సహితుండైన వేమభూపాలుఁడు స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహనశక వర్షంబులు ౧౩౨౬ వర్తమానంగా తారణసంవత్సర శ్రావణశుద్ధ పౌర్ణమి ఆదివారమునాఁడు వినరాజ్యైశ్వర్య దినదిన ప్రవర్ధమానమగునట్లు తిరువళ్ళూరు వీరరాఘవ దేవరకు సువర్ణకిరీటము ర్పించి వేయించిన శాసనం బెట్టిదనిన.

శా. ఏవంశంబున నుద్భవించి కరుణాహ్వాత్మ్యకంజాజడీప్యుప్యుడుఁ
ధీవర్యుండు రఘుండజుండు ఘనపంక్తిస్యందనుండుఁ గుశుం
డీవిశ్వంబును ఖ్యాతి నేలిరలఘు ప్రసేశాన్వయంబం దధా
త్రీవర్యుల్ జనియించి యేలిరిల గీర్తిన్ బెక్కురాపిమ్మటన్

ఉ. ఆయిన వంశమందు నరపాగ్రణి పోలనృపుండు బుట్టెబా
హాయతశక్తి మంతుఁడ హితౌఘవిపాటన శౌర్యవర్యుడున్

న్యాయగుణుండు వేమనరనాథుడు బుట్టెను వానివంశమం
దాయతమైన భూపలయు మంచిశరీతిని నేలుచింపుగన్.

సీ. శకవత్సరంబులు శరపక్షగుణ శశిసంఖ్యయు బాగుగ జరుగుచున్న
సుమహిత తారణాబ్దమున శ్రావణ పౌర్ణమాసిన నాదివారంబునందు
చాగు తిరువళ్ళూరు వీరరాఘవునకు నిజరాజ్యవృద్ధికై నిర్మలమతి
మేటి యా స్వర్ణకిరీటంబు నర్పించె సకలకోవిదులుతిన్ సంస్తుతింప

సూరమాంబిక యువ్వానాస్తోకవనన, సంతుడహితాళికాలుఁడు సత్యరతుడు
వీరనారాయణుండు మహాధీరవరుడు, విమలగుణసాగరుండును వేమవిభుడు

ఈ శాసనమువలన వేమారెడ్డియుఁ దాను సూర్యవంశజుఁడనని చెప్పుకొనెననుట స్పష్టము. ఈశాసనమునందు నితరరెడ్డివీరుల శాసనములందును అనితల్లికలువ చేరుశాసనమునందును. రెడ్డివంశములకు కూటస్థుఁడుగఁ జెప్పఁబడు ప్రోలయరెడ్డియే గావున నీవంశజులగు రాష్ట్రకూటులు సూర్యవంశజు లనుటకుఁ బ్రోలరెడ్డిశాసనము ప్రథమాధారము పెదకోమటి వేముని శాసనమంతి మాధారముగా గైకొనందగును. పై వేమారెడ్డి భార్య రెడ్డివారింట యాడుపడుచుగాదు. వేమారెడ్డి భార్యయగు సూరాంబిక చరిత్ర మించుకకొండ వీటి చెంతగల పిరంగిపురము వీరభద్రాలయము సందలి శ్రీనాథ మహాకవి కృతశిలా శాసనములో నీవిధముగ వ్రాయఁబడి యున్నది.

రాజస్తస్య మహాదేవీ ర జమా శేరివాంబికా।
రత్నసింహాసన స్యాధ్రే రాజతే సూరమాంబికా।
......(శ్రీ) ధాన్యవాటి పురాధిపతియు।
కృష్ణవేణీజల క్రీడావినోదుండునగుగన్న భూపాలునకు పుత్రి।
వీరనారాయణుడు వేమవిభుని దేవి భూరిసద్గుణనికురుంబసూరమాంబ

ఈ సూరాంబ జనకుఁడగు గన్న భూపాలుఁడు శ్రీనాథకవి సార్వభౌమునివలన ధనంజయ విజయమంకితమొందినటుల దెలియుచున్నది. కాని యిపుడా గ్రంథము లభించుట లేదు. గన్నభూపతి తన వంశజులకుఁ బూర్వుఁడనిదంతులూరి మాంపిరాజు మూర్తిత్రయోపాఖ్యానమునని టులఁజెప్పినాఁడు।

సీ. అహితనగాగ్రాన్యతతి లచ్ఛితంబొందగఁ గ్రీడికైవడినిలిచి దాడినాడు
ఆర్థి ప్రదాన విద్యాభిఖ్యాతిముల చేతఁ బ్రబలిరి యెవ్వరును లేక ప్రతిభ గాంచెఁ।
వనకీర్తి వశదిగంతరగీయమానమై కనుపట్టు ధర్మమార్గంబు నిలిపె॥
శ్రీనాథసుకవీంద్రుచే ధనంజయవిజయంబను సత్కావ్యమందె వెలసె

నృపతిమాత్రుండె నిజపాదనీరజాత
ఘటితకోటీరవైరి భూకాంతమాన
సాంతర భయాపహారి శ్రీదంతులూరి
గన్నభూపాలకాగ్రి దోర్గర్వశాలి.

ఈగన్న భూపాలుని పూర్వుఁడగు హరికృష్ణుఁడు బూర్తి త్రయోపాఖ్యానము నందు

"మ......శ్రీధాన్య వాటీపురీ
చిరసామ్రాజ్య రమాసమాశ్రయరమా సింహాసనాసీనుఁడై"

"సీ. పరియించెనే చంద్రవంశపావనుఁడర్థి నమరేశదేవకటాక్ష లబ్ధి"
యనియు బమ్మెరకేసన మల్లనచే విష్ణుభజనానందనందు

అనియుం జెప్పఁబడెను. గన్నభూపాలుఁడు ధనంజయగోత్రుఁడు ఈగోత్రము ప్రవరఖండములో విశ్వామిత్రగణంబునఁ గలదు గోత్రకర్తలు విశ్వామిత్ర మధుచ్ఛందోధనంజయులు కావున ధాన్యవాటీపురాధీశ్వరుఁడగు గన్నభూపాలుఁడు చంద్రవంశ క్షత్రియుఁడనుట నిర్వివాదము దీనివలన వేమారెడ్డి భార్యయగు సూరమాంబ చంద్రవంశ క్షత్రియుల యాడుపడుచనుటకు సంశయముండదు.

శ్రీవైకుంఠమను దక్షిణదేశమందలి విష్ణుక్షేత్రము దేవాలయములో గోడకానించిన శిలాశాసనమునందు రాజమహేంద్రము పాలించిననాగిరెడ్డి దాను సూర్యవంశము వాఁడనని చెప్పుకొన్నాఁడు.

స్వస్తిశ్రీ రణరంగభీమ అఖర్వగర్వ రిపుమత్తమాతంగ కంఠీర పశౌచ గాంచేయ వారనారీ యవ్వన వనవసంత రూప జితమదన రాజమహేంద్ర పట్టణాధీశ రాయవేశ్యాభుజంగ మిత్రకులమండన సుకవి మందార మూరురాయర గండరగండ సింహధ్వజలాంఛన నామాది సమస్త ప్రశస్త

సహితుండగు నాగిరెడ్డి భూపాలుండు శ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౫౬ అగు విజయ సంవత్సర వైశాఖ శుద్ధ ౧౦ లు నిజరాజ్య సమృద్ధికై గోపురము జీర్ణోద్ధారము గావించి వేయించిన శాసనము.

సీ. సాగస మిత్రనందనుని వారాశిక రాజపుంగవుడు సద్రాజానయ్యె
రాజమహేంద్రపుర రక్షమానాగ్రమంత్రికి నేన్మవరుడు నాయకుండు
ముగురురాయలనుగాచు ముక్కంటిమిండండయి వెలగనేసర పాలవీరవస్యు
డంచితరాయవేశ్యాభుజంగాఖ్య సద్గుణములతే ఘనునకు వెలయుచుండు
నట్టి శ్రీనాగిరెడ్డి శివార్చనానిరతుడు, ద్విజులతోగూడి రసముద్రాజ్ఞసంఖ్య
జలగుచున్నట్టి విజయవైశాఖశుద్ధ, మునద్వితీయను వైభవంబు పుర పురము
రారి గోపురంబుద్ధారణము గొమరు మిగుల॥

కేశవభట్టు చెప్పిన శాసనము.

శివలీలా విలాస గ్రంథకర్తయగు నిశ్శంకుని కొమ్మ నగూడ విలయసేన పల్లవాద్రి కుమారుడగు వీరభద్రారెడ్డిని వర్ణించుతఱి సూర్యవంశీయుడనియే వాకొనియున్నాడు.

చ. వరకమలాప్తవంశమున వర్ణనగాంచి యమోఘమార్గణా
దరమునమించి శాంభవకథాసరణిన్ మదినుబ్బియుల్లస
ద్భరతిమతప్రవర్తనముదంబు వహించి తనర్తురింపు సొం
పరుదుగ రామభద్రుడును నల్లనృపాలుడు వీరభద్రుడున్॥

శివలీలా విలాసము

ఈ యుదాహరణముల వలన రాజమహేంద్రవరపు రెడ్డివారు కూడ తాము సూర్యవంశజులమని చెప్పుకొనుటయె గాక రాష్ట్రకూటులవలె సింహధ్వజలాంఛనులమని చెప్పికొనిరి గావున వీరును సూర్యవంశజులనుట స్పష్టమైనది. వీరలు సూర్య చంద్ర వంశజులతోఁ గావించిన బాంధవ్యములు లోగడ ప్రకరణమునను ప్రసక్తి వెంటఁ జెప్పి యున్నాము.

కోరుకొండ దుర్గము నేలిన కేచర్లకాచిరెడ్డి పుత్రుఁడును నుభయభాషాకోవిదుఁడునగు రామిరెడ్డి భారతమును ద్విపదకావ్యముగ రచించుచు నందుఁ దాను సూర్యవంశమునఁ బుట్టినట్లు వ్రాసికొని యున్నాఁడు.

ద్విపద. కోరుకొండ దుర్గంబు కొమరొప్పనేలి
తరలింప నాంధ్రభూతల నాథుఁడైన
భానువంశజులందుఁ బ్రఖ్యాతిగన్న
జ్ఞానవివేకుండను సంస్కృతాంధ్రముల
నసమానసాహితి నలరినవాఁడ
రసికపండితుఁడను రాజవంశజుఁడ
కేచర్ల గోత్రుండ రెడ్డికులుండ
కాచిరెడ్డి కవీంద్ర గర్భజాతుండ
జయపుర వంశ్యుండ చండశాసనుఁడ
నయమొప్ప భారతార్ణవమీదనెంచి
రామిరెడ్డి సమాఖ్యరంజిల్లువాఁడ
నీ మహిద్విపదగా నిప్పుడు రచింతు.

ద్విపద భారతము అవతారణిక.

దోమకొండ సంస్థానమునకుఁ జెందిన రెడ్ల సూతసంహితయందుఁ బట్టమెట్ట సోమనాథ కవి సూర్యవంశ క్షత్రియులని యీ క్రింది విధముగా వంశాభివర్ణనము నందు వ్రాసి యున్నాఁడు.

సీ. అఖిలాండకోటి బ్రహ్మాండాదికారణ హరిదక్షిణ నేత్రమయి యెవ్వఁ
డనవద్యహృద్య దివ్యామ్నాయ లావణ్యకలితగాత్రుండై యెలరు నెవ్వఁ
డవని చరాచరనివహాభివృద్ధికి నత్యంత నిదానుఁడై యలరు నెవ్వఁ
డమలినచ్ఛాయా మహాదేవి చిత్త పద్మాచ్ఛమరందాభిలాషి యెవ్వఁ
డట్టి రవికుండి యుదయించె నలఘుదశర
మర్త్యదాంతి వితతి యశస్సుగుణ
నీతి భూసురుల పాలనని యతిసుగతి
దనరు క్షత్రియజాతి యుదారరీతి||

గీ. పరమపావనమైన తద్బాహుజన్మ జాతిశాఖోపశాఖల ...గా
నందు శ్రీపాకనాటి రెడ్డ్యన్వయంబు చాల జెలువొందు మిహిరుల ...ంగి?

క. ఆపాకనాటికులమున రూపింపఁగ మేలుబంటి రూపేన్ ... పౌర
నిర్మలంబై యొప్పు నరాచుల్ల గోత్రమెన్నిక గాంచెన్.

గ్రంథకర్తయగు సోమనాథ సోమయాజికవియు గ్రంథ ప్రేరకుఁడగు కామినేని కామారెడ్డియు సతీర్థ్యులుగాన (సహపాఠులు) నీ రెడ్డి వంశమును గూర్చి కవి చెప్పిన యంశములు ప్రమాణములనుట సత్యము కామారెడ్డి సోదరుఁడగు యెల్లారెడ్డి యిట్లు వర్ణింపఁడె

సీ. ప్రాకృతవైకృత ప్రముఖసర్గ ప్రసత్సర్గపారంపరీ సంగతులును
గమలసంభవమహాకల్పమైనం దినకల్పమానవకల్ప కోట్యాగతులు
నాదిమవంశ వంశాంతరాంతర వంశనానావిధ వ్యాప్తులును
దేవతిర్యఙ్నరదేవ దేవనవిధా సాధారణ విశేష చరితములును

గీ॥ కరితలామలకంబులే ఘనునకతఁడు దిక్కరి గిరీంద్రధృతిశాలి బిక్కనోలి
కాటిరెడ్డీంద్రు ననుజుఁడు ఖండకీర్తి యెల్లరెడ్డి క్షమాతలాధీశ్వరుండు॥

ఉ. పంచమ వేదమై బరఁగుభారత సంహిత నాకళించి శో
ధించి పురాణ పంక్తిని శ్రుతిప్రతిపాదితమేర్పఱించి ని
ర్వంచల బుద్ధియోగపద సాంఖ్య విధంబుల కాంచి తత్త్వముల్
గాంచి మునంబునన్ దనరుగా దయ యెల్లయరెడ్డిధన్యుఁడై॥

సూతసంహిత.

పై పద్యములందలి విద్యావిశేషములు కేవల వేద సంబంధములు సద్గురుపరంపరా సంగతులు బ్రహ్మకల్పమానవ కల్ప కాన్యగతులు వేద ధర్మములు భారతములోని సమస్త యుంచము సాంఖ్య తత్త్వము నెఱుంగుటలోనగు బ్రహ్మవిద్యా పరిచయ గ్రహణములు వేదాదికముల గురుముఖమున వల్లించినవాఁడు కావింపవలసినదే యెల్లారెడ్డికి విజ్ఞానమున్నటుల సమకాలికుఁడు సత్కీర్తుఁడు నాస్థాన కవియగు నియోగి బ్రాహ్మణుఁడు చెప్పుట వలన బిక్కనవోలు సంస్థానమును పూర్వము వ్యవహరింపఁబడిన దోమకొండ సంస్థాన ప్రభువుల పూర్వులు వేదశాస్త్ర పురాణము లెఱింగిన క్షత్రియులని నామ వ్యవహరింపఁబడినటకు నీ యుదాహృత భాగము చాలును. ఎల్లారెడ్డి సోదరుఁడగు మల్లారెడ్డి ఆంధ్రమున సుప్రసిద్ధకవి ఇతఁడు శివధర్మోత్తరమునందును పద్మపురాణమునందు వేదములందలి సూక్తములను వేదవిహిత ధర్మములను పూజా విధానములను మంత్రోపాసనా విధుల విస్తరముగాఁ జెప్పినాఁడు. శివధర్మోత్తరమునందలి విషయములన్నియు శైవాగమ శ్రుతి

స్మృతి పురాణానుసారములు ఓంకారము పంచాక్షరి షడక్షరి మంత్రోపదేశ విధులు సప్తధాతు సంఖ్యానములోనగు నంశములను సమర్థించి వ్రాయుటకు నేతన్మాత్రునకుఁ గనము గాదు మల్లారెడ్డి సోమనాథకవి చెప్పినటుల క్షత్రియ శాఖాంతర్భాగమగు రెడ్డి గావున వేదాదులు గురు ముఖమున నేర్వ నవకాశము చిక్కెను.

దోమకొండ సంస్థానాధీశుల బంధువులగు గద్వాల సంస్థానాధీశులగు రెడ్డివారుగూడా క్షత్రియులనియే వ్యవహరింపఁబడిరనుటకు గద్వాల సంస్థాన ప్రభువులలో సుప్రసిద్ధుఁడగు సోమ భూపాలుఁడు కాణాదము పెద్దన సోమయాజి వలన అధ్యాత్మ రామాయణాదికములను మారభట్టువలన రతిరహస్యము సంకేతముఁగాఁ గొనెను. ఈ సోమభూపాలుఁడు స్వయముగాఁ గవిత్వము చెప్పఁగలుగుటయేఁగాక కొన్ని గ్రంథములు సయితము రచించెను. కాణాదము పెద్దన సోమయాజి తన యధ్యాత్మ రామాయణమునకుఁ గృతిపతియగు సోమ భూపాలుఁడు చంద్రవంశజుఁడని నిశ్చయించుట కనుకూలముగా నీ క్రింది విధమున వర్ణించియున్నాఁడు.

సీ. తనదుసోమసమాఖ్య దనరషోడశమహాదాన కళాధురంధరత మించి
తనరాజ నామాంకమును సమర్థంబుగాఁ గువలయ వికసనోత్సవమునించి
తనదుచంద్రధ్వజోత్తమము సార్థకముగా నరివిభేదనశక్తి నతిశయించి
తనసోమవంశవర్తన కుచితంబుగా విజయ విఖ్యాతిచే విస్తరించి

గీ. నతఁడు జెలువొందు మాఘమాసాదిఘటిత
రామకేశవగోపాల రథమహోత్స

సారచిత హేమమణితులాభారదాన
పవిత్రభువనాళి సోమభూపాలమౌళి||

దీనిచే గద్వాల రెడ్డి ప్రభు పుంగవులు చంద్రవంశజులనుట స్పష్టము.

ఇట్లు సూర్యచంద్ర వంశజులని యనేక శాసనాదికములందుం జెప్పంబడినను గొన్ని శాసనములందుం జతుర్థులని చెప్పంబడినంత మాత్రముననె క్షత్రియులు గాక పోరు.

చతుర్థ పదముంగూర్చి ముందు విపులముగా వ్రాయుదుము.

శ్లో|| కావేర్యాం త్రిపురాంతకే జయపురే కాశీపురే గోకులే
పంచారామ పురీషు పట్టసపురే మార్కండ శంభోః పురే
గంగాసాగర సంగమేషు నిరతం శ్రీకొండవీటిపురే
చాళుక్యామ్నాయయుతాన్నదాననిరతం శ్రీవేమభూపప్రభుః||

అనవేముని ఉప్పుగల్లు శాసనము

రెడ్డివారు చాళుక్యులసంబంధమొసర్చిరనిపూర్వము చెప్పినదానికీ యనవేముని ఉప్పుగల్లు శాసనము బలమునిచ్చుచున్నది. కాకతీయులు సయితమునిట్టే ప్రథమమున రాష్ట్రకూట సంభవులగు రెడ్డివారనియు చోళులసంబంధముచేసి తుదకుం చోళులమని చెప్పుకొనిరనియు, కాకతీయులలో రాజులకు మహారాజనామముండుటయు సామాన్యులకు నామాంతమున రెడ్డిపదముండుటయుం బట్టినిర్ణయింప వీలగుచున్నది. రెండవ

ప్రతాపరుద్రదేవ మహారాజుకుమారుఁడగు జుట్టయలంక గొంక రెడ్డియెపై విషయమునకుఁ బ్రబలమాధారము. జుట్టయగొంక రెడ్డి ప్రతాపరుద్ర మహాదేవ రాజులకుఁ గుమారుఁడనుటకు నీక్రింద శాసనము లుదహరించుచున్నాము.

స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర మకుట మరీచిరంజిత పాదారవిందయుగళ చౌషష్టికళాకుశలమూరురాయ జగద్దళ ప్రతిపక్షరాయవంశ నిర్మూలన రాయస్థాపనాచార్య మేరుమందర ధైర్య బలోన్మత్తగండకదన ప్రచండ ఐడెరాయ దిశాపట్ట సేవనట్టనిభాళ అనుమకొండ పురవరాధీశ్వర వీరలక్ష్మినిజేశ్వర శ్రీస్వయంభూదేవ దివ్యపాదపద్మారాధక పరబలసాధక నామాది సమస్త ప్రశస్తసహితం శ్రీమన్మహామండలేశ్వర కాకతీయ ప్రతాపరుద్రదేవులు సుఖసంకథావినోదంబున రాజ్యంబుసేయుచుండగా గండికోటకున్ను ములికినాటికి తనప్రియకుమారులయిన జుట్టయలంకయ గొంక రెడ్డిగారిని రాజ్యాభిషిక్తుల జేసెను ఇది నూబాచెన్నూరు గ్రామమునఁగలదు.

శ్లో॥ తస్యరుద్రమహీపస్యజుట్టనామా గుణశాలినః ।
సుధాకుమారోరుద్రస్య కుమారోశక్తిమానివ ।
తేసర్వరుద్రదేవప్రియసుత భవతా జుట్టలంకేననిత్యమ్ ॥

ఇది నూబా చెన్నూరు గ్రామమునకు దక్షిణమున నాగనాథుని గుడిలోని శాసనమని లోకల్ రికార్డు నెంబరు ౧౩ లో నున్నది.

„స్వస్తి శకవర్షంబులు ౧౧౨౬ అగు నేటి ప్రమాదీచ సంవత్సర శ్రావణ శుద్ధ ౧౨ లు బుధవారమునాఁడు స్వస్తిశ్రీ మన్మహామండలేశ్వర కాకతీయ ప్రతాప రుద్రదేవుల కుమారుఁడు మూరురాయ గండమూర్తి * *

మహాదేవ కంఠకాలదాయకుండైన జుట్టయలంకగొంకయ రెడ్డి లోకల్ రికార్డ్ నెంబరు 14

ఈ రెండు శాసనముల వలన పై యంశము స్థిరపడినదనుట నిర్వివాదము. రాష్ట్రకూట వంశ సంభవులగు రెడ్డివారు కొందఱు చంద్రవంశజులమని చెప్పుకొనుటకుఁ గారణము చాళుక్య సంబంధము వలనఁ గలిగినది ఇటులనే చాళుక్యులు తంజావూరు చోళుల సంబంధ బాంధవ్యము లొనరించి తుదకుఁ జోళులమని చెప్పుకొనినటులఁ జరిత్రాధారములు పెక్కులు గలవు.

రెడ్డివారు రాష్ట్రకూట వంశోద్భవులగు క్షత్రియులనుటకు నిదివరకే యనేకాధారములఁ జూపించియున్నారము. రెడ్డివారికి కాఁపు కుంచిటి కనిబియను నామాంతరములు గలవనుటం దరెఱింగినదె వీటిని గుఱించికూడా సిటసంగ్రహముగా వ్రాయుచున్నాము కాంపిల్య దేశమునుండి ఈ దక్షిణాపథముఁ జేరిన రాష్ట్రకూట వంశోద్భవులగు రెడ్లను దక్షిణాపథాంధ్రవాసులు వారల దేశనామముతోడనే బొందిల ఖండమునుండి వచ్చిన వారలను బొందిలీలని వ్యవహరించినట్లు కాంపులని పూర్వమున వ్యవహరింపఁ దొడంగిరనియుఁ గాల క్రమమున నా కాంపులను శబ్దము ప్రస్తుతము కాఁపులను అర్ధానుస్వార సహిత పదముగా మారెననియు నిదివరకే వ్రాసియున్నారము చిలుకూరి వీరభద్రరావు మొదలగు సుప్రసిద్ధచరిత్రకారులీయభిప్రాయమునేకీభవించుచున్నారు. పై అంశమును చరిత్రజ్ఞానవాసనలేనివారు పూర్వపండితులుగ మనిం

కయు కారణాంతరములవలనఁగొన్ని వైదికకర్మములననుష్ఠింప కవర్తించుచున్న నూకాంపులగాంచితమని ఘంటువులయందుఁ గాఁపు శబ్దమునకు శూద్రుఁడని అర్థము, విమర్శన పూర్వకముగా వ్రాసినారు. ఇది సకల ధర్మశాస్త్రములకును విరుద్ధమనుటలో సాహసమేమియు లేదు.

కాఁపులు రాష్ట్రకూట వంశమునకుఁ జెందిన క్షత్రియులని పై అంశముల వలన స్పష్టమైనదనుటలో సందేహమేమియు లేదు. కాఁపులయొక్క ధర్మము కాపాడుట యగుట వలన కొందఱు పండితులు కాపాడు వారగుటచేతనే కాపు వారని పేరు గలిగియుండవచ్చునని యూహించుచున్నారు. వారి మతములో కాపు శబ్దమునకు ఖండానుస్వారముండదు.

రెడ్డి (కాపు) అనువారలు కున్బీలని కూడా వ్యవహరింపఁబడుచున్న సంగతి సర్వులెఱిఁగినదే. ఈ శబ్దము వీరల కెట్లు వచ్చినదో గ్రంథాంతరములందు నీ పద విషయము గుఱించి యేమి చెప్పఁబడినదో యను విషయములు నీ క్రింద సప్రమాణముగా విమర్శింపఁబడును.

శ్లో॥ సుమిత్రా వంశేరాష్ట్రోయ కూర్మ వంశోత్పత్తి తృతీయ
రాశి సప్తపంచాశన్మయియః॥

వంశభాస్కరము ౧౦౧౩—౧౦౧౪ పత్రము.

అని మిశ్రణ సూర్యమల్ల విరచితమగు రాజపుత్ర స్థాన వంశావళియైన వంశ భాస్కరముసందు ద్వితీయ భాగ

మున రాష్ట్రకూట (రాఠోరు) కూర్మ్మ (కున్బి) వంశములు సూర్యవంశ సంభవుండగు సుమిత్రుని సంబంధమైనవని వ్రాయఁబడియున్నది.

రాష్ట్రకూట వంశజులు రెడ్డి వీరులని యిదివరకె వివిధాధారములతో నిర్ణయించి వ్రాసినారము. రెండవదియును సూర్యవంశ సంభవుండగు సుమిత్రుని సంబంధమైనదగు కూర్మ్మ వంశమునందు జయపూరు మొదలగు సంస్థానాధీశులు జన్మించినట్లు వారలు కృతిఁజెందిన గ్రంథముల వలనను దెలియవచ్చుచున్నది. దిక్ప్రదర్శనముగ రెండు మూడు గ్రంథముల నుదాహరింతుము.

జయపురాధీశ్వరుండగు శ్రీ సవాయి మహారాజ జగత్సింహుని యాజ్ఞానుసారము పద్మాకరకవి రచించిన జగద్వినోద నామక కావ్యమందలి గద్య.

॥ఇతిశ్రీ కూర్మ్మకులావతంస శ్రీమన్మహారాజాధి
రాజరాజరాజేంద్ర సవాయి మహాజగత్సింహా
జ్ఞయా మధురాస్థానమోహన లాలక భట్టాత్మజ
కవిపద్మాకరకవివిరచిత జగద్వినోదనామక కా
వ్యే శృంగార రసాలంబన విభావ ప్రకరణం॥

మఱియు శ్రీ విహారిలాల్ కవిచేలన క్రీస్తుశకము ౧౬౬౨ నందు రచింపఁబడిన దోహేయను ఛందస్సునందు శ్రీ రాజరాజేంద్రుఁడగు జయసిం

హుని వంశావళి జెప్పునప్పుడు కూర్మకులావతంసయని సంబోధింపఁబడి యున్నది.

భూషణకవి విరచితమగు శివభామినియను గ్రంధమునందు కూర్మ వంశము సూర్య వంశమని వివిధాధారములతో నిర్ణయింపఁబడినది.

కర్నెలటాడ్డను కవిశిఖామణిచే విరచితమగు రాజపుత్రస్థాన రాజవంశ చరిత్రమునందుఁ గూర్మవంశము సూర్య వంశాంతర్గతమైనట్లుఁ జెప్పంబడియున్నది.

ఇట్లు కూర్మవంశము సూర్య వంశాంతర్గతమైనదని బహు ప్రమాణములుండుటచేతను సూర్యవంశ సంభవుఁడగు సుమిత్రుని కుమారుఁడగు విశ్వవహుని తనయుఁడు కూర్ముఁడను వానిచే నీ వంశమునకు- గూర్మవంశమని పేరు కలిగినట్లు గ్రంధాంతరములందుఁ జెప్పంబడియుండుటచే గూర్మవంశము సూర్యవంశమని చెప్పుటలో సందేహమేమి లేదు.

కూర్మవంశజులని వ్యవహరింపఁబడువారు కునబీలని వ్యవహరింపఁబడు రెడ్లు [కాఁపులు] నేకజాతీయులని దొరతనపువారి యీ క్రింది రిపోర్టులవలనఁ దెలియుటచే రెడ్డివారు [కాపువారు] సూర్యవంశ క్షత్రియులని నిర్ణయించిన దానికి- నిదికూడ నొక ప్రమాణము.

" ప్రిన్సిపల్ నేషన్సు ఆఫ్ ఇండియ" యను పుస్తకమునందు నుత్తర దేశమునందలి కూర్మకులావతంసకులని

పిలువంబడువారు (జయపూరు రాజా మొదలగు కూర్మకులావతంసకులు, మహారాష్ట్ర దేశమందుఁ గున్బీలని వ్యవహరింపఁబడువారు నేక జాతీయులై యున్నారని చెప్పుచున్నది కావున నా యర్థముగల ఇంగ్లీషు వాక్యముల సమాత్రుకముగ నీ క్రిందఁ నుదాహరించుచున్నాము.

Mahrattas: The Agricultural **Kumbis** are the chief tribe, the same as the **Kurmis** of N. India. To them peculiarly belongs the name Mahratta. About the middle of the 16th Century the Mahrattas under Sivaji, recovered the power they had before the Muhammadans invaded the Deccan. Sivaji was born in a fort, his greatness arose from his forts and in a fort he died. (The Principal Nations of India.)

ఇదియునుంగాక రెవరెండు షెరింగు ట్రాంబెస్ కాస్ట్స్ అను పుస్తకమునందలి ఒకటో వాల్యూమునఁ గూర్మి, మరాట, కున్బి, యను పదములు మహా మొదలగు ప్రాంత్యములందు సాధారణముగ నొక అర్థమందును, నొక జాతీయుఁడైన మనుష్యునింగూర్చి తెలియంబరచుచున్నవి. వీరిలో నొకరొకరికి వివాహ సంబంధములు సయితము కలవు పై అర్థము వివరించెడు ఆంగ్లేయ వాక్యము లుదాహరించుచున్నాము.

"The words Kumbi and Mahratta are frequently used indiscriminately in the Poona District. The Kurmis and Kumbis are in reality one class of people".

(Revd Sherring's Trebes & Castes Vol: 1·)

"The term Kumbi includes two main classes, Kumbi & Mahrattas, between whom, it is difficult to draw a line. Mahrattas & Kumbis eat together and intermarry and do not differ in appearance religion or customs".

(Bombay Gazetteer Poona Vol. XXIII Part 1.)

1818 వ సంవత్సరము జనాభా లెక్కలలో మహారాష్ట్ర ప్రజలను (కూర్మీలను) కుంబీలలో సమావేశపరచియుండుట వలన మహారాష్ట్రులును కుంబీలును భిన్న జాతీయులు కారని పై అంశములను బోధించునట్టి ఆంగ్లేయ వాక్యముల నుదాహరించుచున్నాము.

"The Marathas are found all over the district. The 1881 Census includes them uuder Kumbis from whom they do not form a Separate Caste".

(Bombay Gazetteer Vol. XIX.)

"Maratthas form the majority of the Hindu population and are cultivators describing themselves as Kumbis"

(ImperialGazetteer of India, Kolhapur Vol XV.)

Maharashtra is the country of the Marathas who form 30% of its populotion. The terms is now reserved for the descendants of the old fighting stock, a hardy and vigorous class, once the terror of India now merged very largely in the cultivating class known as Kumbi". (Imperial Gozetteer of India (New edition) Vol XVI·

పై విషయముల వలన కూర్మ్మి కులావతంసకులనఁబడు నుత్తర దేశవాసులును కుణ్బీ మహారాష్ట్రులును వారలును నేక జాతీయులని స్పష్టముగాఁ దెలిసినది మహారాష్ట్ర కుణ్బీ, కూర్మ్మి, యను వారలనేకాన్ని ప్రదేశములలో కాపు రెడ్డి యను నామములచే వ్యవహరింపఁబడుచున్నారని హైదరాబాద మెడ్రాస్ మహారాష్ట్ర మైసూరు గెజట్టులందుఁగలదు. నా విషయము చదువరులకు బోధపడగలందులకు సమాత్రుకముగ ఆంగ్లేయ వాక్యములనుదాహరించుచున్నాము.

Vol XIII Page 247 Hyderabad State

"The Kapus or Kumbjs the great agricultural Caste in the State number 2953000 persons or 26% of the whole population.

Vol XVI Page 261 and 262, Maderas Presidency "of the Hindu Castes of Madras the largest are the Kapus numbering 25760000 in 1904. They are divided in endless sub-castes

which keep severally apart from one another and usually decline to intermarry or even to eat together"

(Vol XVI Page 436 Maharashtra)

"Maharashtra is the country of the Marathas who from 30% of its population.............. The term is now reserved for the descendants of tne old fighting stock, a hardy and vigorous class once the terror of India, now merged very largely in the cultivating class known as Kumbi......Three million persons in the Kon kan and Deccan returned themselves as Marathas in the census in 1901, and from backbone of the population in the Bombay Presidency, fond of their traditions of deads of valour embodied in the ballads of the country-side. The Maratha peasanty are a frugal and peace loving people content to extort a bare subsistence from the story Deccan uplands or the rocky spurs of the Ghats. At holiday season they make pilgrimages to numerous shrines of saints and heroes scattered over tho country-side & expend sall sums in harmless Merry-making when the business of the pilgrimage has been disposed of. It is possible that the Marathas are connected with the Reddis of the Telugu"

(Vol XVI Page 193 & 194 Mysore State.)

"The Hindus have been arranged into 72 Castes or Classes, of these the strongest numerically are wakkaligars (I287000). The wakkaligars (in Hiudustani Kunbi) are the cultivators or ryots. They include numerous tribes, some of Kanarese & some of Telugu origin. Their headmen are called Gandas.........The wakkaligars are mostly vegetarians and do not drink intoxicating liquor. The Gangadekra who from nearly one half of the class, are purely kanarese, found chiefly in the central & Southern tracts. They represent the subjects of the ancient Gangavans which formed the nuclens of the Ganga Empire. At the present day they are followars some of Siva & some of Vishnu. Next in nnmber are the Morasu Wakkaligars, chiefly in Kolar & Bangalore Distiots. They appear to have been originally immigrants from a District called Morasunad to the east of Mysore whose chiefs formed settlements at the end of the 14th Cenury in the past round Nandidroog.........In the old days many of them acted in the Kandachar or native Militia. They are not only cultivators but some times trade in grain. The Reddis are found chiefly in the East and North and have numerous Sub Divisions. To some extent they seem to be of Telugu origin and have been supposed to represent the subjects of the ancient Rattoyade or kingdom of Rattos".

ఈ దొరతనము వారిచేఁ బ్రకటింపఁబడిన గజట్లను సమన్వయింపఁగాఁ గూర్మి, కున్బి, కాపు, రెడ్డియను పదము లేక జాతీయునకు సంబంధించినవెయని తేలినది. కూర్మ కులావతంసులు సూర్యవంశ క్షత్రియులని వారివారి చరిత్రముల నుదహరించి యిదివరకే నిర్ణయించితిమి. ఇప్పుడు దొరతనము వారిచేఁ బ్రకటింపఁబడిన గజట్లనుదహరించి కున్బి యను నామాంతరముగల రాష్ట్రకూట వంశోద్భవులగు రెడ్డి వారిని సూర్యవంశ క్షత్రియులని నిరూపించుచున్నాము.

బొంబాయి ప్రసిడెన్సిలోని బెల్గాం మొదలగు ప్రదేశములందును మద్రాసు ప్రసిడెన్సిలోఁ జేరిన హైదరాబాదు రాజ్యమునందును, కున్బీలను వారు తమ వంశమును గూర్చి చెప్పునది యేమనఁగఁ బూర్వకాలమునందొకప్పుడు సూర్యవంశజుండగు బలభద్రుని కులజులమైన మేము దిగ్విజయార్థము కొంతకును మఱికొన్ని కాలాంతరములచేతను అయోధ్యానగర ప్రాంతమునుండి దక్షిణదేశమునకు ౧౨౦౦ సంవత్సరముల క్రిందట రాఁబడిన వారమని చెప్పుకొనుచున్నారు”

అను నీ యంశమును ఈ, జీ, జన్, కిన్, సన్, పనాస్క్వాయర్ డిప్యూటీ కమిష్నర్ అండ్ సెటిల్మెంట్ ఆఫీసరిగారి వలన 1886 సంవత్సరము ఏప్రిల్ నెల 26 తేది మెమొ అంది కాష్టస్ ప్రీవిలింగ్ ఇన్ది డిస్ట్రిక్టు ఆఫ్ జాన్సి అను గ్రంథమునందు వ్రాసియున్నారు దీనిమాత్రుక క్రింద నుదహరించుచున్నాము.

Koormees: These people state that they emigrated from the South 1200 years ago. They claim descent from Raja Bal Bhudra Soorajbans, who lived in the Tretrayug, the second age of the world"

[Memo, on the Castes prevailing in the district of Jhansea.]

ఇట్లు రెడ్డి వీరులు (కాంపు, కున్‌బీ, కూర్మీలు) క్షత్రియులనుటకుం బెక్కింటి నాధారము లుదాహరించియున్నాము గ్రంథ విస్తరభీతిచే మిగతవి వ్రాయుమానితిమి.

శాసనములలోం గృత్యవతారికలలో రెడ్డివారు చతుర్థ వంశీయులమని కూడ చెప్పుకొనిరిగదా అదియేల ప్రమాణము కాగూడదను వాదము బయలు దేరును కానం దొలుత దానికి సమాధానము చెప్పవలసియున్నది క్షత్రియ జాతులకు చతుర్థ జాతులకుంగల సంబంధము జెప్ప గలిగితిమేని చతుర్థ జాతులు క్షత్రియులేగాని శూద్రులని తేలదను తలంపుతోం జతుర్థ జాతులకు శూద్ర జాతులకుంగల విభేదములు రాబోవు ప్రకరణమునం దెలిసికొందుము.

నాల్గవ ప్రకరణము

సంపూర్ణము.

శ్రీ

శ్రీరస్తు

రెడ్డికుల నిర్ణయచంద్రిక

ఐదవ ప్రకరణము

రెడ్డివీరులుకొన్ని శాసనములయందుఁగొని 3 గ్రంథములయందుఁ జతుర్థవంశజులనిగలదు కొందఱు విష్ణుబ్రహ్మపాదములనుండి బుట్టినయొక పవిత్రజాతి వారనిచెప్పిరి కాని క్షత్రియులమని చెప్పుకొన 3 ప్రతిశాఖ వారితోడను రెడ్డివారికి సంబంధబాంధవ్యములుండుట వలనను దాముకొని 3శాసనములయందుఁ గొన్ని గ్రంథములయందు సూర్యచంద్ర వంశజులమని చెప్పికొనుటవలనను. క్షత్రియోచితమగు భూపరిపాలనము. శౌర్యదైర్యస్థైర్య పరాక్రమాదులుండుట వలనను వీరిని శూద్రులనుగా విశ్వసింపవచ్చునా యనునంశమును గూర్చి లోతునకుఁదిగి విమర్శముచేయుట ప్రకృతమైయున్నది.

మఃధర్మశాస్త్రములయందుఁ బురాణేతి హాసంబులయందు శూద్రధర్మములీ క్రిందివిధముగా నభివర్ణింపఁబడినవి వానిభావము తొలుతగ్రహింతము శూద్రులనుపాదజులని పు

రాణాదికములు జెప్పుచున్నవి- వీరికి మనపూర్వులొసంగిన హక్కులివి.

,,సూ॥ అథహాస్య వేదముపశృణ్వతస్త్రపుజతుభ్యాం
శ్రోత్రప్రతిపూరణముచ్చారణేజిహ్వాచ్ఛేదోధార
ణేశరీరభేదః॥ ఆపస్తంబసూత్రము

శూద్రుఁడు వేదమువినిన లక్కనుగాని సీసమునుగాని కఱగించి చెవులోఁ బోయవలెను వేదముచదివిన శూద్రుని నాలుకగోయవలెను వేదాధ్యయనముగావించిన శూద్రుని దేహమును ఖండింపవలయును.

,,శ్లో॥ నావిస్పష్టమధీయీతనశూద్రజనసన్నిధౌ''
శూద్రునివద్ద వేదము స్పష్టముగా స్వరబద్ధముగాఁ జను
వందగదు.

శ్లో॥ శ్వక్రోష్టుగార్ధభోలూక శ్యామచ్ఛాగార్త్తనిస్వనే
అమేధ్యశవశూద్రాంత్యశ్మశాన పతితాంతికే॥
యాజ్ఞవల్క్యస్మృతి.

కుక్కనక్కగాడిద మొదలగు హీనజంతువుల ముందుగాని అశుద్ధము. పీనుగు, శూద్రుఁడు కులహీనుఁడులోనగువారి ముందుగాని వేదము చదువరాదు.

,, శ్లో॥ వేదాక్షరవిచారేణ శూద్రస్యనరకంధ్రువం

వేదమునందలి వర్ణము నాలోచించి నంతమాత్రమున శూద్రునకు విధిగా నరకము గలుగుననుట నిశ్చయము.

పరాశరస్మృతి

శ్లో॥ శ్వచర్మణియథాక్షీరమపేయంబ్రాహ్మణాదిభిః ।
తద్వచ్ఛూద్రముఖాద్వాక్యం శ్రోతవ్యంనకదాపిచ ।
పండితస్యాపిశూద్రస్య శాస్త్రజ్ఞానరతస్యచ ॥
వచనంతస్యనగ్రాహ్యంశునోచ్ఛిష్టంహవిర్యథా॥
శూద్రోజ్ఞానావలేపేన బ్రాహ్మణాన్ భాషతేయది
సయాతినరకంఘోరం యావదాభూతసంప్లవం॥

పరాశరమాధవీయము.

కుక్కతోలునందుంబోసిన పాలవలె శూద్రునిముఖతః వచ్చిన మాట నాలకింపరాదు. కుక్క తాకిన హవిస్సువలె శాస్త్రజ్ఞానశాలివాఁడైనను శూద్ర పండితుని మాట మాత్రము గ్రహింపఁదగినదికాదు అజ్ఞానాతిశయముచే శూద్రుఁడుబ్రాహ్మణులతో భాషించెనేని వాఁడు భూతాదులున్నంతవఱకు నరకమునందుంగూలుట సత్యము.

శ్లో॥ శక్తేనాపిహిశూద్రేణ నకార్యోధనసంచయః
శూద్రోహిధనమాసాద్య బ్రాహ్మణానేవబాధతే॥

మనుస్మృతి అధ్యా ౧౦ శ్లో॥ ౧౨౦.

శక్తిగలవాఁడైనను శూద్రుఁడు ధనమునార్జింపరాదు శూద్రునిధనమును బ్రాహ్మణులు హరించినయెడల రాజుదండింపఁగూడదు ఏలయన శూద్రుఁడుధనమునుపార్జించిన బ్రాహ్మణాదులను బాధించునుగాన-

శ్లో॥ ఏకమేవతుశూద్రస్య ప్రభుఃకర్మసమాదిశత్ ।
ఏతేషామేవ వర్ణానాంశుశ్రూషామనసూయయా॥

మనుస్మృతి అధ్యా ౧ శ్లో॥ ౯౧

శ్లో॥ శూద్రంతు కారయేద్దాస్యం క్రీతమక్రీతమేవవా ।
దాస్యాయైవహిసృష్టోసౌ బ్రాహ్మణస్యస్వయాంభువా॥
మనుస్మృతి అధ్యా ౮ శ్లో॥ ౪౧౩

శ్లో॥ అశక్నువంస్తు శుశ్రూషాం శూద్రఃకర్తుద్విజన్మనాం ।
పుత్రదారాలయంప్రాప్తోజీవేత్కారుకకర్మభిః ।
యైఃకర్మభిఃప్రచరితైఃశుశ్రూష్యంతేద్విజాతయః
తానికారుకకర్మాణి శిల్పాని వివిధానిచ॥
మనుస్మృతి అధ్యా ౧౦ శ్లో ౯౯

బ్రహ్మదేవుఁడు శూద్రులకు త్రివర్ణ సేవయేధర్మముగానియోగించెను. బ్రాహ్మణజాతికి శూద్రుఁడసూయఁజెందక సేవఁజేయవలయును శూద్రునిచేతఁ గూలియిచ్చియేని యీయకయేని పనిఁజేయించుకొనవలయును. బ్రాహ్మణులకుఁ దొత్తరికముజేయుటకే బ్రహ్మ శూద్రజాతిని నిర్మించెను. శూద్రుఁడు బ్రాహ్మణజాతి సేవకియ్యకొనకపోయినచోఁ గుటుంబరక్షణము చేయవలసినచోఁ గొయ్యలుచెక్కుటరంగువేయుటలోనగుశిల్పములతోనైన బ్రాహ్మణశుశ్రూషజేసి జీవింపవలయును.

శ్లో॥ శూద్రస్యద్విజశుశ్రూషాపరమోధర్మఉచ్యతే ।
అన్యథాకురుతేకించిత్తద్భవేత్తస్యనిష్ఫలం ॥
పరాశరమాధవీయము

శ్లో॥ వికర్మకురుతేశూద్రాః ద్విజశుశ్రూషయోజ్ఝితాః ।
భవంత్యల్పాయుషస్తేవై నిరయం యాంత్యసంశయం
అధ్యా ౨ శ్లో ౧౪

శ్లో॥ జపస్తపస్తీర్థయాత్రా ప్రవ్రజ్యామంత్రసాధనం ।
దేవతారాధనం చైవస్త్రీ శూద్రపతనానిషట్ ॥
అత్రిస్మృతి అధ్యా ౧ శ్లో ౧౩౩

శూద్రుఁడు ద్విజులకు సేవచేయవలయు నిదే పరమధర్మము ఇందులకు వ్యతిరేకముగా వర్తించిన శూద్రుని జీవనము నిష్ఫలము ద్విజదాస్యముమాని ఇతరకర్మములు చేయు శూద్రులు ఆయుర్విహీనులగుటయేగాక నరకమునందుఁగూడ బడుదురు. జపము తపము తీర్థయాత్రలు సన్యాసము మంత్రసాధనములు దేవపూజలోనగు నారింటిని శూద్రులు స్త్రీలు విడువ వలయునని పైశ్లోకముల భావము ఈయభిప్రాయము లే శుక్రనీతి విష్ణుస్మృతిహారీతస్మృతి పరాశరమాధవీయభాష్యములోనగు గ్రంథములలోఁగలవు విస్తరముగఁజూడఁదలఁచినవారు జయార్థప్రకాశిక 165 పుట మొదలుకొని చూడగలరు బ్రాహ్మణులిటులవ్రాసిరని శూద్రులకు ద్వేషభావము పురికొలుపుట మాయభిమతముకాదు. ఆకాలపు సంఘునియమములట్టివిచేతినున్న అధికార సూత్రములుతొలఁగి పోకుండుటకై క్రింది తరగతులవారిని నిన్నికట్టుబాటులతో బంధించిరి. శూద్రధర్మముల నిట్లుదెలసికొంటిమి శూద్రులెవరో యను సంశయము మన్వాది స్మృతులందును నమరకోశాది నిఘంటువులయందుఁ బ్రతిపురాణమునందును జెప్పంబడినది కావున నిటవిస్తరభీతి వ్రాయమానితిమి.

జీవికార్థమై కొందఱు రెడ్లు (కృషిఁ) వ్యవసాయము చేయుచుండుటచే శూద్రులని అందురేమో "కృషి గోరక్ష్యవా

ణిజ్యం వైశ్య కర్మ స్వభావజం" అను గీతా వచనము నను
సరించి కృషి వైశ్య ధర్మముగాని శూద్ర ధర్మము కానేరదు.
కలియుగమున క్షత్రియులు కృషి చేయగలరని పరాశరస్మృతి
లోని యీ శ్లోకము దెలుపుచున్నది. "క్షత్రియోపి కృషిం
కృత్వా దేవాన్ విప్రాంశ్చ పూజయేత్" పూర్వకాలమున
ఋషులు సయితము కృషిచేసినట్లు శ్రుతిస్మృతీతిహాసముల
యందుఁ గలదు వాటిని గ్రంథ విస్తర భీతిని వ్రాయమాని
తిమి ఇంతవరకు శూద్ర ధర్మము లేవో యనునంశములను తెలి
సికొంటిమి రెడ్డివా రెన్నడేని శూద్ర జనోచితమగు
దాస్యమునకుఁ బాల్పడినటులఁ జరిత్రములనుండి గాని
అనుభవమునుండిగాని నొక యాధారమునేని చూపింపఁగల
మా వేదశాస్త్రానుకూల కర్మాచరణము గలిగినట్లు పేర్కొ
నంబడిన రెడ్డి జాతికిని శూద్రజాతికిని సంబంధమించుకేనియు
లేదు శూద్రులు వేదము వినకూడదనికలదు.

మల్లారెడ్డి వేదము నందలి మంత్రములను వేద విహి
త శివపూజా ధర్మంబులఁ బెక్కింటిని తాను రచించిన గ్రంథ
ములందుదాహరించి యున్నాఁడు రెడ్డి వీరులు క్షాత్రంబుట్టి
పడరణ రంగమున నధర్మవైరి వీరులఁ జండాడిధర్మముల నుద్ధ
రించి మ్లేచ్ఛాప హృతాగ్రహారాదికములు పునఃప్రతిష్ఠించి
ధర్మ సంస్థాపనము నెరపిరి. ఈ విషయమున వేముని యుప్పు
గల్లు శాసనము గాంచి యెఱుంగనగుగాని శిశ్రూష చేసి
జీవించినట్లు కానుపింపదు.

శ్లో: స్త్రీణామనుపనీతానాం శూద్రాణాంచనరేశ్వర
స్థాపనేనాధికారోస్తి విష్ణోర్వాశంకరస్యచ
యశ్శూద్ర సంస్కృతంలింగం విష్ణుంవాపిన మేన్నరః
ఇహావాత్యంత దుఃఖాని పశ్యత్యాముష్మికేకిము
శూద్రోవానుపనీతో వాస్త్రియోవాపతితోపివా
కేశవం వాశివంవాపి స్పృష్ట్వా నరకముచ్యతే॥

అను శ్లోక భావములవలన శూద్రుడుం శివకేశవులం బ్రతిష్ఠింపరాదనియు నొకవేళం బ్రతిష్ఠించినను అట్టివాండు నిహామందత్యంత దుఃఖములకు భాజనుండగుటయేగాక నరకమునందు గూలునని కదా రెడ్డివీరు లెందరో శివకేశవులం బ్రతిష్ఠించి యగ్రహారాదికము లొసంగినట్టుల నాయా దేవాలయముల యందలి శాసనములె దెలుపుచున్నవి. ఈ లక్షణములంబట్టి పురాణ స్మృతీతిహాసంబులలోం జెప్పంబడిన శూద్ర జాతికి సూర్యచంద్ర వంశజులుగా వ్యవహరింపంబడిన రెడ్డివారికి నెట్టి సంబంధము లేదు. రెడ్లనుదహరించు చోట చతుర్థవంశమన శూద్రజాతి కానేరదు క్షత్రియ జాతిలోని యంతర్భాగము, శాస్త్రములంబట్టి వీరిని శూద్రులనరాదు. చతుర్థులకు శూద్రులకుం జాలా భేదము కలదు" అని సుప్రసిద్ధ చరిత్రకారులగు చిలుకూరి వీరభద్రరావుగారొకానొకచో వ్రాసియున్నారు. "శౌర్యంతేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్య పలాయనం దానమీశ్వర భావశ్చ క్షాత్రంకర్మ స్వభావజం" అను భగవద్గీతా శ్లోకము వలన క్షత్రియ ధర్మములు శౌర్యత్వము తేజ

ము, ధైర్యము, నిబ్బరము యుద్ధమున మారు మొగము లేమి త్యాగము ప్రభులక్షణము పరాక్రమము ఇవి క్షత్ర ధర్మము లని పై శ్లోకభావము సర్వ విధముల నిట్టి మహాలక్షణములు రెడ్డివీరుల యందిమిడియున్నవి పై నుదహరించిన గుణ కర్మ లంబట్టియు వెనుకటి ప్రకరణములలో నుదహరించిన సూర్య చంద్ర వంశ క్షత్రియ జాతి సంభవమును బట్టియు విమర్శ దృష్టితోఁ జూచితిమేని రెడ్డివారలు శూద్రులుకారు. క్షత్రియులే యని నిరూపింప నభ్యంతరముండదు. రెడ్డివారు స్వయముగాఁ దాము సూర్య చంద్ర వంశ క్షత్రియులమని చెప్పుకొనుటయేగాక యజ్ఞయాగాదులాచరించినట్టుల శాసన బిరుదముల వలనను యజ్ఞోపవీతాదులును ఋషిగోత్రములు నున్నట్లు రెడ్డిరాణి పత్రికయందలి నీక్రింది వ్యాసము వలనను దెలియుచున్నది.

నాగపుర ప్రాంతపు రెడ్లు.

చాందాఁ మధ్య పరగణాలు ౧—౯—౧౯

ఇచ్చట చాలా వరకు రెడ్లకు యజ్ఞోపవీతములు గలవు మఱియు నైజాం సరిహద్దు రెడ్లతో సంబంధములు కలవు సాధారణముగ నిచ్చటి రెడ్ల వృత్తి వ్యవసాయము అచ్చటచ్చట దేశముఖులును దేశపాండ్యాలును మక్తేదార్లును గలరు. నవనాగరకతగలయువకులు ఉద్యోగములు చేయుట కూడకలదు. ఇచ్చటి రెడ్ల తెగలు నాకుఁ దెలిసినంత వరకు ఇవి పంటరెడ్డి భూరెడ్డి జన్నిదమురెడ్డి పాకరెడ్డి పాకనాటిరెడ్డి ఇలనాటి రెడ్డి వెలనాఁడు రెడ్డి జన్నా రెడ్డి

గోత్రములు

పోకనాటి రెడ్డి పాకనాటి రెడ్డి వెలనాటి రెడ్డి జన్నిదము రెడ్డి	}	జనుపాల సుపాల దళపాల జన్నమ రెడ్డి భారద్వాజ శ్రీరామ శౌనక శ్రీవత్స శివనామ కౌశిక"

నిజామురాష్ట్రములోని రెడ్డివీరులలోఁ గొందఱకు ఋషిగోత్రములు క్షత్రియోచిత రాజ్యపాలనాదులుండుట వలనను వీరిని క్షత్రియులనుటలో సాహసముండఁజాలదు. రెడ్లది నిజముగా శూద్ర జాతియేయైన యెడల క్షత్రియులతో బాంధవ్యము లుండుటయు ఋషిగోత్రములతో వ్యవహరింపఁబడుటయు వేదోక్తోపనయన కర్మాచరణమును సంగతములు కావు. ఇవియన్నియు వీరికిఁ గలవనుటకు నాధారముల నిదివరకె చూపియున్నారము రెడ్లకుఁ బూర్వము యజ్ఞోపవీతములున్న సంగతి యెల్లరకుఁ దెలియుటకై రాజమహేంద్రవరము సమీపమునందలి పాలకొల్లులోని శ్రీ రా రామేశ్వరస్వామి మహాద్వార గోపురమందలి రెడ్డివీరుల రూపుపటము చిత్రించుచున్నారము.

రెడ్డివారు చతుర్థజాతివారనుటకుఁ గారణములనేక లనేక విధములఁ జెప్పుచున్నారు.

ఉత్తరహిందూస్థానమునుండి ఆంధ్రదేశమునకుఁ బల్లవచోళచాళుక్య రాష్ట్రకూటులు. వచ్చిరిగాననిందు నాలుగవ తెగవారనుటకుఁ జతుర్థజాతియని కొందఱు జైనబౌద్ధశైవ

వైష్ణవమతములలో నాలుగవ మతము వారగుటచే బాహుజ
కులిట్లు చతుర్థజాతియనఁ బడెనని కొందఱు:

,,శ్లో॥ వసిష్ఠకౌండిన్యధనుంజయానాం గోత్రోద్భవా కాశ్యప
గోత్రజాతాః శూద్రాఇవాత్యంతగృహీతవేషాః భూపాభవి
ష్యంతికలౌయుగేహి॥

అనుశ్లోకము వలన క్షత్రియులలో వశిష్ఠ కౌండిన్యధ
నుంజయ కాశ్యప గోత్రజులు శూద్రాచారులై కలియుగమున
వర్తించగలరని తెలియును, ఇందలి నాల్గవగోత్రముచోళులది
చోడులలోచంద్రాదిత్యుఁడను రేనాటిచోడుఁడు. సూర్యవంశ
క్షత్రియుఁడయిన కరికాలచోడుని వంశజుఁడనని చెప్పుకొనెను
ఇతఁడు కాస్యప గోత్రుఁడు సింహధ్వజుఁడు, సింహధ్వజము
రాష్ట్రకూటల చిహ్నము రేనాటిచోడులే రేనాటిరెడ్లకు
మూలపురుషులు రేనాటిరెడ్లది సింహధ్వజమే కాశ్యపగోత్ర
ము నాలుగవ గోత్రము, యీగోత్రపు రాజన్యులు నాయకు
లుగాఁగల తెగనేచతుర్థజాతియని కొందఱును, రెడ్లనుదహ
రించు చతుర్థపదము శూద్రజాతిపదము కాదనుటకు వ్యుత్ప
త్తులు సాధించియున్నారు వీటిలో కాశ్యపగోత్రజులే నాయ
కులుగాఁగల తెగచతుర్థులన్నదే సమంజసంబుగానున్నది.

ఇందుచే రెడ్లనుచెప్పు చతుర్థపదము శూద్రపదము
కాదని స్పష్టపడును.

కాకతీయులు చతుర్థులని కొన్ని శాసనములు,
సూర్యకులజులని కొన్ని శాసనములుగలవు.

చోళులు సూర్యవంశక్షత్రియులనుట చరిత్రప్రసిద్ధముఁ చోళుల పూర్వుఁడగు కరికాలుఁడు కాకతీయులకు స్వయితము పూర్వుఁడయినట్లుపాకాల మొదలగు శాసనములందు గలదు నందుపాకాల శాసనము నీ క్రింద నుదహరించుచున్నాము.

పాఖాలశాసనము

1 స్వస్తిశ్రీ సజయాత్యేకలభము
2 ఖో యః కటతటమదము
3 దితనివదగణ దనితైః
4 పూరయతి ంగ శంఖంస్వభ
5 జననిరత జనసకలపేశ
6 లవిభూత్యై॥ శ్రియందద్యాద్వరాం
7 హోవఃసింధోర్యస్యాన్యోద్ధతస్య
8 భూఃముహుర్వార్త మకరోత్తోప్రతే
9 లగ్నశైవల విభ్రమం॥
10 భూయాద్ద ం దాఽలావ
11 జగతినిర్ ర్ధ ధామత్రయస్త్రింశ
12 తోర్కటితె సతాంసుమనసా
13 మాయుష్య కాషధం॥ ఆకాశ
14 వ్యపదేశధూ వేజటాలంకా
15 రగంగాపయః లోలై కలకల్పితచ్ఛ
16 దనిభానంగ మ చాంద్రీకలా॥త
17 స్మాధ్యాన్మిహి జగజకేసరివిభ్ర
18 మంగణపత్ని నీంద్రస్యశాస
19 నంచక్రవర్తి ॥ శ్రీరాద్ధియద్ధ

20 కోధఃకుహారమవిరతం దిత్సురం
21 గత్వరంగంత న్స్వానోయోగనిద్రామివ
23 తస్నేత్రాత్పద్మమిత్రం సమజనిభు
24 వనధ్వాంతజం బాలజృంభాగాధా
25 వష్టంభముష్టింధయకిరణర్ఝు
26 రీసానుమాన్భానుమాలి॥ మను
27 రభవదముష్మాదాదిమక్ష్మాప
28 తీనాంస్థిరనియమిత చాతుర్వర్ణ్య
29 ధర్మవ్యవస్థఃత త్రైవపురవరం భోరా
30 శిభిర్జాతులోకేన ఖలుయదుపది
31 ష్టోలంఘ్యతేనీతిమార్గః॥ పశ్చాత్త్వద్వం
32 శజగతిమశేషదనిత రక్ష్మాభృదిక్ష్వ
33 కుర్వీంవజ్రినావాస్త్రాదైత్యాది
34 ఐమసిలతయాజన్యజిహ్వాలబాహు
25 యాత్రాయాంయస్యధాటీచటు
36 లహాయఘటా ధూళీవారైరకౌరై
37 రప్యాసీచ్చక్రవాలఃక్షితిభృదనుక
38 లంపాంసులోత్సంగశృంగః॥
39 తస్మిన్నజనిమాంధాత ఐంశేరాజ
40 మహోభుజః మామయందాస్యతీ
41 త్యూర్వీస్వీయం (   ) యస్యస్తునందీ
42 తద్వంశ్యానంశు మాలిగరఇవ
43 సగరశ్చైత్రావానామధా సీ॥న్నాసీ
44 రైకౌంగవీరా యితసఖవిలసత్భడ్గమే
45 ఘూంకురాశఃఃభాఽదంభోనిధేఃక్ష్మాం
46 సకృదుదహారదిత్యాది కోలస్వ

47 యుగయోభూభృద్వ్యస్తోమవా
48 తారయదకృతఘనస్వాంసలీలావ
49 తంసం॥ అజనిజనని తస్మిన్
50 శైవలిసిధరావితరణమణిశ్రేణి
51 నిశ్రేణిరూపతపోబలః హారిదిభ
52 ఘటలానోద్గాఢ భ్రమప్రతి పాదనక్షమో
53 న్నతజయస్తంభః క్షోణీపతిసభగీర
54 థః కులేతస్మిన్నాసీదతుల బలశాలీదశరథః
55 సురస్త్రీసంగీతప్రస్ఫురభుజవిక్రమ
56 కథః మరుత్వత్ప్రీత్యైయోవ్యతనుతర
57 ణిశంబరంశిరఃకరోతిభిః
58 క్రోధిక్కృతమిత పుటీమంబరతటిం
59 తస్మాత్త్రితాత్రయాణాం సమజ
60 నిజగతాంజంగమ స్థావరాత్మ వ్యక్తా
61 త్మాసాధ్మ లక్ష్మీః కృతజగదమితాప
62 ద్వారామస్సరామః సింధూ
63 గంత్రిపథం యోవ్యతను తప్స
64 ఘనాసేతు నాయాతుధానాన్
65 అఖ్యాశేషానకాషీత్క్రమ పరమకరో
66 ద్యంతకాస్యేదశాస్యం ॥ ఉదభవద
67 ధభూతలైక వీరస్తద భిజనేకలి
68 కాలచోడదేవః ప్రణాతిషుచరణ నృ
69 పాయధీయశా ద్విగుణ మవాదలయ
70 న్క్రిరీట భాగా॥ సమజనికిలితస్మి
71 లేనరేంద్రదయులగిరి సాంద్రబుజోధదు
72 జయాఖ్యః ప్రతితుటికిలయాం ప్రణ

73 మ్యభూమ్యాపదమల భంతసీ మా
74 త్క భూమి పాలc రాజ స్తస్య విరా
75 సీత్పునరభిజననే జైత్రలక్ష్మీ నివా
76 సోలక్ష్మీవాన్యా స్వపాదప్య (ద్య) హిత
77 గజఘటకేసరి ప్రోలరాజః
78 యస్య జ్ఞా దెనిద త్తే పదమవ
79 నిభ్య ంమూ ర్తి భిద్యంతిజైత్ర స్తం
80 భూ జృంభమాణః ప్రతీహారి
81 దశ గజ.................. స్తుత్వా
82 లగ స్మిన్నా జనికిల మ్రదదే
83 వక్షి ఃసాంద్రాంరాత్రా వివా
84 వా ంతితరాం చంద్రికాం
85 యు ః కించాస్ వాదశాశా
86 కు హరుమాః ప్రేంఖదంశు
87 ప్ర న్బాజా ద్వాదశాక్యవ్యతిక
88 ర ాఢతాపః ప్రతాపః॥త
89 తే ముద్రో త్తరలతరతర
90 ం సంక్రీడ ధ్వ్యాఢ సే
91 న నకటికానేమి సీమంతి
92 తె ాప్పృథ్వీం నిర స్తేతర ధరణీపతి శ్రేణి
93 మ ంతస్నేకాతప్రతానుది
94 తని మహాదేవరాజః
95 అ దేవ స్తస్య పుత్రాంధరిత్రీం।
96 చి శేష క్ష్మాభృతాం చక్రవర్తి
97 అ ప్రాఢిమభ్యేతి భా
98 నా తభాని సాస్వారాజన్య

99 సత్రాకోలంకో భూన్మృగాంకోనవస

100 తికమతే శ్రీరతి శ్రీవరాహ ప్రాప్తో

101 నైషాప్రియ * * * * * *

222 శ్రీమత్కాకతి రాజవంశభజనఖ్యా

223 తాత్మవంశ క్రమః శ్లాఘా సంతతి

224 శాసనంకవయతాం యశ్చక్రవర్తి

225 ఖ్యాతాత్ తస్మిన్ శ్రీజగదాశీముమ్మ

226 డిరపాదస్యాం పురిప్రోన్నతం సౌ

227 ధంపంచనివ ర్తనానిచ సదాశిష్టా

228 నిసస్యశ్రియాః॥

229 ఈ శాసనము చెప్పినకవి చక్ర

230 వర్తులకు ముమ్మడయ్యంగారు

231 ఇచ్చిన అయినుమలు

232 తులుస్వస్తి శ్రీ

శ్రీమహా విష్ణువునేత్రమగు సూర్యునివంశమున మనువుఁ ఇక్ష్వాకువు మాంధాతసగరుఁడు భగీరథుఁడు దశరథుఁడు శ్రీరామచంద్రుఁడు కరికాలుఁడు దుర్జయుఁడు ప్రోలరాజు రుద్రదేవుఁడు మహాదేవరాజు గణపతిదేవుఁడు జనించిరను భావముగల యీశాసనము, మఱికొన్ని ఇతరశాసనములవలనను సువ్యక్తమగుటచే గాకతీయులు చోళులనుటలో సందేహము లేదు. కాకతీయవంశసంభవుఁడు మహాదేవరాజు కొమారుఁడగు మల్యాలగుండదండనాథుని భార్య వేయించిన వడ్డమాను శాసనములో గాకతీయులు చతుర్థులనికలదు. శివదేవమహా

ముని శాసనములో సూర్యవంశజులని కలదు వీటినన్నిటిని స మన్వయించి చూచితిమేని నాల్గవ తెగవారను పదమునకే చతుర్థపదము పయోగించినట్లు గనుపట్టుచున్నదని పూర్వము జెప్పినదానికిది బలము నిచ్చుచున్నది.

వెలనాటికులోత్తుంగచోడ గాంగేయ గొంకరాజు (మూడవగొంకరాజు) చతుర్థుడనిగలదు. వీనికి హైహయ వంశ జుడగు గోనబుద్ధరాజు కూతురగు జయాంబిక భార్యయగుట చే వెలనాటివారలు క్షత్రియులౌనిటగూడ వెలనాటిచోడుల యందుపయోగించిన చతుర్థపదము పూర్వోక్తవిధమైన తెగ కేకాని శూద్రపరముగాదు.

గణపతిదేవుడు తనబిడ్డను వెలనాటి చోళునకునిచ్చి నటులగలదు తనకంటె తక్కువవానికి దనబిడ్డ నిచ్చుట వలను పడదుగాన వెలనాటి చోడులు క్షత్రియులనుటకిది రెండ వయాధారము. వెలనాటి చోడులయందుపయోగించిన చతు ర్థపదము శూద్రపరము కాదనుటకు నయితమిది యాధార మే, కార్తవీర్యుని వంశ్యుడు పలనాటి వీరులలోని వాడును అగునలుగురాజు క్షత్రియుడు. ఇతడు వెలనాటి చోడుల బిడ్డ యైన మైలాంబనుంబెండ్లి యాడుట వలన వెలనాటి చోడు లు క్షత్రియులనుటకు సంశయములేదు వీరియం దుపయోగిం చిన చతుర్థపదముపై తెగకు సంబంధించినవే కాని శూద్ర పరము కాదనుటకు నిది మూడవయుదాహరణము.

క్షత్రియవంశమండనుఁడగు కాకతి గణపతి దేవరాజు తనకుమార్తెయగు గణపాంబను ధరణికోటరాజగు మహామండలేశ్వర బేతరాజునకిచ్చి వివాహమొనర్చెను. గాన ధరణికోటవారలు క్షత్రియులే ధరణికోట ప్రభువగు కోటకేతరాజు వెలనాటి చోడగొంకరాజునకు మేనల్లుఁడగుటచే వెలనాటి చోడులు క్షత్రియులే వీరియందుపయోగించిన చతుర్థపదము శూద్రపరముకాదనుటకును ముందుఁజెప్పిన తెగలకు సంబంధించినదనుటకిది నాల్గవయాధారము, ధరణికోట కేతరాజు వంశజుఁడగుగన్న భూపాలుఁడు చంద్రవంశజుఁడనియు నిదివరలోఁ నుదాహరణ పూర్వకముగా వ్రాసియున్నారము. గన్నభూపాలుఁడుతన పుత్రికయగు సూరాంబికను పెదకోమటి వేమారెడ్డికిచ్చిపెండ్లిచేయుటవలనను వేమారెడ్డి సూర్యవంశజుఁడని లోగడనుదహరించిన తిరువళ్ళూరి శాసనమువలనను రెడ్డివారు క్షత్రియులనుటస్పష్టము. రెడ్డివారలయందుపయోగించిన చతుర్థపదముకూడ శూద్రపరముకాదనియు బూర్వోక్తమైన తెగలకు సంబంధించిన దనియుఁగ్రహించవలయు నిట్టి యాధారములు పెక్కులు గలవు దిక్ప్రదర్శనముగాఁ గొన్నిటిని మాత్రము నుదాహరించితిమి.

రెడ్డివారలు సూర్యచంద్రవంశజులమనియు. రాష్ట్రకూటులమనియుఁ జెప్పికొనిరి. యజ్ఞోపవీతములు తమకుండినట్లు తమవిగ్రహములకు యజ్ఞోపవీతములు చెక్కించుకొనిరి.

యజ్ఞోపవీతములు దాల్చి బ్రహ్మకర్మను సారులై మొన్న టిదాకను కొందఱు నేటిదాకనున్నరని మెఱుంగవలయు మొన్న రాజకీయ రంగములందు గూడ రెడ్డిజాతి క్షత్రియ జాతియని స్థిరపడినది. ఈయంశము నీక్రిందనుదాహరింతుము.

చిత్తూరు జిల్లావాయిల్పాడు తాలూకావాయిల్ పాడు గ్రామములోనున్న దేవాలయమున జరుగు మర్యాదల విషయమై రెడ్లకును వైశ్యులకును వివాదములు జరిగి రెడ్లు క్షత్రియులు గారనియు కాబట్టి వైశ్యులమగు మాకేముందు మర్యాదలు జరుగదగియున్నవనియు నిట్లు వివాదములు గలుఁగజేసికొని రచ్చలకెక్కి తుదకు రెడ్లమీద వైశ్యులు అభియోగము దెచ్చిరి. ఇట్టియభియోగము కోర్టులో రెడ్లు మొదలగువారు. క్షత్రియులని రెండవ మర్యాదను పొందుటకు వీరే తగియున్నారనియు జయార్థప్రకాశిక మూడవభాగము ప్రచ్ఛన్నరాజకుల నిర్ణయమను నీ గ్రంధమును బట్టియు మఱికొన్ని యితర గ్రంధములంబట్టియు నేటికి రెండుమాసముల క్రిందట తీర్పు చెప్పుట కలిగినది ఈవిషయము శ్రీస్వామి భక్తానంద సరస్వతిగారి వల్లను మ.రా.రా.చింతలపాటి రఘునాధరెడ్డిగారు శ్రీవారిపేర వ్రాసిన యుత్తరముల వలననుఁ దెలియుటయైనది.

ఇందులోని వాది ప్రతివాదులనుగూర్చి సాధ్యమైనంత లో నీక్రిందవ్రాయుచు మిగత గ్రంధమంతయు మున్ముందుఁ బ్రకటించుచున్నాము.

వాదులు	ప్రతివాదులు
1 పోశెపల్లి వెంకటరామయ్యసెట్టి వగైరా వైశ్యులు	1 చింతలపాటి నారాయణరెడ్డి
	2 చింతలపాటి కృష్ణారెడ్డి
	3 చింతలపాటి రఘునాధరెడ్డి

జయార్థప్రకాశికానుబంధము.

ఇంతియేగాక రెడ్డివారి ఆచార్యులు సయితము రెడ్డి వీరులు క్షత్రియులని వ్రాసియిచ్చిన యభిప్రాయముల నీ క్రిందనుదహరించుచున్నాము.

శ్రీమన్మహామహీ మండల మండనాయమానంబగు నీయాంధ్రమండలంబున నమిత బాహుబల పరాక్రమ తేజోవంతులయిపృథ్వీ పరిపాలనంబొనర్చినప్రఖ్యాత చారిత్రులలో రెడ్డిరాజుల ప్రస్థానంబలంకరించిరను విషయంబును చరిత్రలనెఱింగిన మహనీయుల కెల్లరకు విశదంబైయుండుటచే మఱల నావిషయమంతగాఁ జెప్పుటననవసరము ఇట్టిఉత్తమక్షత్రియులగు రెడ్డివంశములో వామనపాల గోత్రోద్భవులగు కోనాలవారున్ను చక్రపాల గోత్రోద్భవులైన ద్వారంపూడివారున్ను తామసపాల గోత్రోద్భవులైన సత్తివారు మొదలగువారనేకులు చిరకాలమునుండి మాశిష్యులై మమ్ములఁ బూజించుచుండిరి మేము సంచారార్థమై రుధిరోద్గారి సంవత్సర మాఘ శు ౧౫ కుమారుచేరు పంచకములోఁ బ్రవేశించగా పైనుదహరించిన మాశిష్యులు కొందఱు తమ ఆచారవ్యవహారాది ప్రక్రియలుగల కొన్ని గ్రంథరాజములను కర పత్రికలను విమర్శనార్థమై మాసన్నిధికి తీసికొని వచ్చినందున మాశక్త్యానుసారము విమర్శించి మదీయాశయము ప్రజాలోకమునకు వెల్లడించుటయేమనఁగా వీరికిమేము చిరకాలమునుండి గురువులమై యుండుటచే వీరి పూర్వులకు మాపూర్వులును వీరికిమేమును వేదమంత్రములు పఠింపఁజేయుచుండుటచే మేము నూతనముగా వీరికి వేదోక్తార్హతఁదెచ్చి పెట్టవలసినంత అవసరముండదు ఇక వీరిక్షత్రియత్వము విచారించి చూడవీరు సూర్యవంశక్షత్రియోత్తములని అనేక శాసనములు శాస్త్రములు ఘోషించుచుండుటయేగాక వీరిగుణ గణములంబట్టియు నాచారములంబట్టియుఁజూచిన నెట్టిమూర్ఖుండయినను క్షత్రియులుకాదనబోరని మాయభిప్రాయము యిదియేగాక వీరుత్తర హిందూస్థానమునుండి బయలుదేరుటకుఁ బూర్వమునుండియు వీరలపూర్వులచారిత్ర మించుక జ్ఞప్తియుండుటచే వీరు సూర్యవంశపు క్షత్రియ సంజాతులని పలుకుట కొంతమాత్రము వెనుదీయ

జాలము. అనేక శాసన ప్రమాణములతో శ్రీమత్పరమహంసస్వామి. జి. యస్. బి. యను యతిశేఖరునిచే ంచియింపఁబడిన ప్రచ్ఛన్న రాజకుల నిర్ణయమను గ్రంథరాజమునుబట్టి చూచినచో సర్వము. విదితమగుచు నేయున్నది. ఇదఃపరమదంతే వాసినాం వేదోక్తాశీర్వచన ప్రక్రియాభవంతు.

తణుకు తాలూకా
ఖండవెల్లి పోష్టు
15—8—1824
} చాగంటి బాసయ్యవార్లంగారి కుమార్లు వీరభద్రయ్యవార్లు. వ్రాలుకొత్త పల్లి అగ్రహారము.

శ్రీమతేరామానుజాయనమః

మకాంమాట్టేరు. రామానుజాయనమః యేడిదిసివారు సీతానగరం.

శ్లో॥ నిజవాజ్ఞ ఘనర్ధళితోరుమద ప్్రతివాది భయంకర భీకరాగ్యః।
నినదత్యఖిలాగ మసార మసారగు రూత్తమ కేసరిరాట్।

శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యోభయవేదాంత ప్రవర్తకులైన శ్రీమాన్ శ్రీమత్తిరుమల పట్లేరమూడి రంగాచార్యులు అయ్యంగార్లవారి అభిప్రాయము.

మాతిరుమాళిఘ సంబంధులును. భగవద్భాగవతాచార్య కైంకర్యప్రపన్నులున్ను మాముఖ్య ప్రియశిష్యులునగు మాట్టేరు పంచకపురనివాసులును భూమంచిరెడ్లును చక్రపాల గోత్రోద్భవులైన చిర్లవారగు మీయావన్మందిని మేము స్వమతానుసారముగా ననేక మంగళాశాసనములు కృపఁజేసి వ్రాసియిచ్చిన సన్మానపత్రిక.

ప్రస్తుతములో మేమిప్పుడు మీగ్రామమునకు క్షేంచేసియుండఁగా మీరు క్షత్రియులనియు వేదోక్తాచారగలదనియు మీకాప్తులగు బంధువు

అయొక్క ఆచార్యలు మొదలగువారు లిఖిత పూర్వకముగా నిచ్చిన కర పత్రికలున్ను మఱికొన్ని గ్రంథములున్ను మాసన్నిధినుంచి దేవరవారుకూడ మదీయ్యాచారముఅను ఈ గ్రంథములను పరిశీలించి మాకందుకర్త్వ తగల దేని తాముకూడా అంగు కంగీరించివట్టుగా నొక పత్రికా పూర్వకము గా శ్రీముఖము సాయించవలసినదని కోరినందున మీరు తీసుకవచ్చిన ఆ యా గ్రంథములను మాశక్తి కొలది పరిశీలించి చూడగలిగితిమి. మనమతో ద్ధారకులున్ను శ్రీభాష్యకారులును భగవత్ప్వమానులునగు శ్రీమద్వేదేత్యాది శ్రీమాన్ రామానులజులవారు మనవిశిష్టాద్వైతభాష్య ప్రతిష్ఠాపనము కృప చేసినది మొదలు మా మొదలగు దాసానదాసులకు స్వాయమాచార్య త్వము కృపచేసి యున్నందునఁ దత్ప్రభృతి మీ మొదలగు మా మీవంశము లకు శిష్యాచార్య సంబంధము పారంపర్యాయముగ వచ్చుచున్నది తత్ప్ర భృతి నేటిపర్యంతరము మా పూర్వ్వులు మీపూర్య్వులకు మేము మీకున్ను ఆచార్య్య పురస్కారముగాఁ జేయఁదగిన ఉపదేశమంత్ర గ్రంథకాలక్షేప ములు నాయావిధుల ననుసరించియే జరుపుచున్నాము. అనగా మీవారల కుఁపంచ సంస్కారత్వము కలుగజేసిన సమయములందు పదేశింపఁదగిన అష్టాక్షరీమంత్రమును వేదచోదితముగానుపదేశించుచుండుటచే వేదోక్తార్హత వేరుగఁదెచ్చి పెట్టవలసినంత అవసరముకానరాదు కాబట్టిమేము ఆయా ఆచార్యులిదివరలో మీవారలకునిచ్చిన కరపత్రికలను మీరిప్పుడు మాదగ్గర కుఁదీసికొనివచ్చిన గ్రంథరాజములనుఁబరిశీలించచూడ భాగవతాజ్ఞోల్లంఘ నచేయుటయున్ను మీరుతీసుకవచ్చిన గ్రంథములఁ బరిత్యాగముజేయుట యును మీయాచారతిరస్కారము బహులోపమని మాకుఁగూడతోచుట యేగాక మీరాచరించెడి ఆచరణయె బాగుగానున్నట్లు పూర్తిగా మదీ యాశయంబగుటచే మేముకూడ అంగుకంగీకరించి యీ మంగళాశాసన పత్రిక వ్రాసి మీకు సాయించడమైనది.

శ్రీమద్వేమార్గేత్యాది శ్రీమాన్ శ్రీమత్తిరుమల పల్లేర్లమూడి
రంగాచార్యులు అయ్యగార్లు

శ్రీమతే రామానుజాయనమః

ఆర్యులారా దిః 14-2-1922

మేము సంచారముచేస్తు కృష్ణజిల్లా మార్టేరుగ్రామములో మకాం చేసియుండగా మాశిష్యులు కట్టిపెదవెంకన్న యీబాపయ్య కట్టిసూరయ్య మండబాపిరెడ్డి గొలుగూరిపెదసోరన్న ద్వారంపూడివెంకయ్యావర్మ, వగయిరాలు వారుఅందఱు దిన 13-2-1922 సం॥ సోమవారము రాత్రి మాసన్నిధికి వచ్చి మేము క్షత్రియుల మనియు మాకువేదోక్తముగా ఆశీర్వచనము ,వగయిరాలు చేయవలసినదనియు నుడివిమాకుఁ గొన్నిగ్రంథములు చూపినారు ఆగ్రంథములనుబట్టి వారిఆచారమునుబట్టి చూడగా నాప్రకారము మామనంబునకుఁ దోచినందువల్ల వారికి వేదోక్త ప్రకారముగా ఆశీర్వచనము వగయిరాలు చేయుటకు మేమంగీకరించడమైనది

వల్లాని చక్రవర్తుల నంబెరుమాళ్ళాచార్యుల అయ్యవార్లంగారు మకాం నూజవీడు కృష్ణాజిల్లా.

శ్రీగాములు

స్వగ్రామముకొత్త దిః 28-2-1922

పల్లిఅగ్రహారము మకాంవెలగలేరు.

ఆర్యులారా, కృష్ణాజిల్లా నర్సాపురం తాలూకా వెలగలేరు గ్రామములో పిన్నమరాజు బలరామయ్యగారి యింటివద్ద మేముమకాం సంచారమునిమిత్తము చేస్తియుండగా మాశిష్యులు పడాలవారు, ద్వారంపూడి వారు, సత్తివారు. ఇందరిలోను పడాలవెంకన్న కుమారుఁడు అమ్మిరెడ్డి

వర్మ, 28_2-1922 సం॥ గురువారము మార్టేరుగ్రామకాపురస్థులు వేలగల సుబ్బారెడ్డివర్మ, సత్తిసాంబారెడ్డివర్మ, వగయిరాలతో కలసివచ్చి మాస న్నిధానంబున మేముక్షత్రియులమనియు వేదోక్తవిధిగా ఆశీర్వచనము వగయిరాలు మాగురువుగారి వల్లను పొందియున్నామని నుడివిమాకుఁ గొన్ని వారిగురువువల్ల పొందిన కరపత్రదృష్టాంతము వగయిరాలు చూపినారు. వాటినింబట్టి వారిఆచారమునుబట్టి చూడగా మాకునునమ్మకతోచి వేదోక్తవిధిని ఆశీర్వచనముచేయుటకు నంగీకరించడమైనది.

ఇట్లు,

చాగంటిభీమయ్య అయ్యవారు తెనాలి తాలూక కండవెల్లి పోష్టు కొత్తపల్లి.

శ్రీమతేరామానుజాయనమః

స్వగ్రామము . ది 25—1—1922

రాఘవపురము మకాంమార్టేరు

మహాశయులారా!

కృష్ణాజిల్లా తణుకు తాలూక మార్టేరుగ్రామములో మాశిష్యులకో అకువెళ్ళిగాదెవారి సత్రములో మకాంచేసియుండగా మాప్రియశిష్యులైన కట్టిబ్రహ్మయ్యవర్మ, వెంకన్నవర్మ, చిన్నఅప్పలరెడ్డివర్మ, సత్యారెడ్డివర్మ, మొదలగువారలు దిన 24_1_1922 మంగళవారము మాసన్నిధికివచ్చి అయ్యా, మేముక్షత్రియులమనియు మాకువేదోక్తప్రకారమాశీర్వచనము వగయిరాచేయవలసియున్నదనియు నుడివిజయార్థప్రకాశిక మూడవభాగము ప్రచ్ఛన్న రాజకులనిర్ణయమును జయార్థప్రకాశికాను బంధమునిచ్చిరి ఆగ్రంథములను మేముపరిశోధించి చూచుటయేగాక వారి ఆచారమును బట్టి నీపైగ్రంథములనుబట్టిన్ని వారికి వేదోక్తవిధి కర్హతగలదని మామదికిఁ దోచుటయేగాక జయార్థ ప్రకాశికానుబంధములో నింతకుఁ బూర్వము

శ్రీమద్వైదమార్గప్రతిష్ఠాపనాచార్యోభయవేదాంత ప్రవర్తకులైన గుదిమెళ్ళ శ్రీమాన్ తిరుమలపెరుమాళ్ళాచార్యులవారు వారిశిష్యులకు వేదోక్తప్రకారము కార్యక్రమములు జరుపుచున్నట్లు వ్రాసియుండుటచే నాప్రకారము మాకు నొకపత్రికవ్రాసియిచ్చివేదోక్తప్రకారముగా ఆశీర్వచనము వగయిరాచేసి యిటులనే మాసాంఘికులకుగూడ బోధించి వేదోక్తప్రకారము కార్యక్రమములు జరుపపలసినదని మాశిష్యులుగోరగా వేదోక్తప్రకారము ఆశీర్వచనము వగయిరాచేసి యీపత్రికవారికి వ్రాసియివ్వడమైనది.

ఇట్లు

నల్లాంచక్రవర్తుల నరసింహాచార్యుల అయ్యవార్లంగారు

25-1-1922 } స్వగ్రామము రాఘవపురము ఏలూరు తా॥ చింతలపూడి పోష్టు

సన్ ౧౩౪౩ హిజిరిలో నైజాంప్రసిడెన్సి బాబెహుకుమతునందు రెడ్లనుదక్కను క్షత్రియులని న్యాయాధికారిచేత నిర్ణయింపఁబడినది, ఇట్లు రెడ్డిజాతి సత్క్షత్రియజాతియని వెల్లడియగుచుండ రెడ్డిజాతి శూద్రజాతియనుటయు నజ్ఞాన విభ్రాంభితమే కాని మఱియొండుకాదు.

అనవేమారెడ్డి అఘుమర్షణ స్నానమొనరించినట్టుల కాశీఖండము నందలి క్రిందిపద్యముబోధించుటచే రెడ్డివీరులు క్షత్రియులనుటకు సందియముండదు.

సీ॥ త్ర్యంబకాచలకన్య కాంబూపురంబున
వఘుమర్షణస్నానమాచరించి।
నిద్ధమైనమదుంగ్రుష్ట్రాక్యవిధోపతి
కనకమేఖలతోడఁగటిఘటించి।

మూలమంత్రాక్షరంబుల భూతిమంత్రించి
పుండ్రకంబులు ఫాలమునధరించి ।
శ్రోత్రముత్యములతో రుద్రాక్షమాలికా
నష్టోత్తరశతంబు నఱుత దాల్చి ।

పుండరీకాసనమునఁగూర్చుండి శంభు ।
నర్చనము సేయునపుడు మహాప్రమథుఁడు ।
చాలనొప్పారు రెండవ శంభునట్లు ।
వీరనారాయణుఁడు రెడ్డివేమవిభుఁడు ॥

శా॥ చంచల్లీలలహస్తకంకణమణిచ్ఛాయల్ పిసాళింపఁబూ ।
జించున్ వేమమహీవిభుండు నవరాజీవంబులన్ గల్వలన్ ।
ప్రాంచత్కాంచన పుష్పకేసరముల ప్రాసాదపంచాక్షరిన్
మంచున్ గొండయనుంగు బెండ్లికొడుకున్ మధ్యాహ్నకాలంబునన్ ॥

కాశీఖండము శ్రీనాథునిది

పై పద్యములయందు వేమభూపాలుఁడు నిత్యమునఘమర్షణస్నానము పంచాక్షరిపూజ జేయువాఁడని తెలుయును. పంచాక్షరిపూజ "ఓంనమశ్శివాయ" యనుప్రణవ పంచాక్షరి పదోచ్చారణాధికారము శూద్రులకు లేదుకాన పంచాక్షరిజపము రెడ్డివీరుఁడుచేయుట క్షత్రియత్వమునకుఁ దార్కాణము ఇక అఘమర్షమణస్నానముఇది బ్రాహ్మణుఁడు క్షత్రియుఁడు చేయఁదగినవారు శూద్రునకీ స్నానాధికారము లేదు. "సీ. సచ్ఛాత్రుఁడగుచు నిచ్చలులేచియయ్యేటన ఘమ్మర్షణ స్నానమాచరించి" అని ప్రవరాఖ్యుని అఘమర్షణ స్నానవిధి ప్రశంసింపఁబడినది అఘమర్షణస్నానము వరుణసూక్త

శ్రీమతేరామానుజాయనమః

ఆర్యులారా   ది 14-2-1922

మేము సంచారముచేస్తు కృష్ణజిల్లా మార్టేరుగ్రామములో మకాం చేసియుండగా మాశిష్యులు కత్తిపెదవెంకన్న యీబాపయ్య కత్తినూరయ్య మండబాపిరెడ్డి గొలుగూరిపెదసోరన్న ద్వారంపూడివెంకయ్యవర్మ, వగయిరాలు వారుఅందఱు దిన 18-2-1922 సం॥ సోమవారము రాత్రి మాసన్నిధికి వచ్చి మేము క్షత్రియుల మనియు మాకువేదోక్తముగా ఆశీర్వచనము వగయిరాలు చేయవలసినదనియు నుడివిమాకుఁ గొన్నిగ్రంథములు చూపినారు ఆగ్రంథములనుబట్టి వారిఆచారమునుబట్టి చూడగా నాప్రకారము మామనంబునకుఁ దోచినందువల్ల వారికి వేదోక్తప్రకారముగా ఆశీర్వచనము వగయిరాలు చేయుటకు మేమంగీకరించడమైనది

నల్లాని చక్రవర్తుల నంబెరుమాళ్ళాచార్యుల అయ్యావార్లంగారు మకాం నూజవీడు కృష్ణాజిల్లా.

శ్రీరాములు

స్వగ్రామముకొత్త   ది 28-2-1922

పల్లిఅగ్రహారము   మకాంవెలగలేరు.

ఆర్యులారా, కృష్ణాజిల్లా నర్సాపురం తాలూకా వెలగలేరు గ్రామములో పిన్నమరాజు బలరామయ్యగారి యింటివద్ద మేముమకాం సంచారమునిమిత్తము చేసియుండగా మాశిష్యులు: పడాలవారు, ద్వారంపూడివారు, సత్తివారు. ఇందరితోను పడాలవెంకన్న కుమారుఁడు అమ్మిరెడ్డి

వర్మ, 28-2-1922 సం॥ గురువారము మార్టేరు గ్రామ కాపురస్థులు వేలగల సుబ్బారెడ్డివర్మ, సత్తి సాంబారెడ్డివర్మ, వగయిరాలతో కలసివచ్చి మాస న్నిధానంబున మేముక్షత్రియులమనియు వేదోక్త విధిగా ఆశీర్వచనము వ గయిరాలు మాగురువుగారి వల్లను పొందియున్నామని నుడివిమాకుఁ గొ న్ని వారిగురువువల్ల పొందిన కరపత్రదృష్టాంతము వగయిరాలు చూపి నారు. వాటినింబట్టి వారిఆచారమునుబట్టి చూడగా మాకునునమ్మకతోంచి వేదోక్త విధిని ఆశీర్వచనముచేయుటకు నంగీకరించడమైనది.

ఇట్లు,

చాగంటిభీమయ్య అయ్యవారు తణకు తాలూక కండవెల్లి పోష్టు కొత్త పల్లి.

శ్రీమతేరామానుజాయనమః

స్వగ్రామము . ది 25-1-1922

రాఘవపురము మకాంమార్టేరు

మహాశయులారా!

కృష్ణాజిల్లా తణుకు తాలూక మార్టేరు గ్రామములో మాశిష్యులకొ అకువెళ్ళిగాదెవారి సత్రములో మకాంచేసియుండగా మాప్రియశిష్యులైన కట్టిబ్రహ్మయ్యవర్మ, వెంకన్నవర్మ, చిన్నఅప్పలరెడ్డివర్మ, సత్యారెడ్డివర్మ, మొదలగువారలు దిన 24-1-1922 మంగళవారము మాసన్నిధికివచ్చి అ య్యా, మేముక్షత్రియులమనియు మాకువేదోక్తప్రకారమాశీర్వచనము వగయిరాచేయువలసియున్నదనియు నుడివిజయార్థప్రకాశిక మూడవభాగ ము ప్రచ్ఛన్న రాజకులనిర్ణయమును జయార్థప్రకాశికానుబంధమునిచ్చిరి ఆగ్రంథములను మేముపరిశోధించి చూచుటయేగాక వారి ఆచారమును బట్టి పైగ్రంథములనుబట్టిన్ని వారికి వేదోక్తవిధి కర్తతగలదని మామదికిఁ దోచుటయేగాక జయార్థ ప్రకాశికానుబంధములో నింతకుఁ బూర్వము

శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాచార్యోభయవేదాంత ప్రవర్తకులైన గుదిమెళ్ళ శ్రీమాన్ తిరుమలపెరుమాళ్ళాచార్యులవారు వారిశిష్యులకు వేదోక్తప్రకారము కార్యక్రమములు జరుపుచున్నట్లు వ్రాసియుండుటచే నాప్రకారము మాకు నొకపత్రిక వ్రాసియిచ్చివేదోక్తప్రకారముగా ఆశీర్వచనము వగయిరాచేసి యిటులనే మాసాంఘికులకుగూడ బోధించి వేదోక్తప్రకారము కార్యక్రమములు జరుపపలసినదని మాశిష్యులుగోరగా వేదోక్తప్రకారము ఆశీర్వచనము వగయిరాచేసి యీపత్రికవారికి వ్రాసియివ్వడమైనది.

ఇట్లు

నల్లాంచక్రవర్తుల నరసింహాచార్యుల అయ్యావార్లంగారు

25-1-1922 } స్వగ్రామము రాఘవపురము ఏలూరు తా॥ చింతలపూడి పోష్టు

సన్ ౧౩౪౩ హిజిరిలో నైజాంప్రసిడెన్సి బాబెహుకుమతునందు రెడ్లనుదక్కను క్షత్రియులని న్యాయాధికారిచేత నిర్ణయింపఁబడినది, ఇట్లు రెడ్డిజాతి సత్క్షత్రియజాతియని వెల్లడియగుచుండ రెడ్డిజాతి శూద్రజాతియనుటయు నజ్ఞాన విజృంభితమే కాని మఱియొండుకాదు.

అనవేమారెడ్డి అఘమర్షణ స్నానమొనరించినట్లుల కాశీఖండము నందలి క్రిందిపద్యముబోధించుటచే రెడ్డివీరులు క్షత్రియులనుటకు సందియముండదు.

సీ॥ త్ర్యంబకాచలకన్య కాంబూపురంబున
వఘుమర్షణస్నానమాచరించి ।
సిద్ధమైనమడుంగుఁ గ్రుచ్చి త్రివిధోపవీతి
కనక మేఖలతోడఁ గటిఘటించి ।

మూలమంత్రాక్షరంబుల భూతిమంత్రించి
పుండ్రకంబులు ఫాలమునధరించి।
శ్రోత్రముత్యములతో రుద్రాక్షమాలికా
నష్టోత్తరశతంబు నఱుత దాల్చి।

పుండరీకాసనమునఁగూర్చుండి శంభు।
నర్చనము సేయునపుడు మహాప్రమథుఁడు।
చాలనొప్పారు రెండవ శంభునట్లు।
వీరనారాయణుఁడు రెడ్డివేమవిభుఁడు॥

శా॥ చంచల్లీలలహస్తకంకణమణిచ్ఛాయల్ పిసాళింపఁబూ।
జించున్ వేమమహీవిభుండు నవరాజీవంబులన్ గల్వలన్।
బ్రాంచత్కాంచన పుష్పకేసరముల బ్రాసాదపంచాక్షరిన్
మంచున్ గొండయనుంగు బెండ్లికొడుకున్ మధ్యాహ్నకాలంబునన్॥

కాశీఖండము శ్రీనాథునిది

పై పద్యములయందు వేమభూపాలుఁడు నిత్యమునఘమర్షణస్నానము పంచాక్షరిపూజజేయువాఁడని తెలుయును. పంచాక్షరిపూజ "ఓంనమశ్శివాయ" యనుప్రణవ పంచాక్షరి పదోచ్చారణాధికారము శూద్రులకు లేదుకాన పంచాక్షరిజపము రెడ్డివీరుఁడుచేయుట క్షత్రియత్వమునకుఁ దార్కాణము ఇక అఘమర్షణస్నానముఇది బ్రాహ్మణుఁడు క్షత్రియుఁడు చేయఁదగినవారు శూద్రునకీ స్నానాధికారము లేదు. "సీ. సచ్ఛాత్రుఁడగుచు నిచ్చలులేచియుయ్యేటన ఘమర్షణ స్నానమాచరించి" అని ప్రవరాఖ్యుని అఘమర్షణ స్నానవిధి ప్రశంసింపఁబడినది అఘమర్షణస్నానము వరుణసూక్త

ములోని “హిరణ్యశృంగంవరుణంప్రపద్యే” అను మంత్రాది ప
ఠనముతో స్నానముచేయుట ఈ స్నానము శూద్రునకు లేదు.
రెడ్డివారికెప్పుడఘమర్షణ స్నానమున్నటులఁ జెప్పఁబడినదో
అపుడు క్షత్రియులని విశ్వసింపక తప్పదు ఇట్లుప్రత్యక్షము
గా క్షత్రియజాతియని తెలియుకులము గావున సమకాలికుఁడ
గు మెట్టాప్రెగడ అన వేమునికులము చతుర్థజాతియనుసంది
గ్ధపదమువాడక క్షత్రియపద పర్యాయములగు రాజభూపాల
పదములనే తన హరివంశమునఁబ్రయోగించెను. కొండవీటి
రెడ్డివీరులయొక్క కొన్ని శాసనములలో వీరికులము “తస్మా
త్కంన భిదఃపదాదు దభవద్వర్ణో గుణార్ణోనిధిః” అని నామ
నిర్దేశము లేక చెప్పఁబడెను. పలువురు రెడ్డివీరులను కవులు.
గ్రంథాంతరములందు శాసనాదులయందు రెడ్డిపదము వాడక
రాజపర్యాయనామములతోఁ బ్రశంసించిరి. స్త్రీలకుఁబూర్వ
శాసనములలో “సాని” నామముపయోగింపఁబడెను సంస్కృ
త శాసనగ్రంథములలో రెడ్డినామముపయోగింప నియ్యకొన
క కొందఱుకవులు రెడ్డివీరుల నామాంతమున రెడ్డిపదమునకు
బదులు క్షత్రియ పర్యాయపదములు వాడిరి ఇందుచేఁగొన్ని
శాసనములు రెడ్లవని సాహసించి నిరూపింపవీలుకలుగదయ్యె
ను. రెడ్డివారు పదునాఱవశతాబ్దమువఱకు క్షత్రియులమని
చెప్పుకొనుచు క్షత్రియులతో బాంధవ్యము గావించిరనియు
నిప్పటికి నిశ్చయించుకొనఁగలిగితిమి. ఈ రెడ్డిశాఖయందలి

అంతశ్శాఖలు ఇన్ని శాఖలగుటకుఁ గారణములు ఇందితరవర్ణస్థులుకలియ పీలులేని హేతువులు ఈ జాతివారొక్కొక్కచోట సమృద్ధిగానుండుటకుఁ గారణములు రాబోవు ప్రకరణమునఁబరిశీలించుదము.

అయిదవప్రకరణము

సంపూర్ణము

శ్రీ

శ్రీరస్తు

రెడ్డికుల నిర్ణయచంద్రిక

ఆరవప్రకరణము.

రెడ్డివారాంధ్రదేశమునకు నాంధ్రభాషకుఁ నాంధ్రులకు గావించినసేవ అపారమైనది. శిల్పములనుద్ధరించిరి మొక్కపోయిన యాంధ్రపరాక్రమమునకు మెఱుంగువెట్టి యాంధ్రజాతీయతనుంగాపాడిరి. శ్రీనాథుఁడు పట్టమెట్టసోమనాథకవి నిశ్శంక కొమ్మ నామాత్యుఁడు కాణాదము పెద్దనసోమయాజి వెన్నెలకంటి సూరన ఎఱ్ఱాప్రగడ రాపాకలక్ష్మీపతి లోనగు ఆంధ్రమహాకవులు రెడ్డివీరుల పతాకచ్ఛాయల సుఖజీవనులై సారస్వతభిక్షాప్రదాతలైరి పెదకోమటి వేమారెడ్డి- కాటయవేముఁడు కుమారగిరి కామినేనిమల్లారెడ్డి యెల్లారెడ్డి గద్వాలసోమభూపాలుఁడుజనుంపల్లి అష్టభాషాగోపాలరెడ్డిలోనగు నృపాలురుకవులైవ్యాఖ్యాతలై భాషననేక విధముల నభ్యున్నతికిఁదెచ్చిరి. ఆకాలమున నాంధ్రదేశమున గర్ణాటమున రెడ్డివీరులు గట్టినదుర్గరాజములగుకొండవీడు అద్దంకి,కొండపల్లి, కంబముమెట్టు. కో

రుకొండ, భువనగిరి, మెదకు, రాయచూరు. గద్వాల, లోనగు దుర్గము లాంధ్రజాతీయత్వమును సరిహద్దుల వలెన లరి దృశ్యప్రపంచమును దన్మయమునుగావించుచున్నవి రెడ్డి వీరులొసంగిన యగ్రహారాదికములచే నిప్పటికెన్ని కుటుంబము లో సుఖజీవనమున నలరారుచున్నవి శాస్త్రపురాణేతిహాస ములయందుఁ బ్రమాణభావముంచవలయునను బ్రాహ్మణు లమాటలవిశ్వసించి జాతీయధర్మములను నిలువంబెట్టినదీ రెడ్డి జాతి ధర్మ సంరక్షణార్థముకత్తిబట్టి యాంధ్రాభ్యుదయార్థము రాజ్యప్రద్యోతను త్యాగములను జేసినదీరెడ్డిజాతి ధర్మసంస్థాప నార్థమై ఖండాంతరుల కత్తివాయికిమెడలొగ్గి పవిత్రక్షాత్రరక్త ముచేనాంధ్రజాతీయలక్ష్మినభిషేకించిపునీతముగావించి సజీవను జేసినదీరెడ్డిజాతి,ఆంధ్రదేశమునుగర్ణాటమునునంతయు యవన వార్ధినిమగ్నముగావింపనున్నప్రకృతినెమరించి పెక్కు సంవత్సర ము లార్యధర్మములుగాపాడి కాలవాహినిలో సమధికైశ్వర్య ములతో విలీనమైనదీ, రెడ్డిజాతి రెడ్డివీరులుత్తర హిందూస్థాన మునుండి కర్ణాటముగోలకొండ దత్తమండలములులో నగునవి దర్శించుచు వేంగిదేశమువరకు వచ్చుచు నెటనెటరాజ్యవిప్లవ ములుగలుగుచుండెనో నచట స్వతంత్రపతాకముల నెత్తుచు నాంధ్రరాజన్యకుటుంబములతో సంబంధబాంధవ్యములు నెర పుచువచ్చుటచే వీరలనాంధ్రులని విశ్వసింపకతప్పదు రెడ్డివీరు లనామములు చరిత్రప్రపంచమున ననేక సంవత్సరములనుండి విశ్రుతమగుచున్నది.

రాష్ట్రకూటులే రెడ్లు రెడ్లేరాష్ట్రకూటులని యిదివరకే వ్రాసియున్నాము రెడ్డిశాఖీయులు చోళులతో, చాళుక్యుల

తో, విద్యానగర రాజులతో గాకతీయులతో బాంధవ్యములు నెరపిన పిమ్మట వేరు వేరు వంశములుశాఖలు నిందుఁ బయలుదేరెను. ఎన్ని విధములుగా రెడ్డిశాఖలుబయలు వెడలినను వీరి సంబంధ బాంధవ్యములు చంద్రసూర్యవంశక్షత్రియులతోడనే జరిగెను. ఇతరజాతులు తమలోఁగలియకుండుటకై తొల్లిటి రెడ్డి వీరులుచేసిన కట్టుబాటులు శ్లాఘాపాత్రముగానున్నవి ఏసీమ యందున్న రెడ్డివారా సీమవారమనిచెప్పుకొనిరి. ఇదివైదిక బ్రాహ్మణులలోని నాడీభేదమువంటిది. ఇటులనాడులంబట్టి సీమలనుబట్టివచ్చిన నామములుకొన్నియున్నను రెడ్లుక్షత్రియులనుట లుస్పష్టము.

వీరుతమ రెడ్డిశాఖలోఁ గ్రొత్తవారుకలసి శాఖాసాంకర్యమొందకుండుటకు తెగ, లేక, సంఘము, గుంపు, అనుపేరుతో నంత శ్శాఖల నేర్పఱచుకొనిరి. శాఖఒకటియైనను ఒకసంఘమువారు మరొక సంఘమువారితో బాంధవ్యముచేయరు. సంఘమనఁగాఁబరిమితిగలకొన్ని కుటుంబములుగాన సుపరిచితముగా నుంటవలన సాంకర్యమున కవకాశముండదు. అందుచేరెడ్డిజాతిలో మిశ్రజాతులు కలువలేదనియే చెప్పవచ్చును. వీరలు యవనులాక్రమించి వర్ణాశ్రమధర్మముల కపకారముచేయకుండ దేశముగాపాడిరనుటకు దృష్టాంతము శాసనములలోఁగలదు.

శ్లో॥ వరాహవద్వారిధివారిమగ్నాంధరామశేషాం యవనోదరస్థాం
సముద్ధరన్ప్రోలయనాయకేంద్రస్తతః ప్రతిష్ఠాపయతిస్మతద్వత్

తురుష్కైః సమాక్రాంతాస్తే చాన్యే కాపభూభుజః
అగ్రహారాః పునర్దత్తా భూయో భువమభూషయత్ ॥

ఇటులనేలిన వేముని ఉప్పుగల్లు శాసనమునందు నయితము వ్రాయఁబడియున్నది. ధర్మసంస్థాపనము కొఱకిటులఁ బాటుపడిన రెడ్డివారు చరిత్రమును బట్టిచూచిన క్షత్రియు లనుటకు సందియముండదు. రెడ్డివారికిఁ గొందఱకు ఋషిగోత్రములు కలవని లోగడప్రకరణములోఁ దెలిపియున్నాము. క్షత్రియులు వైశ్యులు పురోహిత గోత్రధారులుగా నుండఁదగునని యు నొకవేళ బ్రాహ్మణుఁడు రాజైనచో నతఁడు నయితము పురోహిత గోత్రముచేతనే వ్యవహరింపఁబడవలయు ననుభావముగల నీక్రిందిధర్మశాస్త్ర వాక్యములు దెలుపుటచే రెడ్డివీరులు తమతోంటి క్షత్రియధర్మాచరణులుగా నుండఁదలంతు రేని తమకు ఋషిగోత్రములు లేని వారలు పురోహితగోత్రములు ధరింప వచ్చును.

సూ॥ క్షత్రియవైశ్యయోరుపదిష్టాతిదిష్టగోత్రం ఉద్వాహత్వే
అపిచ పురోహిత ప్రవరో రాజ్ఞాం" ఇత్యాశ్వలాయన
శ్రౌతసూత్రం ౧౨. ౧౫.
కించపురోహితస్య ప్రవరేణ రాజాప్రవృణీతం ఇతి
విజ్ఞాయతే. ఇత్యాపస్తంబ ప్రవరకాండం ౧౧.

వ్యాఖ్య॥ పురం ఏనం దధాతి పురోహితః క్షత్రియోర్ద్వార్విహోమికః
అభిజన విద్యావృత్తసహితః తస్యప్రవరేణరాజాఅభిషిక్తః
ప్రవృణీత బ్రాహ్మణోపిరాజ్యాం ప్రాప్తః పురోహితప్రవరేణ
ప్రవృణీతే" సూత్రప్రవర వ్యాఖ్య

సూర్యవంశ క్షత్రియులకుఁ బండ్రెండు గోత్రములు చంద్రవంశ క్షత్రియులకు నిరువదియైదు గోత్రములున్నటుల స్కాందమునందలి సహ్యాద్రిఖండమున నిట్లుచెప్పఁబడెను.

శ్లో॥ సూర్యవంశోద్భవానాం హి గోత్రాణిద్వాదశైవహి
పంచవింశతి సోమానాం గోత్రాణి మునిరబ్రవీత్
శ్లో॥ భారద్వాజః పూతమాఖ్యో వశిష్ఠః కస్యపస్తథా
హారీతో వృద్ధవిష్ణుశ్చ తథాబ్రహ్మా జనార్దనః
సౌబలః కౌటిమశ్చైవ మాండవ్యః కౌశికస్తథా
విశ్వామిత్రఋషిశ్రేష్ఠో ద్వాదశైతే ప్రకీర్తితాః

హారీతకు శ్రీవత్సయనియు జనార్దనకుధనుంజయ యని పాంఠాంతరము లున్నటులఁ గొందఱుచెప్పుదురు.

చిరకాలమునుండి వేదాచారములఁ దొలంగిన రెడ్డివారు తమతొంటి క్షత్రియత్వము బడసి యజ్ఞోపవీతాదులు ధరించి క్షత్రియధర్మములతోఁబాటు క్షత్రియోచిత వైదిక కర్మలను ఆచరణములోనికిఁ దేవచ్చును గుణకర్మలచేత జాతివి భాగమేర్పడినటుల స్పష్టపడినది రెడ్డివీరు లాకాలమున క్షత్రియులె ఇందులకు శాసనాది సాక్ష్యములు గలవు వీరువ్యవహరించుకొను చతుర్థపదము పూర్వోక్తార్థమును బట్టి క్షత్రియ జాతిపర్యాయమెకాని శూద్రజాతిపర్యాయముకాదు వీరలలో యజ్ఞోపవీతధారణాదికము వేదాచారాదికములు క్రీ.శ.౧౬౮౦ వఱకున్నవి. బహుకాలము వేదాచారముదొరంగి జైనబౌద్ధాదిమతములననుసరించిన జాతులు పూర్వాను వేద కర్మోచితమగు బ్రహ్మత్వము క్షత్రియత్వము బొందినటుల దేశచరిత్ర

ముల వలనఁ దెలియును బ్రాహ్మణునకు బదులునాలుగు సంవత్సరముల వఱకు క్షత్రియునకు నిరువదినాల్గు సంవత్సరము౹౹వఱకు నుపనయన విధిజరుగకున్న యెడల వ్రాత్యుఁడ నంబడును ఇట్టివ్రాత్యదోషమువ్రాత్యస్తోమయజ్ఞము గావించినచో నివారణమగును. పిమ్మట యజ్ఞోపవీతము ధరింపవచ్చునని విజ్ఞులు నిశ్చయించినారు ఇందునుగూర్చి మన శాస్త్రములు చెప్పునంశమునుఁగూడఁ దెలిసి కొనుట కర్తవ్యము.

౹౹త్రిపురుషం పతితసావిత్రీకాణాం అపత్యేసంస్కారో నాధ్యాపనంచ"

ఈ సూత్రము మూడు పురుషాంతరములుపనయనాది సంస్కారములు లేని వారికి వేదాధికారముండదని చెప్పుచున్నది.

౹౹ తేషాంసంస్కారేప్సు వ్రాత్యస్తోమే నేష్ట్వా కామమధీయీరన్ వ్యవహార్యాభవంతీతి వచనాత్ వ్రాత్యస్తోమే నేష్ట్వా త్రైవిద్య వృత్తింగమాతిష్ఠేయుః తేషాంతతఊర్ధ్వం భుంజీతయా జయేచ్చైతాన్.

ఈ విధముగా శ్రుతిస్మృతులు వ్రాత్యస్తోమానంతరము యజ్ఞోపవీత ధారణమును కూలించుచున్నవి. కాత్యాయన సూత్రములు మాత్రము అల్పప్రాయశ్చిత్తములతోనుపనయనాదుల నొనరంపవచ్చునని విధించుచున్నవి. ఇఁకనా

పస్తంబుఁడీవిషయంబున నేమి చెప్పెనో తెలిసికొందము.

,,తస్మాదస్యప్రపితా మహాదేర్నాను స్మర్యతే
ఉపనయనంతేషాం త్రైవిద్యకం బ్రహ్మచర్యంచరేత్
అథోపనయనం అపస్తంబవచనము.

మూఁడు పురుషాంతరములలో నేవంశమునందేని ఉప నయనము లేకున్నచో బ్రహ్మచర్య దీక్షాసహితముగాను పనయనముగావింప నగునని యాపస్తంబులు సెలవిచ్చిరి. వ్రాత్యస్తోమముచేసిఎన్ని తరములుపనయనాదులు లేనివాఁడు పూతుఁడయి యజ్ఞోపవీతము ధరించి వైదిక కర్మలుగావింప నర్హుఁడు కావున వ్రాత్యస్తోమాదులచే నుపనయనములు చేయించి రెడ్డివారిని క్షత్రియ విధులనవలంబింపఁ జేయనగును.

ఇటులఁ బూర్వోలెవ రేని ప్రచ్ఛన్న క్షత్రియులొనరించి క్షత్రియత్వము బడసి రాయను వంశమును విమర్శించితిమేని శివాజి చక్రవర్తి దృష్టాంతము కాగలదు.

శివాజిచక్రవర్తి తననలువది రెండవయేట నిరువురు కుమారులు గలిగినపిమ్మట నొక పరిషత్తునేర్పరచి షట్శాస్త్రవిదుఁడును, చతుర్వేదపారంగతుఁడునగు కాశీగాగాభట్టు లోనగు మహావిద్వాంసుల యభిప్రాయాను సారముగ వ్రాత్య స్తోమముగావించి యజ్ఞోపవీతము ధరించినటుల శివాజి చరిత్రమున కీర్తిశేషులయిన కే. వి. లక్ష్మణరావు ఎంఏ గారు వ్రాసియు

న్నారు. విస్తరమందుఁజూడనగు" శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనం దానమీశ్వరభావశ్చ. క్షాత్రంకర్మ స్వభావజం॥" అని క్షత్రియ ధర్మములు మనపెద్దలు నిశ్చయించిరి. గుణముల చేతఁగాక జాతిచేతఁగూడ రెడ్డివారు క్షత్రియులని తెలియునపుడు వ్రాత్యస్తోమాదులొనర్చి సశాస్త్రీయముగా యజ్ఞోపవీతములు ధరించి వేదోక్తమగు క్షత్రియధర్మమువలంబించుటలో నధికార మొసంగవలసిన భారము విద్వాంసులపై నున్నది. స్థానాంతర నివాసాదికములచే శాఖోప శాఖలుగా నున్నను రెడ్డికుల మంతయు నొకటియేయని చెప్పవచ్చును. రెడ్డిశాఖలోని అంతర్భేదములు కేవల దూరస్థల నివాసములంబట్టియు సంఘసమావేశములకనుకూల పరిస్థితులాకాలమున లేకపోవుటచేత నేర్పడినవే కాని వేరు కాదు రెడ్డిశాఖవివిధాంత శ్శాఖలతోనున్నను ప్రత్యేకజాతిగనే వ్యవహరింపఁబడినటుల శాసనాధారములు గలవు.

"ఆంధ్రదేశరాజ్యరక్షగుణ (రాచగుడి) ర్విరోధివనదావనః
రెడ్డికులకాలపల్లవరాజు ఇతిప్రాయశోఖ్యాః

రాజరాజముద్దనూరిశాసనము

ఇటులనే రెడ్డిశాఖ చిరకాలమునుండి ప్రత్యేక వ్యక్తిత్వముతోఁబేరొందె ననుటకునెన్నియో యాధారములుచూ

పనగును. కొన్ని శాసనములలో రెడ్డిపదమునకుఁ బర్యాయపదముగా నామాంతమున రాజపదము వాడంబడినది ఇది సర్వత్ర రెడ్డివారి సంస్కృత శాసనములలోఁ గాననగును రెడ్డివారిలోఁగూటస్థులు కొందఱు రాజపదవాచ్యులు గాగానవత్తురు వీరును వ్యవహారమున రెడ్డిపదము గలవారుగానెయుందురు ఈ రెడ్డివారు కేవల పరిపాలకులు గానుండుటచేతనే గ్రామపాలకుని రెడ్డియని నతని ధర్మము రెడ్డికమని మనవారు వ్యవహరించిరి.

భాషాప్రపంచమునందు రెడ్లవలె రెడ్డిపదముగూడగౌరవపాత్రముగ వ్యవహరింపఁబడినది. క్షత్రియచూడామణులలగు రెడ్డవీరులు జాతీయసూచకమగు రెడ్డిపదము బుద్ధిపూర్వకముగవదలి కర్ణాటదేశమునందలి రాజపదపర్యాయ శబ్దమగు రావు పదముతో వ్యవహరింపఁబడుచున్నారు.

శత్రుసంహార శతకమున నొకపూర్వ కవి దేవునినె రెడ్డిదప విశేషణవాచ్యునిగానభివర్ణించెను కవిఆపద్యమునఁ బ్రభుసూచకమగు రెడ్డిపదమును దేవునికి నుపయోగించి రెడ్లయెడఁ గృతజ్ఞుఁడయ్యెనని తెలిసికొనవలయును

సీ॥ మలలపైపెద్దహోబలము సింగారెడ్డి మంగళగిరికోట మరుగురెడ్డి
పాలుపాందుమూరకాపురము చెన్నారెడ్డిరంజిల్లుమద యాద్రిరామిరెడ్డి
వెలయుతిరువళ్ళూరు వీరరాఘవరెడ్డి వన్నెవాసుల కంచివరదరెడ్డి
సిటుశిక్కినగండికోట మాధవరెడ్డి తగుతాటిపర్తి చింతాలరెడ్డి

గీ॥ చేయుకొపు దనమ్ముల చేతనికఁ గోర్కెబుట్టెనో తిరుమలకొండరెడ్డి
మగతనము మానికొపైన నగవుగాదె। శత్రుసంహార వేంకటాచలవిహారా

ఈపద్యమందలి రెడ్డిపదమూ యాక్షేత్రస్వాములగు వేల్పులకే పర్యాయపదమైనది. రెడ్డిజాతి యాంధ్రుల గౌరవమునెట్టులఁజూరగొన్నది తెలియగలదు. రెడ్డివీరుల శాసనము లింకనెన్నియో పరిశీలింపఁబడవలసియున్నది. అప్పుడుగాని సమగ్రమగు రెడ్డివీరుల జీవితము ప్రకటింపవీలుగలుగదు. రెడ్డివారినిగూర్చి చిలుకూరి వీరభద్రరావు పంతులువారు రాష్ట్రకూటులె రెడ్లనియు వీరిని క్షత్రియులుగాఁ బరిగణింపవలసినది గాని శూద్రులుగాఁ బరిగణించుట శాస్త్రవిరుద్ధమని వ్రాసిరి

కడప మండలములోని చోడులు 700 గ్రామముగలిగిన రేనాడు పాలించుచుండాముకరికాల చోడునివంశజులమని చెప్పుకొనిరి. వీరుసింహలాంఛనులు. బస్తరులోని చక్రకోట్యము పాలించిన ధారావర్షుని సామంతుఁడు చంద్రాదిత్యుఁడు కరికాలచోడుఁడు సూర్యవంశజులు. కాశ్యపగోత్రులు సింహలాంఛనులు. రేనాటి రెడ్లు సయితము సింహలాంఛనులగుటచేనైనుదహరించిన చోడుల సంబంధబాంధవ్యమొనరించితుదకు సింహలాంఛనులమని చెప్పికొనిరి కాబోలు రెడ్డివారిలో చోడవారనునొక తెగవారు కలరిందుచే రెడ్డివారుపూర్వోక్త ప్రకాము చోడుల సంబంధమొనరించి చోడవారమని వ్యవహా

రించుకొని నటులఁదెలియుచున్నది దీనివలన స్పష్టపడినది యేమనగా రెడ్డివారలు సుక్షత్రియులయినందుననే సూర్యవంశజులగు చోళులు సంబంధ బాంధవ్యములు విరివిగా సలిపిరనుట నిశ్చయమైనది. ఇటులనె పల్లవులతో సంబంధ మొనరించి పల్లవాదిత్యయను బిరుదమువహించి రనుటకుఁ గొండవీటి రెడ్లు కొండఱు పల్లవాదిత్య బిరుదాంకులుండుటయె నిందులకాధారము ఇట్లిన్ని విధములనో చరిత్రప్రశస్తిగడించి యాంధ్రదేశమునందంతటను సుప్రసిద్ధమైయున్న రెడ్డిశాఖ క్షత్రియశాఖయనుటకుపలబ్ధాధార ములతో నీ గ్రంథమును స్వల్పజ్ఞానముతో నెటులో ముగింప గలిగితిమి.

ఉపసంహారము

ఆంధ్రభాషా చరిత్రమున నాంధ్రదేశ చరిత్రమున రెడ్డిలకు ప్రత్యేక స్థానము వహింపఁగలదు. వీరు క్షత్రియులని వివిధాధారములచే: నిర్ధారణము చేయుటచే సోదరాంధ్రులు రెడ్డివారిని క్షత్రియులనుటలో సంశయింపరని మావిశ్వాసము. రెడ్డివారిలో సంస్థానాధీశులు, భూస్వాములు, (దేశముఖులు,) న్యాయాధికారులు, పటేండ్లు వర్తకులు ధనవంతులు సారస్వత మాధుర్యము చవిఁజూపఁగలకవులు. సాహిత్య చక్రవర్తులగు పండితులు. త్యాగమూర్తులగు దేశభక్తులు విమర్శక శిరోమణులు పలువురు కలరు.

సంఘోద్ధరణ శక్తి ఒకని యందు లేదు. సమర్థులగు రెడ్డిసోదరు లందఱి పైఁగలదు కవులు రెడ్డివీరుల జీవితములు గానముచేయు వలసియున్నది చరిత్రకారులు రెడ్డికవుల ప్రత్యేక జీవితములతో సంపుటములు నింపవలసియున్నది. పరిశోధకులు రెడ్డిరాజుల శాసనములు కృత్యాదులు సమన్వయించి సమగ్ర చరిత్రము లిఖింపవలసి యున్నది. త్యాగమూర్తులు రెడ్డి కవులు వ్రాసిన గ్రంథములు సవిమర్శనముగాఁ బ్రకటింపవలసియున్నది. చిత్రకారులు రెడ్డి వీరుల నాటిదృశ్యములఁ జిత్తరువులుగాఁ జేయవలసియున్నది.. భిన్నభిన్నవిషయ పరిజ్ఞానము గల రెడ్డిసోదర మహాశయులీ యంశములలోఁ దమజీవితము నుపయోగించెదరేని సమగ్రమగు రెడ్డిచరిత్రము భాషాసతికి లభించును ఇదియంతయు ధనవంతులు త్యాగమూర్తులునగు రెడ్డిమహాశయుల చేతిలోనున్నది. రెడ్డిరాజుల సంస్థానములు నిజామురాష్ట్రమునందేవిశేషముగఁ గలవు. ఈ సంస్థాన ప్రభువులు సమగ్రమనములగు నాధారములతోఁ దమసంస్థాన చరిత్రములు సచిత్రముగా బ్రచురించి తమపూర్వులు బాంధవులు ఆస్థాన కవులు వ్రాసిన గ్రంథములఁ బునరుద్ధరించి నిజ జాతీయ ధర్మమును బ్రకటించి ఆంధ్రభారతి నలంకరించుట ధర్మమనియు నికనైనదాముత్తమ క్షత్రియులమని తలంచి సమగ్రవాఙ్మయభాగము నలంకరించుట కర్తవ్యమని రెడ్డివీరుల చెంత సవినయముగ గోరుచు క్షత్రియకుల దర్పణమను నా

మాంతరముగల రెడ్డికులనిర్ణయచంద్రిక యను ,నీ గ్రంధము ముగించుచున్నారము. ఈ యుత్తమజాతిభాషకు దేశమునకు నొనరించిన మహత్తరసేవకు జ్ఞాపకార్థ మీగ్రంథము వ్రాసి కృతార్థులమైతిమి.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయేణ మార్గేణ మహీంమహీశాః
గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తునిత్యం
లోకాస్సమస్తాస్సుఖినోభవంతు

ఆరవప్రకరణము

సర్వము సంపూర్ణము